


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 87

SUNDAY Special | ఆదివారం 18-6-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ

ఇండోనేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ఫైనల్ చేరింది. - 12లో



బంధం మరింత బలోపేతం

ప్రధాని మోదీ అమెరికా పర్యటనతో.. ఇరు దేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం


- వివరాలు 6లో



బిపర్‌జోయ్ పంజా రాజస్తాన్‌పై..

గుజరాత్ తీరప్రాంత జిల్లాలను అతలాకుతలం చేసిన బిపర్‌జోయ్ తుపాను పక్కనే ఉన్న రాజస్తాన్‌పై ప్రతాపం చూపుతోంది.

- వివరాలు 6లో



ఆగని మణిపూర్ హింసాకాండ

మణిపూర్‌లో కుకీ, మెయితీ జాతుల మధ్య ముదిరిన వివాదం మరింత హింసను రేపుతోంది.

- వివరాలు 6లో



బోస్ ఉంటే విభజన జరిగేది కాదు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవించి ఉంటే మనదేశం విడిపోయి ఉండేది కాదని ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్ చెప్పారు.

- వివరాలు 6లో



బాలలపై తీవ్రవాదుల రాక్షసక్రీడ

ఉగాండాలో అర్ధరాత్రి స్కూలుకు నిప్పుపెట్టిన తీవ్రవాదులు, అందులోని కొందరు విద్యార్థులు సజీవ దహనం అయ్యారు.

- వివరాలు 6లో

న్యూస్‌రీల్

ఏసీబీ వలలో తెయూ వీసీ



తెలంగాణ యూనివర్సిటీని వివాదాలకు కేంద్ర బిందువుగా మార్చిన వైస్ చాన్స్‌లర్ డి రవీందర్ గుప్తా శనివారం ఏసీబీ వలలో చిక్కుకున్నారు. పరీక్ష కేంద్రం ఏర్పాటుకు అనుమతి పేరిట రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు.

- వివరాలు 13లో

ఈ నెల 22న 'దశాబ్ది దగా'



''రాష్ట్రం పదో ఏట అడుగుపెట్టిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ సొంత వ్యవహారం చేస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 22న 'దశాబ్ది దగా' పేరిట రాష్ట్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలి'' అని రేవంత్ రెడ్డి అన్నారు.

- వివరాలు 10లో



సవాళ్లు ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలి

- యుద్ధ క్షేత్రంతోపాటు సహాయ సేవల్లోనూ మన వాయుసేన భేష్
- భవిష్యత్తుకు తగినట్టు సాధన సంపత్తి సమకూర్చుకుంటున్నాం
- దుండిగల్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

దుండిగల్‌లో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ లో గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

2లో

ఎలాంటి వివక్ష లేదు

గత తొమ్మిదేళ్లలో తెలంగాణకు గణనీయంగా నిధులు ఇచ్చాం: కిషన్‌రెడ్డి

రిపోర్ట్ టు పీపుల్ పేరిట పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కేంద్ర మంత్రి

శాఖలు, రంగాలవారీగా వివిధ రూపాల్లో అందజేసిన నిధులపై వివరణ

అభివృద్ధి సంక్షేమానికి రూ.4.99 లక్షల కోట్లు ఇచ్చాం

కేంద్ర పన్నుల వాటా కింద రూ.1.78 లక్షల కోట్లు

రాష్ట్రానికి కేంద్ర సంస్థల రుణాలు రూ.7.5 లక్షల కోట్లు.. ఆర్‌బీఐ అదనపు సాయం రూ.2.31 లక్షల కోట్లు

సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై ఎలాంటి వివక్ష చూపడం లేదని.. వివిధ రూపాల్లో రాష్ట్రానికి గణనీయంగా నిధులు అందాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మోదీ అన్ని రాష్ట్రాలకూ ప్రధానమంత్రి అని, ఏ రాష్ట్రానికీ తక్కువ నిధులు ఇవ్వలేదని చెప్పారు. కొన్ని రంగాలు, పథకాలు, కేటాయింపులను పరిశీలిస్తే.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణకే అధిక కేటాయింపులు దక్కాయన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో గుజరాత్ కన్నా తెలంగాణకే ఎక్కువ నిధులు మిగతా 2వ పేజీలో ▶



అవన్నీ అబద్ధాలే



- కిషన్‌రెడ్డికి కన్ఫ్యూజన్ ఎక్కువ.. కాన్సంట్రేషన్ తక్కువ
- త్వరలో కౌంటర్ ప్రజెంటేషన్ ఇస్తాం: మంత్రి హరీశ్‌రావు

- వివరాలు 2లో

తొమ్మిదేళ్లలో జీఎస్‌డీపీ 155% వృద్ధి!

ఇదే సమయంలో జాతీయ వృద్ధి 118 శాతమే!

- తెలంగాణ @ 10 నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి
- తలసరి ఆదాయంలో నంబర్ వన్
- 266 శాతం పెరిగిన సొంత పన్నుల ఆదాయం
- వృద్ధికి సేవల రంగం దన్ను.. వ్యవసాయాభివృద్ధిలో దూకుడు



సాక్షి, హైదరాబాద్: దేశంలో ఇటీవలి కాలంలో అత్యధిక వృద్ధి సాధించిన రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని.. జాతీయ వృద్ధి కంటే అధిక వృద్ధితో వేగంగా దూసుకుపోతోందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 2014–15 నుంచి 2022– 23 మధ్య 118.2శాతం పెరిగితే.. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్డీపీ) ఏకంగా 155.7శాతం వృద్ధి సాధించిందని తెలిపింది. 2014–15 నుంచి ఇప్పటివరకు తెలంగాణ సగటున ఏటా 12.5శాతం వృద్ధి నమోదు చేయగా.. జాతీయ వృద్ధి 10.5 శాతమేనని పేర్కొంది. 2014–15తో పోల్చితే 2022–23 నాటికి దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 4.1 శాతం నుంచి 4.8 శాతానికి పెరిగిందని.. ఇదే సమయంలో దేశ జనాభాలో రాష్ట్ర వాటా మాత్రం అంతే ఉందని వివరించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం 2022–23లో రాష్ట్రం 12.93 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి సాధించినట్టు తెలిపింది. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రూపొందించిన 'ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణ @ 10' నివేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఈ వివరాలను వెల్లడించింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం మిగతా 3వ పేజీలో ▶

రాబందుల చేతిలో పడితే ఆగమైతం!

ప్రజలు మోసపోకుండా రాష్ట్రాన్ని కాపాడుకోవాలి: మంత్రి కేటీఆర్

- నల్లధనం తెస్తా, ఖాతాల్లో 15లక్షలు వేస్తానని ప్రజలను మోదీ పిచ్చివాళ్లను చేశారు
- కాజీపేటకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకెళ్లారు
- కాంగ్రెస్ పాలనలో రైతులను పీక్కుతిన్నారని ధ్వజం

3లో



బీసీలకు రూ.లక్ష సాయం నిరంతర ప్రక్రియ

- ఆర్థిక సాయంపై మంత్రి గంగుల అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ - వివరాలు 5లో

ప్రజా అవసరాలకు అనుగుణంగా కోర్టుల విస్తరణ

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్



- ప్రజల అవసరాలకు అనుగుణంగా కోర్టుల విస్తరణ ఎంతో అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చెప్పారు. జడ్జీలు, న్యాయవాదులు ఒక కుటుంబమని, ప్రతి ఒక్కరూ సహకారం అందిస్తేనే ఈ వ్యవస్థ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. బార్, బెంచ్ రెండూ న్యాయవ్యవస్థకు చక్రాల్లాంటివని, అందరూ బాధ్యతగా పనిచేస్తే న్యాయవ్యవస్థపై సమాజంలో నమ్మకం పెరుగుతుందని తెలిపారు. కేసుల సంఖ్య పెరిగిపోవడం న్యాయవ్యవస్థకే మంచిది కాదని చెప్పారు. - 2లో

నేడు పలు జిల్లాల్లో వడగాడ్పులు

- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్ర వడగాడ్పులు వీయనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని సూచించింది.

- వివరాలు 2లో



ప్రొ.హరగోపాల్‌పై 'ఉపా' కేసు ఎత్తివేత

- ప్రజలు, ప్రజాసంఘాల నిరసన నేపథ్యంలో ఆరుగురిపై ఉపసంహరణ
- ప్రకటించిన ములుగు ఎస్పీ గాష్ ఆలం
- మిగిలిన వారిపై కొనసాగనున్న కేసు - 5లో

గురుకుల కొలువుల పరీక్షల షెడ్యూల్ ఇదే!

- గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. ఆగస్టు 1వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కేటగిరీలు, సబ్జెక్టుల వారీగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు(టీఆర్ఈఐఆర్‌బీ) స్పష్టం చేసింది.

- వివరాలు 13లో

నేడు పలు జిల్లాలకు వడగాడ్పుల హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తీవ్ర వడగాడ్పులు విస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని సూచించింది. రాష్ట్రానికి పశ్చిమ దిశ నుంచి తక్కువ ఎత్తులో బలమైన గాలులు వీస్తున్నాయి. ఆదివారం రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. శనివారం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రత అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్‌లో 44.6 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత భద్రాచలంలో 43.0 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత నల్లగొండ, మెదక్‌లో 25.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది.

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతాలు

ప్రాంతం	జిల్లా	గరిష్ట ఉష్ణోగ్రత
బూర్గంపహాడ్	కొత్తగూడెం	44.6
దామెరచర్ల	నల్లగొండ	44.5
జంబుగ	ఆసిఫాబాద్	44.4
సత్తుపల్లి	ఖమ్మం	44.4
యానంబైలు	కొత్తగూడెం	44.3

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
భద్రాచలం	43.0	29.0
రామగుండం	41.6	29.1
ఆదిలాబాద్	41.3	29.8
ఖమ్మం	41.0	30.0
నల్లగొండ	41.0	25.2
హనుమకొండ	40.5	29.5
నిజామాబాద్	39.9	28.9
మెదక్	39.2	25.2
హైదరాబాద్	39.0	27.0
దుండిగల్	38.9	27.1
మహబూబ్‌నగర్	38.8	27.1
హకీంపేట్	38.8	26.2

వర్షాభావంపై ఇప్పుడే మాట్లాడటం సరికాదు

కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి నరేంద్రసింగ్ తోమర్



సాక్షి, హైదరాబాద్: దేశంలో వ్యవసాయానికి అత్యంత కీలకమైన రుతుపవనాలు ఆలస్యం అవుతుండటంపై ఇప్పుడే స్పందించడం సరికాదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ వ్యాఖ్యానించారు. రుతుపవనాలు ఆలస్యమైన విషయం, దేశంలోని సగం జిల్లాల్లో తగినన్ని వానలు లేకపోవడం తన దృష్టిలో ఉందని ఆయన అన్నారు. అయితే ఈ అంశంపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటవుతుందని పేర్కొన్నారు. జీ20 సమావేశాల్లో భాగంగా శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ మంత్రుల సమావేశాల ముగింపు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగిన వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశాల్లో అన్ని దేశాల ప్రతినిధులు వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు భారత్ చేపడుతున్న చర్యలను పూర్తిస్థాయిలో సమర్థించారని తెలిపారు. అన్ని దేశాల ప్రతినిధులు ప్రపంచ ఆహార భద్రతకు కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తించారని, ఈ దిశగా భారత్ ప్రతిపాదించిన దక్కన్ సిద్ధాంతానికి, సిరిధాన్యాల ప్రోత్సాహానికి చేపట్టనున్న మహర్షి కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ఆమోదం తెలిపారని చెప్పారు. వ్యవసాయం, ఆహార సంబంధిత రంగాల్లో మహిళలు, యువత భాగస్వామ్యాన్ని మరింత పెంచాలన్న ప్రతినిధుల సూచన కూడా ఆమోదం పొందిందని మంత్రి వెల్లడించారు.

పెరిగిన ప్రపంచ దేశాల బాధ్యత..

ప్రకృతి ప్రకోపాల కారణంగా రైతులు చాలాసార్లు నష్టపోవాల్సి వస్తుందని, వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తున్న ఈ తరుణంలో ప్రపంచ దేశాల బాధ్యత పెరిగిందని తోమర్ వ్యాఖ్యానించారు. పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహారం, పోషకాలు అందించడం సవాలుగా మారుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కరువు కాటకాలను తట్టుకునే కొత్త వంగడాలను సృష్టించడంపై శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.



విపక్షాల భేటీ బాగా ఆలస్యమవుతుంది! ఈ లోపు ముందస్తుకు పోతే కష్టం!

సవాళ్లు ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలి

- యుద్ధ క్షేత్రంతోపాటు సహాయ సేవల్లోనూ మన వాయుసేన భేష్
- భవిష్యత్తు అవసరాలకు తగినట్టు సాధన సంపత్తి సమకూర్చుకుంటున్నాం
- దుండిగల్‌లో 'కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్'లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో పైలట్‌కు బ్యాడ్జీని అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

సాక్షి, హైదరాబాద్: భూమి, సముద్రం, గగనతల రక్షణలో వస్తున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలకు చెందిన ప్రతి అధికారి సదా సిద్ధంగా ఉండాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. భారత వాయుసేనలో మహిళల సంఖ్య పెరుగుతుండటం, ఫైటర్ జెట్ పైలట్లలోనూ మహిళలు ఉండటం సంతోషకరమన్నారు. శనివారం హైదరాబాద్ శివార్లలోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన 'కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్'కు రివ్యూయింగ్ ఆఫీసర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హాజరయ్యారు. మొత్తం 119 ఫ్లయింగ్ ఎయిర్ ట్రైనీ, 75మంది గ్రౌండ్ డ్యూటీ ట్రైనీ కేడెట్లు, నేవీ, కోస్ట్‌గార్డ్‌కు చెందిన మరో ఎనిమిది మంది అధికారులు, వియత్నాంకు చెందిన ఇద్దరు అధికారులు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో రాష్ట్రపతి రివ్యూయింగ్ ఆఫీసర్‌గా పాల్గొనడం వాయుసేన చరిత్రలో తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినవారిని అవార్డులతో సత్కరించారు. అనంతరం కేడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు.

వైమానిక దళం ఎంతో సేవ చేసింది

భారత వాయుసేనలో ఉద్యోగ జీవితం సవాళ్లతో కూడుకోవడంతోపాటు ఎంతో గౌరవప్రదమైందని రాష్ట్రపతి చెప్పారు. దేశ సేవకోసం తమ పిల్లలను పంపిన తల్లిదండ్రులకు, కేడెట్లను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసిన అకాడమీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సుఖోయ్ యుద్ధ విమానంలో భూమి నుంచి 2 కిలోమీటర్ల ఎత్తులో, గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించడం తనకు గొప్ప అనుభూతిని ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. "1948, 1965, 1971లలో జరిగిన యుద్ధాల్లో దేశాన్ని రక్షించడంలో భారత వైమానిక దళానికి చెందిన వీరులు పోషించిన గొప్ప పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించబడింది. కార్గిల్ పోరాటంలో, బాలాకోట్‌లోని ఉగ్రవాద స్థావరాన్ని నాశనం చేయడంలో అదే సంకల్పాన్ని, నైపుణ్యాన్ని చూపారు. అందుకే భారత వైమానిక దళానికి వృత్తి నైపుణ్యం, అంకితభావానికి మారుపేరన్న ఖ్యాతి ఉంది. విపత్తుల సమయంలో మానవత్వంతో సాయం చేయడంలోనూ భారత వాయుసేనకు గొప్ప పేరుంది"అని రాష్ట్రపతి ముర్ము చెప్పారు. భవిష్యత్ యుద్ధరంగంలో అత్యాధునిక సాంకేతికత ముఖ్య భూమిక పోషిస్తుందని.. ఈ నేపథ్యంలో రఫేల్ యుద్ధ విమానాలు, చినోక్ హెవీ లిఫ్ట్ చాపర్ల వంటి సాధన సంపత్తిని వాయుసేన సమకూర్చుకుంటోందని చెప్పారు.

విమానం బొమ్మలతో ఆడి.. విమానం నడుపుతున్నాడు

ఫ్లయింగ్ ఆఫీసర్ నిఖిల్‌సాయి తల్లిదండ్రుల ఆనందం



వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన నిఖిల్ సాయి యాదవ్ 'కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్'తో ఫ్లయింగ్ ఆఫీసర్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు కృష్ణ, చంద్రకళ తమ ఆనందాన్ని 'సాక్షి'తో పంచుకున్నారు. "నిఖిల్ సాయికి చిన్నప్పటి నుంచి విమానం బొమ్మలంటే ఇష్టం. ఏ జాతరకు వెళ్లినా అవే బొమ్మలు కొనేవాడు. వాటిని నడుపుతా అనేవాడు. ఇప్పుడు విమానాలు నడుపుతున్నాడు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఫ్లయింగ్ ఆఫీసర్‌గా మా అబ్బాయి బ్యాడ్జి అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. తను ఇంకొందరికి ప్రేరణ అవుతాడన్న ఆశ ఉంది.."అని చెప్పారు. ఇక నిఖిల్ సాయి మాట్లాడుతూ.. "పైలట్ కావడం నా కల. మా నాన్న కోరుకొండ సైనిక్ స్కూల్‌లో చేర్పించి దానిని తీర్చుకునేందుకు మార్గం చూపారు. నా ఇష్టం తీరడం, దేశ సేవలోకి రావడం రెండింటితో ఎంతో సంతృప్తిగా ఉంది. హకీంపేట్‌లో నాకు ఫ్లయింగ్ ఆఫీసర్‌గా పోస్టింగ్ ఇచ్చారని" తెలిపారు.

ఆకట్టుకున్న ఎయిర్ షో

పరేడ్ అనంతరం నిర్వహించిన ఎయిర్‌షో ఆకట్టుకుంది. పిలాటస్ పీసీ–7 ట్రైనర్ ఎయిర్ క్రాఫ్ట్, సుఖోయ్ ఎస్‌యూ–30, సారంగ్ హెలికాప్టర్లు, సూర్యకిరణ్ ఎరోబాటిక్ బృందాల గగనతల ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్ పాల్గొన్నారు.

ఎలాంటి వివక్ష లేదు..

▶ మొదటి పేజీ తరువాయి

కేటాయించారని చెప్పారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కేంద్రం అనేక విధాలుగా సహకారాన్ని అందిస్తోందన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో.. గత తొమ్మిదేళ్లలో తెలంగాణకు వివిధ శాఖలు, రంగాలవారీగా వివిధ రూపాల్లో అందజేసిన నిధులు, రుణాలు, వివిధ సంస్థలకు చేసిన కేటాయింపుల వివరాలను కిషన్‌రెడ్డి విడుదల చేశారు. ఈ మేరకు 'రిపోర్ట్ టు పీపుల్' పేరిట వీడియోతోపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ప్రభుత్వానికో, పార్టీకో వ్యతిరేకం కాదు

తనది రాజకీయ పార్టీ కార్యక్రమమో, ఒక ప్రభుత్వానికో, పార్టీకో వ్యతిరేకంగా ఇచ్చిన ప్రజెంటేషనో కాదని.. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను తెలియజేయడమే ముఖ్య ఉద్దేశ్యమని కిషన్‌రెడ్డి తేల్చి చెప్పారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను అధికారిక డాక్యుమెంట్ల ద్వారా రాష్ట్ర ప్రజల పరిశీలనకోసం అందుబాటులో ఉంచుతున్నట్టు వివరించారు. కేంద్రం ఇంత చేస్తున్నా ఏమీ చేయడం లేదంటూ రాష్ట్రంలో కొందరు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేందుకు అండగా నిలుస్తామన్నారు.

వివిధ రంగాల వారీగా కేటాయింపులు/నిధులు

మౌలిక సదుపాయాల కల్పనకు..

- తెలంగాణలో 1947– 2014 మధ్య నిర్మించిన జాతీయ రహదారులకు సమానంగా గత తొమ్మిదేళ్లలోనే మోదీ ప్రభుత్వం తెలంగాణలో జాతీయ రహదారులను నిర్మించింది.
- రోడ్ల కోసం చేసిన ఖర్చు రూ.1.08 లక్షల కోట్లు (2014–2022 మధ్య నిర్మించిన రోడ్ల పొడవు 2,500 కి.మీ. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రోడ్లు 2,269 కి.మీ).
- హైదరాబాద్ రీజనల్ రింగ్‌రోడ్డు (348 కి.మీ) అంచనా వ్యయం రూ.21,201 కోట్లు
- రైల్వే లైన్లు, ప్రాజెక్టులకు రూ.32,823 కోట్లు
- విద్యుత్, నీటిపారుదల కోసం రూ.23,937 కోట్లు
- గ్రామీణ, పట్టణ మౌలిక సదుపాయాల కోసం రూ.34,090 కోట్లు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ.నాగేశ్వర్. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ అప్పుల గణాంకాలివీ..

- రాష్ట్రం మొత్తంగా తీసుకున్న అప్పులు: రూ.7,49,982 కోట్లు
- పీఎఫ్‌సీ ద్వారా రుణాలు పొందిన రాష్ట్రాల్లో టాప్ తెలంగాణ
- నాబార్డ్ ద్వారా రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో 5వ స్థానం.. తిరిగి చెల్లించాల్సిన రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్
- ఆర్‌ఈసీ ద్వారా అప్పులు తీసుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్
- వివిధ బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పులు 1.31 లక్షల కోట్లు.

- ఐటీ, డిజిటలీకరణకు రూ.7,479 కోట్లు

రంగాలు, సంక్షేమ పథకాలకు..

- వ్యవసాయం, అనుబంధరంగాలు, పశు సంవర్థక, మత్స్యపరిశ్రమకు రూ.40,559 కోట్లు
- రసాయనాలు, ఎరువులకు రూ.39,649 కోట్లు
- ఆరోగ్యం, పారిశుద్ధ్యం కోసం రూ.14,572 కోట్లు
- జీవనోపాధి, కరోనా సమయంలో మద్దతు కింద రూ.38,256 కోట్లు
- అడవులు, పర్యావరణం కోసం రూ.3,205 కోట్లు

మానవాభివృద్ధి, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వారసత్వం కోసం

- విద్య, క్రీడలకు రూ.18,657 కోట్లు
- మహిళాశిశు సంక్షేమానికి రూ.8,031 కోట్లు
- ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి రూ.2,802 కోట్లు

తటస్థ వేదికలపై సర్కార్లు చర్చించాలి

కేటాయింపులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్చ మంచిది: ప్రొ.కె.నాగేశ్వర్

సాక్షి, హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తటస్థ వేదికలపై ఒకేసారి పాల్గొని ఎవరు ఎంత కేటాయించారు ? ఎంత ఖర్చు చేశారు ? లెక్కలు చెబితే బాగుంటుందని రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు ప్రొ.నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా ఆయా కేటాయింపులు, ఖర్చులపై చర్చిస్తే మంచిదన్నారు. తెలంగాణకు ఇంకా ఏమి చేయొచ్చు..అందుకు ఏమి చేయాలో చర్చించడం ఆహ్వానించతగ్గ పరిణామమని వ్యాఖ్యానించారు. రాజకీయ చర్చ మాదిరిగా కాకుండా ఆయా రంగాలకు సంబంధించిన కేటాయింపులు, గణాంకాలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రజంటేషన్ ఇవ్వడం అభినందనీయమన్నారు. శనివారం కిషన్‌రెడ్డి ప్రజంటేషన్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ డా.కె.లక్ష్మణ్, డీకే అరుణ, ఎమ్మెల్యే ఎం.రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పార్టీ నేత పొంగులేటి సుధాకరరెడ్డి, విశ్రాంత న్యాయమూర్తి ఎల్.నర్సింహారెడ్డి, ప్రముఖ సినీ కథారచయిత, ఎంపీ విజయేంద్ర ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, డి.అమర్, విశ్రాంత డీజీపీ అరవింద రావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి వినోద్‌కుమార్ అగర్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డిని పలువురు అభినందించారు. ప్రజంటేషన్ ముగిశాక కొందరు ప్రముఖులు తమ అభిప్రాయాలు తెలియజేశారు.

- మైనారిటీలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి రూ.1,568 కోట్లు

కేంద్ర శాఖల ఆధ్వర్యంలో ఖర్చు

- రక్షణశాఖ నుంచి రూ.1.15 లక్షల కోట్లు, హోం శాఖ రూ.6,218 కోట్లు తెలంగాణలో వ్యయం
- కేంద్రం తెలంగాణలో ఉన్న రక్షణ రంగ సంస్థలకు రూ.78 వేల కోట్లు ఇచ్చింది. 5 వేల మందికి ఉద్యోగాలు లభించాయి.

కిషన్‌రెడ్డి ప్రజెంటేషన్‌లో పేర్కొన్న గణాంకాలివీ..

- కేంద్రం తెలంగాణకు పన్నుల వాటా రూపంలో ఇచ్చిన నిధులు రూ.1.78 లక్షల కోట్లు
- కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో చేసిన ఖర్చు రూ.4.99 లక్షల కోట్లు
- వేస్ అండ్ మీన్స్ అలవెన్సులు, ఓడీలు, ఇతర మార్గాల ద్వారా రాష్ట్రానికి అనేక సార్లు ఆర్‌బీఐ అందించిన సహకారం రూ.2.31 లక్షల కోట్లు
- తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కోసం కేంద్రం చేసిన ఖర్చు (ఉత్పత్తుల సేకరణ, కనీస మద్దతుధర వంటివి) రూ.1.58 లక్షల కోట్లు
- 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రానికి పరిహారంగా అందినది రూ.8,379 కోట్లు. 2020–22 మధ్య (కరోనా కాలంలో) ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణం (దీనిని కేంద్రమే భరిస్తుంది) కూడా కలిపితే రూ.15,329 కోట్లు.
- కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా 2014 నుంచి రాష్ట్రానికి వివిధ పథకాలు, అభివృద్ధి పనుల రూపంలో కేటాయించిన/విడుదలైన నిధులు సుమారు రూ.5లక్షల కోట్లు.
- 2014 నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు.. కేంద్రం, దాని ఆధ్వర్యంలోని సంస్థలు, పీఎస్‌యూల ద్వారా అందిన రుణాల మొత్తం (బడ్జెటేతర రుణాలతో సహా) దాదాపు రూ 7.5 లక్షల కోట్లు.
- రాష్ట్ర ప్రజలకు, వివిధ వర్గాలకు కేంద్రం ద్వారా అందించిన రుణాలు దాదాపు రూ.9.26 లక్షల కోట్లు

కిషన్‌రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే

- ఆయనకి కన్ఫ్యూజన్ ఎక్కువ.. కాన్సంట్రేషన్ తక్కువ: మంత్రి హరీశ్‌రావు
- చెప్పిన అబద్ధాల పుట్టను బద్దలు కొడతాం
- పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పచ్చి దగా అని విమర్శ



సాక్షి, హైదరాబాద్: అసహనంతో ఉన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రానికి కేంద్ర నిధుల విషయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పేరిట పట్టపగలు పచ్చి అబద్ధాలు చెప్పారని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డికి కన్ఫ్యూజన్ ఎక్కువ కాన్సంట్రేషన్ తక్కువ అని ఎద్దేవా చేశారు. గతంలో కేంద్ర మంత్రి అమిత్ షా చెప్పిన అబద్ధాలనే కిషన్ ఇప్పుడు మళ్లీ చెప్పారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రానికి ఇచ్చే రుణాలు, బ్యాంకుల నుంచి ప్రజలు తీసుకున్న వ్యక్తిగత రుణాలను కేంద్రం ఖాతాలో వేసుకోవడానికి సిగ్గుండాలని విమర్శించారు. ఫైనాన్స్ కమిషన్ సిఫారసు చేసిన కేంద్ర పన్నుల్లో అన్ని రాష్ట్రాల వాటా 41శాతం కాగా కేవలం 30 శాతం మాత్రమే రాష్ట్రాలు పొందుతున్నాయని వివరించారు. పన్నుల పంపిణీలో తెలంగాణ వాటా 2014–15లో 2.893 శాతం ఉండగా 2021–22 నాటికి 2.102 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖాతాలో కిషన్‌రెడ్డి వేయడాన్ని ఖండించారు.

తెలంగాణకు ప్రత్యేకంగా ఇచ్చిందేమీ లేదు

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిహారం చెల్లించిందన్న వాదన సరికాదని, అది తెలంగాణ ప్రభుత్వం హక్కు అని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం తోడ్పాటు ఇవ్వాల్సి ఉన్నా 2019–20, 2020–21, 2022–23 సంవత్సరాలకు ఎటువంటి మొత్తం విడుదల కాకపోవడంపై కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి ఆహార ధాన్యాల సేకరణకు కేంద్ర ప్రభుత్వం రూ.1.58 లక్షల కోట్లు ఖర్చు చేసిందని కిషన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. ఎరువుల కంపెనీకి ఇచ్చే సబ్సిడీని తెలంగాణ రైతులకు ఇచ్చే సబ్సిడీగా ఎలా పరిగణిస్తారని హరీశ్ ప్రశ్నించారు.

గొప్పలు చెప్పేందుకు కిషన్‌రెడ్డి తిప్పలు

లేని గొప్పలు చెప్పుకునేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తిప్పలు పడుతున్నారని మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. విభజన హామీల అమలుతోపాటు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం ఆయన కేంద్రంపై పోరాటం చేయాలని కోరారు. కిషన్ మాట్లాడిన కొన్ని అబద్ధాలకు మాత్రమే తాము ప్రస్తుతం సమాధానం ఇస్తున్నామని, ఆయన అబద్ధాల పుట్టను త్వరలోనే పూర్తి ఆధారాలతో కూడిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో బద్దలు కొడతామని మంత్రి హరీశ్‌రావు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



గ్రీన్ యాపిల్ అవార్డులు అందుకున్న అర్వింద్ కుమార్

సాక్షి, హైదరాబాద్: లండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రకటించిన 'ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్'పురస్కారాలను తెలంగాణ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ శనివారం అందుకున్నారు. ఈనెల 16న లండన్‌లో సెయింట్ క్యాథడ్రిల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఈ అవార్డులను స్వీకరించారు. హైదరాబాద్‌లోని మొజాంజాహీ మార్కెట్, తెలంగాణ సచివాలయం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు యాదగిరిగుట్ట దేవాలయానికి గ్రీన్ యాపిల్ అవార్డులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న అర్వింద్ కుమార్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు.

రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీగా నవీన్ మిత్తల్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్‌కు రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కమిషనర్/ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజా అవసరాలకు అనుగుణంగా కోర్టుల విస్తరణ

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ వెల్లడి
- సిబ్బంది కొరతతో నెమ్మదిగా కేసుల పరిష్కారం
- కేసుల సంఖ్య పెరిగిపోవడం న్యాయవ్యవస్థకే మంచిదికాదు

మెదక్‌జోన్/గజ్వేల్: ప్రజల అవసరాలకు అనుగుణంగా కోర్టుల విస్తరణ ఎంతో అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చెప్పారు. మెదక్ పట్టణంలోని కోర్టు మూడవ అంతస్తుపై రూ.5 కోట్లతో నిర్మించ తలపెట్టిన నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ మాట్లాడుతూ తాను న్యాయవ్యవస్థలోకి ప్రవేశించి 30 సంవత్సరాలు దాటిందన్నారు. జడ్జిలు, న్యాయవాదులు ఒక కుటుంబమని, ప్రతి ఒక్కరూ సహకారం అందిస్తేనే ఈ వ్యవస్థ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. బార్, బెంచ్ రెండూ న్యాయవ్యవస్థకు చక్రాల్లాంటివని, అందరూ బాధ్యతగా పని చేస్తే న్యాయవ్యవస్థపై సమాజంలో నమ్మకం పెరుగుతుందని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా రాష్ట్రంలో కేసుల పరిష్కారం నెమ్మదిగా సాగుతోందని, దీంతో ప్రజల్లో అసహనం పెరుగుతోందన్నారు. కేసుల సంఖ్య పెరిగిపోవడం న్యాయవ్యవస్థకే మంచిది కాదని చెప్పారు. అంతకుముందు మెదక్ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆయన వెంట హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.నవీన్ రావు, జస్టిస్ సంతోష్‌రెడ్డి ఉండగా.. మెదక్ కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని ఘనస్వాగతం పలికారు.

గజ్వేల్‌లో శంకుస్థాపన

సత్వర న్యాయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కోర్టు భవన సముదాయానికి, సిద్దిపేట కోర్టు అదనపు భవన నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ ఎ.సంతోష్‌రెడ్డి, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డితో కలిసి సీజే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీజే మాట్లాడుతూ.. ఎవరైనా ఒక కేసు వేశాక అయిదేళ్లయినా పూర్తవుతుందో లేదోనన్న భావన ప్రజల్లో ఉండకూడదన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కీలకమని, ప్రభుత్వ సహకారంతో ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జస్టిస్ నవీన్‌రావు మాట్లాడుతూ పెరుగుతున్న కేసుల సంఖ్యకు అనుగుణంగా కోర్టులు కూడా పెరగాల్సిన అవసరముందని, తద్వారా ప్రజలకు త్వరగా న్యాయం అందుతుందన్నారు. జస్టిస్ ఎ.సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ కోర్టులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. సిద్దిపేట జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక కోర్టుకు శాశ్వత న్యాయమూర్తిని నియమించే విషయంలో సీజే చొరవ చూపాలని కోరారు.



భూమి పూజ చేస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్. చిత్రంలో జస్టిస్ సంతోష్‌రెడ్డి, జస్టిస్ నవీన్ రావు

భారత రాజ్యాంగం ఒక జీవన విధానం



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న న్యాయవాదుల సంఘం నేతలు

సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

- న్యాయవ్యవస్థను పవిత్రంగా చూడాలి: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్
- భువనగిరిలో ప్రారంభమైన ఐలు రాష్ట్ర మహాసభలు

సాక్షి, యాదాద్రి: భారత రాజ్యాంగం కేవలం లిఖితపూర్వకమైన డాక్యుమెంటే కాదని, అది భారతీయ జీవన విధానం అని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం యాదాద్రి జిల్లా భువనగిరిలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) మూడో రాష్ట్ర మహాసభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాద వృత్తిని సాధారణ వృత్తిగా భావించవద్దన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత మనపై ఉందన్నారు. న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో చేసిన శపథాన్ని అందరూ మరోసారి చదువుకోవాలన్నారు. పౌర హక్కులు, చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

న్యాయవాదులు అప్‌డేట్ కావాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా న్యాయవాదులు అప్‌డేట్ కావాలన్నారు. బెంచ్‌తో బార్ అసోసియేషన్ సత్సంబంధాలు కొనసాగితే కేసుల పరిష్కారం వేగవంతంగా జరుగుతుందన్నారు. పేదలు, బాధితులకు న్యాయవ్యవస్థ అందుబాటులో ఉండాలన్నారు. అత్యున్నతమైన రాజ్యాంగ వ్యవస్థలో భాగమైన న్యాయవ్యవస్థను పవిత్రంగా చూడాలన్నారు. అలా చేయలేని రోజు న్యాయవాదులు వృత్తిని వదులుకుని రాజకీయాలు చేసుకోవచ్చన్నారు. న్యాయ వ్యవస్థలో కూడా సాంకేతికత పెరిగిందన్నారు. ఐలు రాష్ట్ర అధ్యక్షుడు జె.విద్యాసాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు ప్రారంభం అయ్యాయి. ముందుగా అఖిలభారత న్యాయవాదుల సంఘం జెండాను సీనియర్ న్యాయవాది, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షుడు కొత్త బుచ్చిరెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు.



కష్టపడదాం.. భవిష్యత్తు మనదే

మర్రి రాజశేఖర్‌రెడ్డితో సీఎం కేసీఆర్

సాక్షి,హైదరాబాద్: మనం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే దిశగా మరింత కష్టపడి ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖరరెడ్డికి సూచించారు. రాజశేఖరరెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే ఎన్నికల్లో లోక్‌సభతోపాటు అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశగా ముందుకు వెళ్లాలని రాజశేఖరరెడ్డికి సూచించారు.

క్లుప్తంగా...

ఎరుకల జాతి అభివృద్ధికి కృషి: సత్యవతి రాథోడ్



గన్‌ఫౌండ్రీ (హైదరాబాద్): తెలంగాణ ప్రభుత్వం ఎరుకల జాతి అభివృద్ధికి కృషి చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఇందుకు రూ.60 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తామని వెల్లడించారు. శనివారం రవీంద్రభారతిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గిరిజన వేడుకలను నిర్వహించారు. గతంలో గిరిజనుల అభివృద్ధి కోసం రూ.6 వేల కోట్లను ఖర్చు చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రూ.53 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గిరిజన శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పలు పుస్తకాలను ఆవిష్కరించారు. వివిధ వర్సిటీలతో గిరిజన విద్యార్థుల కోసం వసతి గృహాల నిర్మాణంపై ఎంవోయూను కుదుర్చుకున్నారు. ఉత్సవాలలో సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాళ్లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ విస్లావత్ రాంచందర్ నాయక్, గిరిజన సహకార సంస్థ చైర్మన్ రమావత్ వాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌లను విచారిస్తేనే నిజాలు బయటపడతాయి: షర్మిల



సాక్షి, హైదరాబాద్: టీఎస్‌పీఎస్సీ కేసీఆర్, కేటీఆర్ జేబు సంస్థ అని మరోసారి తేలిపోయిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల అన్నారు. చట్టబద్ధ సంస్థ అని చెప్పే కేటీఆర్ ఆ చట్టానికి విరుద్ధంగా పదవులు ఎందుకు కట్టబెట్టినట్టు అని శనివారం ట్విట్టర్‌లో ఆమె నిలదీశారు. అయిన వాళ్లకు పదవులు కట్టబెట్టి, కొలువులు అమ్ముకోవడమే తండ్రీ కొడుకుల టార్గెట్ అని ఆరోపించారు. సభ్యుల నియామకం అక్రమమని హైకోర్టు చెప్పేదాకా ఎందుకు తేల్చలేదని, ఇందుకేనా సీబీఐ దర్యాప్తు కోరకుండా సిట్‌తో సెట్ చేస్తోందని సూటిగా ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల కుంభకోణంలో కేసీఆర్‌ను, కేటీఆర్‌ను విచారిస్తేనే నిజాలు బయటపడతాయన్నారు.

టీటీడీపీకి స్థలమివ్వండి

సీఎంకు కాసాని జ్ఞానేశ్వర్ బహిరంగలేఖ



సాక్షి, హైదరాబాద్: టీటీడీపీ భవన నిర్మాణం కోసం 11 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఆ పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సీఎం కేసీఆర్‌కు శనివారం బహిరంగలేఖ లేఖ రాశారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో మానవ వనరుల అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు బీఆర్‌ఎస్ పార్టీకి ఇచ్చిన గజం రూ.7,500 ధరకే టీటీడీపీకి కూడా భవన నిర్మాణం కోసం 11 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని లేఖలో కోరారు. బంజారాహిల్స్ రోడ్ నెం.12లో బీఆర్‌ఎస్ హైదరాబాద్ జిల్లా ఆఫీసు కోసం ఎన్‌బీటీ నగర్‌లో సర్వే నెం. 403/పి లో ఎకరం భూమిని గజం రూ.100 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, ఆ విధంగానే తెలుగుదేశం పార్టీకి హైదరాబాద్ జిల్లా ఆఫీసు కోసం కూడా బంజారాహిల్స్‌లో ఎకరం భూమిని గజం రూ.100 చొప్పున కేటాయించాలని లేఖలో పేర్కొన్నారు.

మరో 2,043 దేవాలయాలకు 'ధూప దీప నైవేద్యం'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా మరో 2,043 దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. ప్రస్తుతం 3,645 దేవాలయాలకు ఈ పథకం వర్తిస్తోంది. వాటికి అదనంగా కొత్త దేవాలయాలకు లబ్ధి చేకూరుతుంది. మరిన్ని దేవాలయాలకు దీన్ని వర్తింపజేస్తామని ఇటీవల బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవం రోజు ముఖ్యమంత్రి పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఒక్కో దేవాలయానికి నెలకు రూ.6 వేలు చొప్పున సాయం అందుతుంది. అందులో రూ.2 వేలు దేవుడి కైంకర్యానికి, రూ.4 వేలు పూజారి కుటుంబానికి వినియోగిస్తారు. ఈ మొత్తాన్ని త్వరలో రూ.10 వేలకు పెంచనున్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే 6 నుంచి నిరవధిక సమ్మె

సాక్షి, హైదరాబాద్: వచ్చేనెల 5వ తేదీలోగా తమ సమస్యలను పరిష్కరించకపోతే 6వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ప్రకటించింది. జీపీల్లోని సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల మాదిరిగా వేతనాలు రూ.15,600, రూ.19,500, రూ.22,750గా పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియామకం తదితర డిమాండ్ల సాధనకు సమ్మెకు వెళుతున్నట్టు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21లోగా కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని ఆ నోటీస్‌లో తెలియజేసినట్టు జేఏసీ చైర్మన్ పాలడుగు భాస్కర్, జనరల్ సెక్రటరీ ఎస్.యజ్ఞనారాయణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కేసీఆరే హ్యాట్రిక్ ముఖ్యమంత్రి

మంత్రి కేటీఆర్
- నవంబర్ లేదంటే డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు
- ప్రతిపక్షాల చిల్లర మాటలను కార్యకర్తలు తిప్పికొట్టాలి
- వరంగల్ జిల్లాలో యంగ్‌వన్ కంపెనీకి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి, కంపెనీ సీఈఓ కిహాక్ సంగ్, రాయబారి చాంగ్ జే బాక్, ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు

సాక్షి, వరంగల్: రాష్ట్రంలో నవంబర్ లేదా.. డిసెంబర్‌లో ఎన్నికలు ఉంటాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అయి మళ్లీ బాధ్యతలు చేపడతారని, ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు చెప్పే చిల్లరమల్లర మాటలను కార్యకర్తలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా గీసుగొండ, సంగెం మండలాల పరిధిలో ఉన్న కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్కులో కొరియాకు చెందిన యంగ్‌వన్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న యూనిట్‌కి భారత్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి హెచ్‌ఈ చంగ్ జే బాక్‌తో కలసి శనివారం మంత్రి కేటీఆర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉందన్నారు.

కేంద్రం కాపీ కొట్టింది..

వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కేంద్రం అమలుచేస్తున్న పీఎం మిత్ర పథకానికి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కే స్ఫూర్తి అని కేటీఆర్ అన్నారు. 2017లో మెగాటెక్స్‌టైల్ పార్కుకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేస్తే.. ఇప్పుడు కేంద్రం దానిని కాపీకొట్టి పీఎం మిత్ర తీసుకొచ్చిందన్నారు. ఫామ్ టు ఫ్యాషన్ అనే లక్ష్యంతో ఇక్కడే సమగ్రంగా వస్త్రాలు తయారు కావాలన్న సంకల్పంతోపాటు గతంలో ఆజంజాహి మిల్లు ఉన్న సమయంలో వరంగల్‌కు ఉండే పేరు ప్రతిష్ఠలను మళ్లీ ప్రపంచానికి చాటి చెప్పేలా సీఎం కేసీఆర్ కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్కుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇక్కడ తయారయ్యే దుస్తులు దేశం కోసమే కాదు.. అమెరికా, యూరప్, కొరియా వంటి ప్రపంచ మార్కెట్‌లోకి వెళతాయన్నారు. మేడ్ ఇన్ తెలంగాణ, మేడ్ ఇన్ పరకాల, మేడ్ ఇన్ వరంగల్ పేరుతో ప్రపంచ మార్కెట్లలోకి అమ్మకాలు ఉంటాయని చెప్పారు. యంగ్‌వన్ ద్వారా 21,000, కిటెక్స్ ద్వారా 12,000, గణేశ ద్వారా 1,000 మందికి ఉపాధి కలుగుతుందని.. దీనికి రెట్టింపుగా పరోక్ష ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఈ పరిశ్రమల్లో స్థానికులకే 99 శాతం ఉద్యోగాలు ఉంటాయని, ముఖ్యంగా మహిళలకు 80 నుంచి 85 శాతం ఉద్యోగాలు కల్పించే దిశగా ఆయా కంపెనీలతో మాట్లాడామన్నారు. నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కిటెక్స్ కంపెనీని సీఎం కేసీఆర్ సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ప్రారంభిస్తారని తెలిపారు.

తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది

తెలంగాణ నేడు ఆచరిస్తున్నది.. దేశం రేపు అనుసరిస్తదని మంత్రి కేటీఆర్ అన్నారు. కేంద్రం తీసుకొచ్చే చాలా పథకాలకు తెలంగాణనే దిక్సూచి అయిందన్నారు. అంతకుముందు కొరియా రాయబారి హెచ్‌ఈ చంగ్ జే బాక్ మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమకు తెలంగాణ పెద్ద కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేశ్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, యంగ్‌వన్ కంపెనీ సీఈఓ కీహాక్ సంగ్ పాల్గొన్నారు.

గిరిజనుల గుండెచప్పుడు కేసీఆర్

స్వరాష్ట్ర సాధన కల నెరవేర్చడంతోపాటు గిరిజనులు, ఆదివాసీల చిర కాల డిమాండు 'మా తండాల్లో మా రాజ్యం' అనే స్వయం పాలన కలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని మంత్రి కేటీ రామారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలుపుతూ కేటీ ఆర్ ట్వీట్ చేశారు. గిరిజనుల గుండెచప్పుడు, ఆదివాసీల ఆత్మబంధువు కేసీఆర్ అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



ఖిలా వరంగల్: ప్రముఖ వ్యాపారవేత్త, కాసం గ్రూప్, మాంగళ్య షాపింగ్ మాల్ అధినేత కాసం ఓం నమఃశివాయ కుమారుడు కాసం సాయి కృష్ణ, వర్ష దంపతులకు ఇటీవల వివాహం జరిగింది. శనివారం వరంగల్ పర్యటనలో భాగంగా మంత్రి కె.తారకరామారావు స్థానిక బ్యాంకు కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి నూతన వధూవరులు సాయికృష్ణ, వర్షలను ఆశీర్వదించారు.



రాబందుల చేతిలో పడితే ఆగమైతం!

- ప్రజలు మోసపోకుండా రాష్ట్రాన్ని కాపాడుకోవాలి: కేటీఆర్
- నల్లధనం తెస్తా, ఖాతాల్లో 15లక్షలు వేస్తానని ప్రజలను మోదీ పిచ్చివాళ్లను చేశారు
- కాజీపేటకు రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకెళ్లారు
- కాంగ్రెస్ పాలనలో రైతులను పీక్కుతిన్నారు
- వరంగల్ బహిరంగ సభలో మంత్రి విమర్శలు



శనివారం వరంగల్‌లో జరిగిన బహిరంగ సభకు హాజరైన జనం

సాక్షి, వరంగల్: తెలంగాణ ఇప్పుడిప్పుడే బాగుపడుతోందని.. ఇలాంటి పరిస్థితుల్లో నమ్మి రాబందుల చేతిలో పడితే మళ్లీ మోసపోతామని, ఆగమవుతామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కె.తారకరామారావు పేర్కొన్నారు. అదే జరిగితే మళ్లీ కోలుకోలేమని.. రౌడీలు, గుండాలు స్వైర విహారం చేస్తారని వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్లుగా అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్దుల్లా కలిపి పరుగులు పెట్టిస్తున్నామని.. ప్రజలు ఆగం కాకుండా, రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం వరంగల్‌లో రూ.618 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆజంజాహి మిల్లు మైదానంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

"మోదీ 2014లో పేదల ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున వేస్తానంటూ దేశాన్నంతా పిచ్చివాళ్లను చేసి గెలిచారు. నల్లధనం తెస్తానన్నారు. ఇప్పుడు అడిగితే తెల్లముఖం వేస్తున్నారు. హిందుస్తాన్, పాకిస్తాన్.. ఇలా చిల్లర మాటలు తప్ప పనికొచ్చే పని ఒక్కటైనా చేశారా? కాజీపేటకు రావాల్సిన రూ.25 వేల కోట్ల కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకుపోయారు. ట్రైబల్ వర్సిటీ హామీ ఊసు లేదు. వరంగల్‌లో ఎయిర్‌పోర్టు రాకుండా మోకాలడ్డుతున్నారు. వంటగ్యాస్ ధరను రూ.1,200కు పెంచేశారు. నాడు పెద్ద నోట్ల రద్దుతో ఆగం చేశారు. మళ్లీ రెండు వేల నోట్లను రద్దు చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పాలనలో రైతులు, వ్యాపారులను రాబందుల్లా పీక్కుతిన్నారు. తాగు, సాగు నీరు, కరెంట్ ఇచ్చిన ముఖం లేదుగానీ నోట్లికొచ్చినట్టు దూషణలు చేస్తున్నారు.

దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటే తప్పేంటి?

తెలంగాణ ఏర్పాటై పదో ఏడాదిలోకి అడుగుపెట్టిన వేళ దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటే తప్పేంటి? అన్ని రంగాల్లో సాధించిన అభివృద్ధి జనాలకు తెలిసేలా సీఎం కేసీఆర్ ఉత్సవాలు చేస్తున్నారు. దసరా నాటికి తెలంగాణలోనే అతి పెద్ద హాస్పిటల్‌ను వరంగల్‌లో కేసీఆర్ ప్రారంభిస్తారు. 3,416 గిరిజన తండాలు, కోయ, ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయతీలుగా చేశాం. గిరిజనుల రిజర్వేషన్లను పది శాతానికి పెంచాం. దీనితో గిరిజనులు సంబురాలు చేసుకుంటున్నారు. గురుకుల పాఠశాలల్లో ఆరు లక్షల మంది పేద బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించాం. ఆ విద్యార్థులు నీట్‌లో ర్యాంకులు కొడుతూ సంబురాలు చేసుకోవద్దా?.." అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎంపీలు పసునూరి దయాకర్, మాలోతు కవిత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో జీఎస్‌డీపీ 155% వృద్ధి!

▶ మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శనివారం ఈ నివేదికను 'సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్)'లో ఆవిష్కరించారు. అందులోని వివరాలివీ..

తలసరి ఆదాయంలో అగ్రగామి

రాష్ట్ర తలసరి ఆదాయం 2014-15 రూ.1,12,162కాగా.. 2022-23 నాటికి రూ.3,08,732కి పెరిగింది. జాతీయ సగటు తలసరి ఆదాయం రూ.79,118 నుంచి రూ.1,72,000కి చేరింది. గత తొమ్మిదేళ్లలో జాతీయ తలసరి ఆదాయం 9.2 శాతం వృద్ధి సాధించగా.. తెలంగాణ 12.1శాతం వృద్ధి నమోదు చేసింది. అందుబాటులో ఉన్న 16 రాష్ట్రాల తలసరి ఆదాయం వృద్ధి లెక్కలను పరిశీలిస్తే.. 2022-23లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది.

రంగాల వారీగా వృద్ధి ఇదీ..

- ప్రాథమిక రంగమైన వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను పరిశీలిస్తే.. తెలంగాణ 2014-15లో ప్రస్తుత ధరల వద్ద 19.5శాతం వృద్ధి సాధించగా, 2022-23 నాటికి 21.1శాతానికి పెరిగింది.
- ద్వితీయ రంగమైన తయారీ, నిర్మాణం, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా రంగాల్లో రాష్ట్రం ప్రస్తుత ధరల వద్ద 2014-15 నుంచి 2022-23 మధ్య కాలంలో 186.2 శాతం వృద్ధి నమోదు చేసింది.
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లు, రియల్ ఎస్టేట్, రవాణా, కమ్యూనికేషన్, ఇతర సేవలతో కూడిన తృతీయ రంగం అధిక చేయూత అందిస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను స్థూల రాష్ట్ర విలువ జోడింపు (జీఎస్‌వీఏ)లో తృతీయ రంగం వాటా ఏకంగా 61.3శాతం కావడం గమనార్హం.

సొంత పన్నుల ఆదాయంలో 266% వృద్ధి

రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం 2014-15లో రూ.29,288 కోట్లు ఉండగా.. 2022-23 నాటికి ఏకంగా 266శాతం వృద్ధితో రూ.1,06,949 కోట్లకు పెరిగింది. సగటున ఏటా 18.3శాతం వృద్ధి నమోదు చేసింది. రాష్ట్ర ప్రజలపై అదనపు పన్నులు విధించకుండానే ఈ మేరకు ఆదాయం పెంచుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర బడ్జెట్ సైతం రూ.62,306 కోట్ల నుంచి రూ.2,04,085 కోట్లకు పెరిగినట్టు వివరించింది.


రంగాల వారీగా రాష్ట్రం సాధించిన వృద్ధి (ప్రస్తుత ధరల వద్ద ..శాతాల్లో)

రంగం	2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21	2021-22	2022-23
వ్యవసాయం, అనుబంధ	-0.7	0.5	17.5	13.9	12.7	37.0	13.3	6.1	15.7
పరిశ్రమలు	1.5	19.8	3.4	16.6	20.9	-0.6	-4.6	16.2	9.5
సేవలు	18.1	15.3	15.9	12.1	12.2	10.7	-4.0	20.1	17.8



జల సంరక్షణతోనే భవిష్యత్తుకు భరోసా

జాతీయ జల అవార్డుల ప్రదానోత్సవంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్



సాక్షి, న్యూఢిల్లీ: నీటిని కాపాడుకోవడం ద్వారానే భవిష్యత్తును కాపాడుకోగలమని, అప్పుడే అందరం కలసికట్టుగా జీవించగలుగుతామని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు. జల సంరక్షణ రోజువారీ జీవితంలో అంతర్భాగం కావాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యమివ్వడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉదాహరణగా నిలవాలని ఆయన ప్రజాప్రతినిధులకు, పౌరులకు పిలుపునిచ్చారు. నీటి వనరుల నిర్వహణపై సమగ్ర విధానాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర జలశక్తి శాఖ జాతీయ జల అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు 4వ జాతీయ జల అవార్డులను పురస్కార గ్రహీతలకు అందించారు. దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం గ్రామం, ఉత్తమ జిల్లాల కేటగిరీలో ఆదిలాబాద్ (3వ స్థానం), హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం, క్యాంపస్ అవార్డులను అందుకున్నాయి. అలాగే, జాతీయ జల అవార్డుల్లో మూడో ఉత్తమ రాష్ట్రంగా బిహార్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ అవార్డును పంచుకోగా, ఉత్తమ రాష్ట్రాల విభాగంలో మధ్యప్రదేశ్ తొలిస్థానంలో నిలిచింది.





మూగవారికిని, దిక్కులేని వారికందరికిని
న్యాయము జరుగునట్లు నీ నోరు తెరువుము.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, **తిథి:** అమావాస్య ఉ.8.53 వరకు తదుపరి ఆషాఢ శు.పాడ్యమి, **నక్షత్రం:** మృగశిర సా.5.29 వరకు, తదుపరి ఆరుద్ర, **వర్జ్యం:** రా.2.29 నుండి 4.10 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.46 నుండి 5.38 వరకు, **అమృతఘడియలు:** ఉ.8.10 నుండి 9.43 వరకు.

సూర్యోదయం : 5.30
సూర్యాస్తమయం : 6.32
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

యోగి ఆదిత్యనాథ్ (యూపీ సీఎం)

రాయని డైరీ


మాధవ్ శింగరాజు

అయోధ్య నుంచి లక్నో తిరిగి వచ్చినప్పటి నుంచి నా మనసు అలజడిగా ఉంది! అయోధ్యలో మనసు ప్రశాంతంగా ఉండి, లక్నోలో ప్రశాంతంగా లేకపోవడం కాదు. అలజడి అయోధ్యలోనే మొదలైంది.

"చూస్తుంటే ఇంకా చాలా పని ఉన్నట్లుగా ఉంది కదా మిశ్రాజీ! డిసెంబర్ 31 లోపు ఆలయ నిర్మాణం పూర్తవుతుందంటారా?" అని నేను అడిగినప్పుడు నాలో ఏ అలజడీ లేదు.

"చూస్తూ ఉండండి యోగీజీ.. డిసెంబర్ 31 లోపు పని పూర్తి చేసేస్తాం. ఇప్పటికే గ్రౌండ్ వర్క్ 70 శాతం, రూఫ్ వర్క్ 40 శాతం పూర్తయింది.." అని నృపేంద్ర మిశ్రా చెప్పినప్పటి నుంచీ నాలో అలజడి మొదలైంది. రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ ఆయన.

జనవరిలో ప్రారంభోత్సవానికి ఒక తేదీ నిర్ణయించమని ఇప్పటికే మోదీజీకి ట్రస్ట్ చైర్మన్ మహంత్ నృత్యగోపాల్ దాస్ విజ్ఞాపన పత్రం పంపారు. మహంత్ పని పూర్తయింది. ముఖ్యమంత్రిగా ఇక నా పనే మిగిలింది. గడువు లోపు నిర్మాణాన్ని పూర్తి చేయించాలి.



అలజడిని తగ్గించుకోడానికి ఇంటి ఆవరణలో ఉన్న గోశాలకు వెళ్లాను. అయినా అలజడి తగ్గలేదు. గోశాల నుంచి మళ్లీ ఇంటికి చేరుకున్నాను.

వరండాలో.. "జై శ్రీరామ్" అని మాట వినిపించింది! ఆ గొంతు లక్నోది కాదు. అయోధ్యది! ఎవరా అని చూశాను. మిశ్రా!

"అరె మిశ్రాజీ.. మీరెప్పుడు వచ్చారు! గంట క్రితమే కదా అయోధ్యలో మనమంతా కూర్చొని ఆలయ నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో అంచనాలు వేసుకున్నాం. ఇప్పుడు చూస్తే మీరు లక్నోలో కనిపిస్తున్నారు. నాకేదైనా చెప్పడం మర్చిపోయి నా వెనుకే వచ్చేశారా?" అన్నాను.

"మీకు చెప్పాల్సిందేదీ చెప్పకుండా మర్చిపోలేదు యోగీజీ! చెప్పకోవలసింది మాత్రం ఒకటి వదిలేశాను. అందుకే మీ వెనుకే వచ్చేశాను..." అన్నారు మిశ్రా!

"చెప్పండి మిశ్రాజీ.." అన్నాను.

"నా లోపల ఏదో తెలియని అలజడిగా ఉంటోంది యోగీజీ! డిసెంబర్‌కి, జనవరికి మధ్య ఏవైనా నాలుగు నెలలు ఉండి ఉంటే బాగుండేది కదా అనిపిస్తోంది.." అన్నారు మిశ్రా!

ఆయన అలజడి ఏ స్థాయిలో ఉందో నేను అర్థం చేసుకోగలిగాను.

"అంటే మిశ్రాజీ... ఆలయం పూర్తవడానికి మరో నాలుగు నెలల సమయం పడుతుందంటారా?!" అని అడిగాను.

"అలా ఏం కాదు యోగీజీ. ఏప్రిల్ 17న శ్రీరామ నవమి. రామాలయ నిర్మాణం ఎప్పుడు పూర్తయినా ఆ రోజు ప్రారంభించడం బాగుంటుంది కదా అని. పైగా 17వ తేదీ కూడా కలిసొచ్చింది" అన్నారు మిశ్రా.

"17వ తేదీ కలిసిరావడం ఏమిటి మిశ్రాజీ" అని అడిగాను.

"అది మోదీజీ పుట్టిన రోజన్న విషయం మీకు గుర్తుకు రాకపోవడం ఆశ్చర్యంగా ఉంది యోగీజీ.." అని నవ్వారు మిశ్రా!

మోదీజీ పుట్టిన తేదీ అదే గానీ, మోదీజీ పుట్టిన నెలైతే ఏప్రిల్ కాదు కదా మిశ్రాజీ అని అనబోయి ఆగిపోయాను.

అలజడిలో ఉన్నవారు ఏమైనా మాట్లాడతారు.

"మిశ్రాజీ! డిసెంబరు, జనవరి మధ్య నాలుగు నెలలు ఉండే చాన్స్ ఒక్కటే సరిపోదు. ఏప్రిల్‌లో జనరల్ ఎలక్షన్స్ లేకుండా ఉండే చాన్స్ కూడా ఉండాలి.. మీ అలజడి, నా అలజడి తగ్గడానికి.." అన్నాను.

"మీక్కూడానా అలజడి! ఎందుకు యోగీజీ.." అన్నారు మిశ్రా.

ఆయన్ని మరింత అలజడికి గురి చెయ్యలేక నా అలజడి గురించి చెప్పలేదు.

నేను అయోధ్య వెళ్లిన ప్రతిసారీ మిశ్రా ఎంత శాతం పనైందో చెబుతున్నారు తప్ప, ఎంత శాతం పని మిగిలి ఉందో చెప్పడం లేదు!

ఈ యుద్ధం ఓ వరం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

యుద్ధం అనాగరికం. అమానుషం. యుద్ధం ఒక విధ్వంసం. అది వినాశనానికి విశ్వరూపం. ఆయుధాలతో చేసేది మాత్రమే యుద్ధం కాదు. అధికార బలంతో చేసేది కూడా యుద్ధమే! అధికారం రాజకీయం మాత్రమే కానక్కరలేదు. ఆర్థికం కూడా! సామాజికం, సాంస్కృతికం కూడా! ఈ అంశాల్లో ఆధిపత్యం చలాయించేవాళ్లు సంఘంలో గుప్పెడుమంది మాత్రమే ఉండవచ్చు. వారినే పెత్తందార్లని అంటున్నాము. విశాలమైన సామాన్యుల సమూహం మీద పెత్తందార్లు స్వారీ చేయడం కొత్త విషయం కాదు. ఆర్థిక – సామాజిక – సాంస్కృతిక ఆధిపత్యం అతి ప్రమాదకరమైన ఆయుధం. ఈ ఆయుధాన్ని చూసి మెజారిటీ ప్రజలు ఝడుస్తూ జీవిస్తారు. ఇటువంటి స్థితినే కొందరు దోపిడీ అన్నారు. పీడన అన్నారు. అణచివేత అన్నారు.

అణచివేతకు గురయ్యేవాడికి యుద్ధం కంటే కొన్నిసార్లు జీవితమే బీభత్సంగా కనిపిస్తుంది. తన జీవితం మీద ఎవరో దండయాత్ర చేస్తున్నట్టూ, దురాక్రమణ చేస్తున్నట్టూ అనిపిస్తుంది. జీవన్మృత్యువేదన గుండెలో కెలుకుతుంది. ఇంతకంటే చావోరేవో తేల్చే సాయుధ రణమే జీవన బృందావనంగా మదిలో మెదులుతుంది. స్పార్టకస్ కాలం నుంచి రెండువేల సంవత్సరాల మానవ ప్రస్థానంలో ఇటువంటి సందర్భాలు చాలానే కనిపిస్తాయి. అప్పుడు యుద్ధంలో విధ్వంసం కాదు, విముక్తి కనిపిస్తుంది. యుద్ధం ఓ వరంలా తోస్తుంది.

సిద్ధాంతపరంగా చూస్తే ప్రజలే ప్రభువులుగా భావించే ప్రజాస్వామ్య వ్యవస్థలో అణచివేత ఉండకూడదు. నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వమనే నిట్టూర్పులు వినిపించకూడదు. నిరాశలు వ్యాపించకూడదు. సర్వమానవ సమతా పత్రాన్ని రాజ్యాంగంగా తలదాల్చిన భారతదేశంలో ఈపాటికే అసమానతలు తగ్గుముఖం పట్టి ఉండాలి. పెత్తందారీ భావజాలం మ్యూజియాల్లోకి చేరి ఉండాలి. కానీ అలా జరగలేదు. ఆర్థిక అసమానతలు వెయ్యి రెట్లు పెరిగాయి. ఐక్యరాజ్య సమితి, ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థల నివేదికలు ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టి చెబుతున్నాయి. సాంఘిక వివక్ష మరింత ఘనీభవించింది. అట్టడుగు వర్గాల ప్రజలు జారుడు మెట్ల మార్గంలో ప్రయాణిస్తున్నారు. అగ్రవర్ణ పేదలు కూడా ఇందుకు మినహాయింపు కాదు.

రాజ్యాంగ ఆశయాలను మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఎందుకు నెరవేర్చలేకపోతున్నది? కారణం... వ్యవస్థల మీద పెత్తందారీ వర్గాలకున్న పట్టు. ఈ ఉడుంపట్టు నుంచి వ్యవస్థలను ప్రజాస్వామ్యీకరించే ప్రయత్నాలు పలుమార్లు జరిగాయి. జాతీయ స్థాయిలో పండిత్ నెహ్రూ కాలంలోనే కొన్ని ప్రయత్నాలు జరిగాయి. కానీ, అప్పటికింకా మన వ్యవస్థలు ప్రాథమిక దశలోనే ఉన్నాయి. పెత్తందారీ వర్గ ప్రయోజనాలపై ఇందిరమ్మ కొంత గట్టి పోరాటమే చేశారు. ఈ వర్గాలన్నీ కలిసి ఎదురుదాడికి దిగడంతో వారిని ప్రతిఘటించడం కోసం ఆమె నియంతగా ముద్ర వేసుకోవలసి వచ్చింది. విశ్వనాథ ప్రతాప్ సింగ్ ఇదే పనిలో విఫలమై పదవీచ్యుతుడయ్యారు. వివిధ రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా కొన్ని ఇటువంటి ప్రయత్నాలు జరిగాయి. ఆ మేరకు పేద ప్రజలు కొంత ముందడుగు వేశారు. పేద వర్గాల కోసం నిలబడిన కారణంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు, వైఎస్ రాజశేఖరరెడ్డి జనప్రియ నాయకులయ్యారు. కానీ, వారు పెత్తందారుల కంటగింపునకు గురికావలసి వచ్చింది.

ఎన్టీ రామారావును పదవీచ్యుతుని చేసిన పెత్తందారీ శక్తులే, రాజశేఖరరెడ్డిని ఓడించడానికి మహాకూటాలు కట్టి విఫలమైన శక్తులే, ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డిపై ఓ మహా కుట్రను నడుపుతున్నాయి. పెత్తందారీ వర్గాల బెదిరింపులను లెక్కచేయకుండా జగన్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడటం, రాజ్యాంగ ఆశయాల అమలుకు పూనుకోవడమే ఇందుకు కారణం. ఈ ప్రస్థానంలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఓ రోల్ మోడల్‌గా మారింది. పేద వర్గాల అభ్యున్నతికి, మహిళల సాధికారతకు ఇంత విస్తృతంగా, ఇంత బహుముఖంగా గతంలో ఎన్నడూ ప్రయత్నాలు జరగలేదు. ఈ ప్రయత్నాలు ఇలానే కొనసాగితే రానున్న నాలుగైదేళ్లలో ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థిక, రాజకీయ పొందికలో గుణాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటాయి. అందువల్ల అక్కడి పెత్తందారీ వర్గాలు రాష్ట్ర ముఖ్యమంత్రిపై ప్రత్యక్షంగా, పేదవర్గాల ప్రజలపై పరోక్షంగా యుద్ధాన్ని ప్రకటించాయి.



ఎన్టీ రామారావును పదవీచ్యుతుని చేసిన పెత్తందారీ శక్తులే, రాజశేఖరరెడ్డిని ఓడించడానికి మహాకూటాలు కట్టి విఫలమైన శక్తులే, ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డిపై ఓ మహా కుట్రను నడుపుతున్నాయి. పెత్తందారీ వర్గాల బెదిరింపులను లెక్కచేయకుండా జగన్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడటం, రాజ్యాంగ ఆశయాల అమలుకు పూనుకోవడమే ఇందుకు కారణం. ఈ ప్రస్థానంలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఓ రోల్‌మోడల్‌గా మారింది. పేద వర్గాల అభ్యున్నతికి, మహిళల సాధికారతకు ఇంత విస్తృతంగా, ఇంత బహుముఖంగా గతంలో ఎన్నడూ ప్రయత్నాలు జరగలేదు. ఈ ప్రయత్నాలు ఇలానే కొనసాగితే రానున్న నాలుగైదేళ్లలో ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థిక, రాజకీయ పొందికలో గుణాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటాయి. అందువల్ల అక్కడి పెత్తందారీ వర్గాలు రాష్ట్ర ముఖ్యమంత్రిపై ప్రత్యక్షంగా, పేదవర్గాల ప్రజలపై పరోక్షంగా యుద్ధాన్ని ప్రకటించాయి.
ఈ యుద్ధాన్ని పేదవర్గాలు కూడా స్వాగతిస్తున్నాయి. పెత్తందార్లను ఓడించడానికి ఇది ఆఖరి మోకాగా వారు భావిస్తున్నారు. ఇక్కడ పెత్తందార్లెవరో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. వారు ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచినవారే! వారు రాజశేఖరరెడ్డిపై దుష్ప్రచారాలు చేసి అడ్డు తొలగించుకోవాలని చూసిన వారే! వారు చంద్రబాబు, రామోజీ అండ్ కో ముఠా సభ్యులే!

ఈ యుద్ధాన్ని పేదవర్గాలు కూడా స్వాగతిస్తున్నాయి. పెత్తందార్లను ఓడించడానికి ఇది ఆఖరి మోకాగా వారు భావిస్తున్నారు. ఇక్కడ పెత్తందార్లెవరో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. వారు ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచినవారే! వారు రాజశేఖరరెడ్డిపై దుష్ప్రచారాలు చేసి అడ్డు తొలగించుకోవాలని చూసినవారే! వారు చంద్రబాబు, రామోజీ అండ్ కో ముఠా సభ్యులే! తనను గెలిపిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న కార్యక్రమాలన్నీ చేస్తానని చంద్రబాబు చెబుతున్నారు కదా! మరి పెత్తందారీవర్గ ప్రతినిధి ఎలా అవుతాడని కొందరి ప్రశ్న. పులి తన మచ్చల్ని దాచుకోలేదు. పెత్తందార్లు వారి స్వభావాన్ని మార్చుకోలేరు.

చంద్రబాబు తొలి రెండు దఫాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన తొమ్మిదేళ్ల చేటుకాలం కథ తెలిసిందే. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వకూడదని వాదించిన సంగతి జ్ఞాపకమే. ప్రభుత్వ ఆస్పత్రులు, కార్యాలయాలు ప్రజల నుంచి యూజర్ ఛార్జీలు వసూలు చేయాలని ఆదేశాలిచ్చిన సంగతి గుర్తే. వ్యవసాయం దండగని చెప్పడం – రైతుల్ని పిట్టల్లా కాల్చిచంపడం మరిచిపోలేని మహావిషాదం. పదేళ్ల విరామం తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు కూడా ఆయన పెత్తందారీ స్వభావం మారలేదు. పైపెచ్చు మరింత ముదిరింది.

ముఖ్యమంత్రి హోదాలో ఉండి కొన్ని మీడియా సమావేశాల్లో చంద్రబాబు మాట్లాడిన మాటలు ఇప్పటికీ చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయి. 'ఎస్సీ కులాల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా?' అని బాహాటంగా ప్రశ్నించిన మహానాయకుడు ఆయన. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు దిగువశ్రేణి పౌరులనే భావన నరనరాన జీర్ణించుకొనిపోయిన పెత్తందారీ మనస్తత్వం ఆయనది. 'కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా?' ఇది మరో మీడియా సమావేశంలో సీఎం హోదాలో బాబు పేల్చిన డైలాగ్. దాని అర్థమేమిటంటే మగపిల్లాడిని కనడం అనేది గొప్ప విషయం. అంత గొప్ప పని కోడలు చేస్తానంటే అత్త ఎందుకు వద్దంటుందని చెప్పడం. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి మగపిల్లాడెక్కువ, ఆడపిల్ల తక్కువ అనే పురుషాహంకార భావజాలాన్ని వెదజల్లవచ్చునా?

పెత్తందార్లకుండే మరో అలంకారం పురుషాహంకారం కూడా! పేద వర్గాల సాధికారతే కాదు మహిళల సాధికారత కూడా వారికి ఆమోదయోగ్యం కాదు. తొలిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన దగ్గరి నుంచి ఆయన తీసుకున్న విధాన నిర్ణయాలు, 'మనసులో మాట' పుస్తకంలో ఆయన పొందుపరుచుకున్న ఐడియాలజీ, చివరి దఫా పదవీకాలంలో తీసుకున్న విధాన నిర్ణయాలూ, వెలిబుచ్చిన అభిప్రాయాలు అన్నీ ఆయన పెత్తందారీ స్వభావాన్నీ, పెత్తందార్ల తాబేదారు పాత్రను చాటిచెబుతూనే ఉన్నాయి. ఒక్క ఉదాహరణ చాలు... అమరావతి శాసన రాజధాని ప్రాంతంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టు వ్యాజ్యాలు నడిపిన వ్యక్తి చంద్రబాబు. పేద వర్గాలకు ఇళ్ల స్థలాలిస్తే అక్కడ సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కూడా కోర్టులో వాదించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అక్కడ చేరితే రాజధానికి గౌరవ భంగమట! ఇది పేదల ఆత్మగౌరవాన్నీ, రాజ్యాంగ ప్రతిష్ఠనూ అవమానపరచడంతో సమానం.

పెత్తందారీ రాజకీయ బంటుగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గురుపాదుల వారు రామోజీరావు. ఈయన చట్ట విరుద్ధంగా జనం నుంచి డిపాజిట్లు వసూలు చేసి వారి సొమ్ముతో వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న వైనాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఎదుటివారికి చెప్పేటందుకే శ్రీరంగనీతులు తప్ప తాము ఎక్కడ దూరినా తప్పులేదని బలంగా నమ్మే వ్యక్తిత్వం ఈయనది. రెండు రాష్ట్రాల్లోని పెత్తందారీ శక్తులకు వీరిద్దరూ జాయింటుగా నాయకత్వం వహిస్తున్నారు. వీరి టీమ్‌లో కొత్తగా చేరిన వ్యక్తి – సినీనటుడు పవన్ కల్యాణ్. ఈయన ద్వంద్వ ప్రమాణాల మీద ఇప్పటికే బోలెడు జోకులున్నాయి. కమ్యూనిస్టు విప్లవకారుడైన చేగువేరాను కొంత

తొలిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన దగ్గరి నుంచి చంద్రబాబు తీసుకున్న విధాన నిర్ణయాలు, 'మనసులో మాట' పుస్తకంలో ఆయన పొందుపరుచుకున్న ఐడియాలజీ, చివరి దఫా పదవీకాలంలో తీసుకున్న విధాన నిర్ణయాలు, వెలిబుచ్చిన అభిప్రాయాలు అన్నీ ఆయన పెత్తందారీ స్వభావాన్నీ, పెత్తందార్ల తాబేదారు పాత్రను చాటిచెబుతూనే ఉన్నాయి. ఒక్క ఉదాహరణ చాలు... అమరావతి శాసన రాజధాని ప్రాంతంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కోర్టు వ్యాజ్యాలు నడిపిన వ్యక్తి చంద్రబాబు. పేద వర్గాలకు ఇళ్ల స్థలాలిస్తే అక్కడ సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని కూడా కోర్టులో వాదించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు అక్కడ చేరితే రాజధానికి గౌరవభంగమట! ఇది పేదల ఆత్మగౌరవాన్నీ, రాజ్యాంగ ప్రతిష్ఠను అవమానపరచడంతో సమానం.
పెత్తందారీ రాజకీయ బంటుగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గురుపాదుల వారు రామోజీరావు. ఈయన చట్టవిరుద్ధంగా జనం నుంచి డిపాజిట్లు వసూలు చేసి వారి సొమ్ముతో వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న వైనాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఎదుటివారికి చెప్పేటందుకే శ్రీరంగనీతులు తప్ప తాము ఎక్కడ దూరినా తప్పులేదని బలంగా నమ్మే వ్యక్తిత్వం ఈయనది. రెండు రాష్ట్రాల్లోని పెత్తందారీ శక్తులకు వీరిద్దరూ జాయింటుగా నాయకత్వం వహిస్తున్నారు. వీరి టీమ్‌లో కొత్తగా చేరిన వ్యక్తి – సినీనటుడు పవన్ కల్యాణ్. ఈయన ద్వంద్వ ప్రమాణాల మీద ఇప్పటికే బోలెడు జోకులున్నాయి.

కాలం అనుసరించారు. ఆ తర్వాత జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామాప్రసాద్ ముఖర్జీపై హఠాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చింది. ముప్పయ్ సీట్లయినా రాలేదు, తనకెవరు ముఖ్య మంత్రి పదవి ఇస్తారని కొన్నాళ్లు నిర్వేదం వ్యక్తం చేస్తారు. నెల తిరక్కుండానే ముఖ్యమంత్రి పదవి ఇస్తే తీసుకోవడానికి రెడీగా ఉన్నానంటారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవడమే తన లక్ష్యమని ప్రకటించి తన రాజకీయ స్థాయి ఏమిటో ఆయన చెప్పకనే చెప్పారు. ఇంటర్మీడియట్‌లో తాను చదివిన గ్రూపు గురించి నాలుగు సందర్భాల్లో నాలుగు రకాలుగా చెప్పారు. ఇటువంటి 'అపరిచితుడు' మోడల్‌ను రాజకీయ నాయకునిగా జనం అంగీకరించరు. వారు తమ నాయకుడి నుంచి నీతిని, నిజాయితీని, పారదర్శకతను కోరుకుంటారు. పుస్తకాలను తెరిచి పట్టుకొని ఫోటోలు దిగి ప్రచారం చేసుకుంటే చాలదు. జీవితాన్ని తెరిచిన పుస్తకంలా మలుచుకుంటేనే ప్రయోజనం నెరవేరుతుంది.

అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని అమలుచేయడానికీ, పేద ప్రజల అభ్యున్నతికీ తొలిమెట్టు పరిపాలనా వికేంద్రీకరణ. ఫలితంగా పారదర్శకత పెరుగుతుంది. ప్రజలకు పరిపాలనపై అవగాహన పెరుగుతుంది. తమ కళ్ల ముందటే ఉన్న ప్రభుత్వాన్ని వారు ఎప్పుడైనా ప్రశ్నించగలుగుతారు. తమకు అందవలసిన పథకాలు, సేవల విషయంలో పెత్తందార్ల జోక్యం తొలగిపోతుంది. అందుకని వికేంద్రీకరణకు పెత్తందార్లు వ్యతిరేకం. చంద్రబాబు పద్నాలుగేళ్ల పదవీ కాలంలో ఒక కొత్త జిల్లాను కానీ, మండలాన్ని కానీ ఏర్పాటు చేసిన పాపాన పోలేదు. ఎన్టీ రామారావు మండల వ్యవస్థ ఏర్పాటు చేసిన తర్వాత, పాలనను మరింత వికేంద్రీకరించి పల్లెపల్లెనా సచివాలయాలు స్థాపించి వికేంద్రీకరణను చివరి అంచుకు చేర్చిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి. వికేంద్రీకరణతోపాటు మరో ఆరు అంశాలపై ప్రభుత్వం పెట్టిన ఫోకస్ ఆ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల తలరాతను మార్చబోతున్నది. నాణ్యమైన ఇంగ్లిష్ మీడియం ఉచిత విద్య, గడప గడపకూ ప్రజారోగ్యాన్ని ప్రాథమ్యంగా ప్రకటించుకున్న వైద్యరంగం, వ్యవసాయ రంగంలో రైతును చేయి పట్టుకొని నడిపిస్తున్న ఆర్బీకే సెంటర్లు, మహిళల సాధికారత కోసం చేపట్టిన పథకాలు – ఇస్తున్న పదవులు, చిన్న, సూక్ష్మ పరిశ్రమల రంగంలో ఉత్తేజాన్ని నింపడం, సుదీర్ఘ సముద్ర తీరాన్ని అభివృద్ధికి ఆలంబనగా మలుచుకోవడానికి పెద్ద ఎత్తున పోర్టులను, ఫిషింగ్ హార్బర్లను ఏర్పాటు చేయడం. వికేంద్రీకరణతో కలిసి ఈ ఏడు ఫోకస్ ఏరియాలు గేమ్ ఛేంజర్స్‌గా మారబోతున్నాయి. బడుగుల జీవితాలను మార్చబోతున్నాయి. అందువల్లనే పెత్తందారీ వర్గాలు ప్రకటించిన యుద్ధాన్ని పేద వర్గాలు స్వాగతిస్తున్నాయి. ఈ ఒక్కసారి ఓడిస్తే పెత్తందారీ పీడ విరగడవుతుందని వారు ఆశిస్తున్నారు.

vardhelli1959@gmail.com

కందుకూరి స్ఫూర్తిగా పోరాడాలి!

సందర్భం



డాక్టర్ దేవరాజు మహారాజు

తెలుగు రచయిత, సంఘ సంస్కర్త అయిన కందుకూరి వీరేశలింగం పంతులు గూర్చి శ్రీశ్రీ 'కార్యశూరుడు వీరేశలింగం/ కదం తొక్కి పోరాడిన సింగం/ దురాచారాల దురాగతాలను / తుద ముట్టించిన అగ్ని తరంగం' అన్నారు. ఇప్పుడు మనం అటువంటి కందుకూరి వారి 174వ జయంతి సందర్భంలో ఉన్నాం (ఏప్రిల్ 16).

'ఉద్యోగంలో చేరడానికి అమావాస్యనాడే ఎందుకు వచ్చా' వని అధికారి అడిగాడు. అందుకు వీరేశలింగం చెప్పిన సమాధానం అధికారి నోరు మూయించింది. 'అయ్యా! అన్ని రోజులూ ఆ ఈశ్వరుడు సృష్టించినవనే చెబుతారు కదా? మరి అలాంటప్పుడు అన్ని రోజులూ మంచివే – అలాంటప్పుడు ఇక నేను ఏ రోజు ఉద్యోగంలో చేరినా, అది మంచి రోజే అవుతుంది' అని తాపీగా సమాధానమిచ్చారు వీరేశలింగం. ఈ విషయం 'మూఢ నమ్మకాలపై నా పోరాటం' అనే గ్రంథంలో ఆయనే స్వయంగా రాసుకున్నారు. ఆ గ్రంథంలో ఆయన అనేక ప్రహసనాలు రాశారు. శకునాలు, జోస్యాల వంటివాటిని నమ్మడం ఎంత అశాస్త్రీయమో కళ్లకు కట్టినట్లు వాటి ద్వారా వివరించారు.

జ్యోతిష్యాన్ని నమ్మేవారు తాము నమ్మిన జోస్యాలు నిజం కానప్పుడు వాటిని పట్టించుకోకుండా పక్కన పెడతారు. ఎప్పుడైనా ఒకటి అరా నిజమైతే వాటినే మళ్లీ పట్టుకుని వేలాడుతారు. ఒక విధంగా జ్యోతిష్యం చెడిపోయిన గడియారం లాంటిది. ఆగిపోయిన గడియారం కూడా రోజుకు రెండుసార్లు సరైన సమయాన్ని చూపిస్తుంది. అలాగని, ఆగిపోయిన గడియారాన్ని నమ్మడం ఎంత మూర్ఖత్వమో, జ్యోతిష్యాన్ని నమ్మడం కూడా అంతే మూర్ఖత్వం! వాస్తవానికి మనం ఏదైనా విషయం ఊహించి చెబితే, అందులో కొంత మేరకు నిజమయ్యే అవకాశాలు ఉంటే ఉంటాయి. ఉండకపోతే ఉండవు.

ఇకపోతే, దేవుడి విషయం చూద్దాం! ఒక కారుకు బ్రేకులు ఫెయిల్ అయ్యి లోయలో పడిందని అనుకుందాం. ఆ ప్రమాదంలో బతికినవాళ్ళు 'ఆ దేవుడి దయవల్ల బతికామని చెప్పుకుంటారు కదా? మరి చనిపోయిన వారిని ఎవరు చంపినట్టూ? ఆ దేవుడు చంపాడని చెప్పాలి కదా? కానీ చెప్పరు. ఒకవేళ ప్రమాదానికి గురయిన ఆ కారులోని వారంతా చనిపోతే మీడియాలో వార్త ఇలా ఉంటుంది. 'కారు బ్రేకులు ఫెయిలై, అందులో ప్రయాణిస్తున్న అయిదుగురు మృతి చెందారు' అని ఉంటుంది. బ్రేకులు ఫెయిల్ కావడం హైలైట్ అవుతుందే తప్ప ఆ వార్తలో దేవుడి ప్రసక్తి ఉండదు. ప్రయాణికులు బతికితే 'దేవుడి దయ' వల్ల బతికారనడం, మరణిస్తే మాత్రం, తప్పు – బ్రేకులు ఫెయిల్ కావడంపై పెట్టడం ఏమైనా బాగుందా? తప్పు దేవుడి మీద పెట్టి, ఆయనే చంపేశాడని, అనుకునే ధైర్యం ఉండదు.



కందుకూరి వీరేశలింగం పంతులు

ప్రజలు ఇలాంటి ధోరణికి అలవాటు పడిపోవడం వల్ల కదా దేవుడు, జ్యోతిష్యం, వాస్తు, ఆత్మ, పునర్జన్మ వంటి అంధ విశ్వాసాలు సమాజంలో సజావుగా బతుకుతున్నాయి? ఇలాంటి విశ్వాసాల వల్లనే సమాజం రోగగ్రస్తమవుతూ ఉంది. మన జీవితంలో మన చుట్టూ జరుగుతున్న విషయాలను నిశితంగా పరిశీలిస్తూ, హేతుబద్ధంగా విశ్లేషించుకుంటే నిజానిజాలు బయటపడతాయి. 'దైవాన్నీ, జ్యోతిష్యాన్నీ నమ్మేవారు తమ సౌకర్యానుసారంగా ఆలోచనల్ని, విధివిధానాల్ని మార్చుకుంటూ ఉంటారని' వీరేశలింగం పంతులు ఏనాడో చెప్పారు. మరి, మనవాళ్ళు ఏమైనా చెవికి ఎక్కించుకున్నారా? లేదే? గుడ్డెద్దు చేలో పడ్డట్టు గుడ్డిగా మూఢ నమ్మకాల్లో పడిపోతున్నారు. ఒక పెరియార్, ఒక కందుకూరి, ఒక తాపీ ధర్మారావు, ఒక గోరా వివేచన అనే దుడ్డు కర్రలతో జనాన్ని అదిలిస్తూనే వచ్చారు. మనం కూడా ఆ పనిని కొనసాగిస్తూనే ఉండాలి. జన చైతన్యానికి దోహదం చేస్తూనే ఉండాలి. ఇక ప్రస్తుత పరిస్థితుల్లోకి వద్దాం.

'మహాభారత కాలంలోనే శాటిలైట్, ఇంటర్నెట్ ఉంది' అని అన్నారు త్రిపుర ముఖ్యమంత్రి. ఇటువంటి మాటల ద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్నవారూ తామేమిటో స్వయంగా నిరూపించుకుంటున్నారు. లేకపోతే అర్ధ సత్యాలతో, అబద్ధాలతో తీసిన 'కశ్మీర్ ఫైల్స్' సినిమా చూడండని ఈ దేశ ప్రజలకు స్వయంగా ఈ దేశ ప్రధాని చెబుతారా? 'నేడే చూడండి' అంటూ ఊళ్లల్లో ఓ మైకు రిక్షా తిరుగుతుండేది. ప్రధాని పదవి ఆ స్థాయికి చేరిందా? అదే ఎందుకు? గుజరాత్ అల్లర్లపై వచ్చిన 'పర్జానియా' పూర్తి హిందీ సినిమా యూట్యూబ్‌లో ఉంది. అది చూడమని చెప్పలేదెందుకూ? రేషన్ ఇవ్వడం చేతగాకే ఆయన భాషణ్‌లు ఇస్తుంటారని సగటు భారతీయుడికి అర్థమైంది.

మూఢ నమ్మకాలు, జ్యోతిష్యం, వాస్తు, ఆవు పేడ, ఆవు మూత్రం వాటితో ఈ దేశ ప్రజల్ని విడగొట్టి, విభజించి, దేశాన్ని 'హిందూ రాష్ట్రం'గా మార్చాలన్న ఉద్దేశంతోనే విద్యారంగాన్ని కాషాయంలో ముంచుతున్నారు. 'దేశం కాషాయీకరణ చెందితే తప్పేంటి?' అని దేశ ద్వితీయ పౌరుడైన తెలుగువాడు ప్రశ్నిస్తుంటే – మనం 21వ శతాబ్దంలో ఉన్నామా? లేక సాధారణ శకానికి పూర్వ కాలంలో ఉన్నామా? అని అనుమానపడాల్సి వస్తోంది. ఇప్పుడు బంతి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రతిపక్షాల కోర్టులో ఉంది. ప్రశ్నించగల సామర్థ్యం, స్థైర్యం గల సామాన్య పౌరులు కూడా ప్రతిపక్షంలో ఉన్నట్టే – ప్రజాకవి వేమన, కందుకూరి వీరేశలింగం లాంటి వారి రచనల నుండి స్ఫూర్తిని పొందాల్సి ఉంది.

వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ విజేత, జీవశాస్త్రవేత్త

నోటిని అదుపు చెయ్యాలి

దేహమంతటిలో నాలుక అతి చిన్న అవయవము కదా! అయినా అది చాలా కీలకమైనది. మన మంచితనానికీ, దుష్ట స్వభావానికీ తక్షణ వాహిక నాలుక. నోరు జారితే తిరిగి తీసుకోలేమన్నది అక్షర సత్యం. అలాగే 'నోరు మంచిదైతే ఊరు మంచిద'ని సామెత ఉంది. అనుకోకుండా నోరు జారితే తగాదాలు, కొట్లాటలు పెరిగి పెద్దవై చిలికి చిలికి గాలివానలా మారి ఒకరినొకరు హతమార్చుకోవడానికీ వెనుకాడరు. 'ఎవడైనను మాటయందు తప్పని యెడల అట్టివాడు లోపము లేనివాడై, తన దేహమంతటిని కాపాడుకోగలవాడగును గదా!' నాలుక చిన్న అవయవము అయినప్పటికీ అతిగా అదిరి పడును గదా. నిప్పు రవ్వ చిన్నదైనా గాలికి ఎగిసిపడి అరణ్యములోకి చొచ్చి అడవిని తగలబెడ్తుంది. నాలుక కూడా అగ్ని లాంటిదే. అది మన అవయవములలో ఒకటిగా ఉన్నప్పటికీ పాపమునకు నిలయమైన ఈ ప్రపంచంలో మరింత పాపం పోగవడానికి కారణం అవుతుంది. అంతేకాదు శరీరానికి మాలిన్యం కలుగజేస్తుంది. ప్రకృతి చక్రమునకు చిచ్చు పెడుతుంది. అబద్ధపు మాటలు పలుకు నాలుకలు నిరపరాధుల హత్యలకు దారి తీస్తాయి. హంతకులు దొరల్లా తిరుగుతారు. హత్యతో సంబంధంలేని వాళ్లు దొంగల్లాగా బతకాల్సివస్తుంది. ఈ పనులను చేయించే మనసు నియంత్రణ అత్యంతావశ్యకం. ఐహిక బంధాల వల్ల ఏ పాపానికైనా ఒడిగట్టడం జరుగుతోంది. దేవుని యందు భయభక్తులు లేకపోవటమే పాపాలు చేయడానికి అసలు కారణం అని అన్ని మతాలూ ప్రబోధిస్తున్నాయి.

జ్యోతిర్మయం

మానవులు జీవ కోటినంతటినీ మచ్చిక చేసుకుంటారు. కాని నాలుకను లోబరుచుకొనిన మానవులెవ్వరూ లేరు. అది మరణమంత విషం. అది నిరర్గలమైన దుష్టత్వం. ఒక్క నోటి నుండే శుభ వచనాలూ, శాపనార్థాలూ! ఒకే నీటిబుగ్గలోంచి ఉప్పునీరు, మంచి నీరు రావు కదా. కాని ఒకే నోటి నుండి శుభాలు, శాపాలు పలుకుతుంటారు.

కాబట్టి మన నోటితో మంచి మాటలే పలుకుదాం. చెడు పలుకకుండా నోటిని అదుపులో ఉంచుకుందాం.

– బి.బి. చంద్రపాల్ కోట

బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేకతను వీడాలి

ఆర్.కృష్ణయ్య డిమాండ్


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

కాచిగూడ (హైదరాబాద్): బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేఖ వైఖరిని విడనాడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి ఆధ్వర్యంలో శనివారం నారాయణగూడ పద్మశాలి భవన్‌లో 'బీసీ బంధు – భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అవతరణ అనంతరం ఏర్పడిన కేసీఆర్ ప్రభుత్వం అడుగడుగునా బీసీలను అణచివేతకు గురిచేస్తోందని ఆరోపించారు. జిల్లాల్లో బీసీ కార్పొరేషన్‌కు ఆఫీసులే లేకుండా చేసిందని, బోర్డులు మొత్తం ఎత్తేశారని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో బీసీల కోసం ఏదో చేస్తున్నట్లు కేవలం 15 కులాలకు మాత్రమే ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించిందని, బీసీల్లోని 130 కులాలకు లక్ష రూపాయల పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. బీసీలను విద్యకు దూరం చేసేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎత్తివేసిందని ధ్వజమెత్తారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావాలని అన్నారు. కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు జగదీశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీల రిజర్వేషన్లు పెంచుతామని అన్నారు.

ప్రొ.హరగోపాల్‌పై 'ఉపా' కేసు ఎత్తివేత

- ప్రజలు, ప్రజాసంఘాల నిరసన నేపథ్యంలో హరగోపాల్ సహా ఆరుగురిపై 'ఉపా' ఎత్తివేత
- ప్రకటించిన ములుగు ఎస్పీ గాష్ ఆలం
- మిగిలిన వారిపై కేసు విచారణ
- బీరెల్లి అడవుల్లో ప్రభుత్వంపై మావోయిస్టుల కుట్ర..
- ఓ పోలీసు అధికారి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు


ఎస్పీ గాష్ ఆలం

సాక్షి ప్రతినిధి, వరంగల్: పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌పై 'యూఏపీఏ (ఉపా)' కేసును ఎత్తివేశారు. ఈ మేరకు ములుగు జిల్లా ఎస్పీ గాష్ ఆలం శనివారం ప్రకటన విడుదల చేశారు. ప్రొ.హరగోపాల్‌తో పాటు దివంగత జస్టిస్ సురేష్, వి.రఘునాథ్, జర్నలిస్ పద్మజా షా, గడ్డం లక్ష్మణ్, గుంటి రవిందర్‌లపై ఉపా కేసులు ఎత్తివేస్తున్నట్లు ఎస్పీ గాష్ ఆలం ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అయితే ఈ కేసులో ఉన్న 13మంది మావోయిస్టులతోపాటు మిగతా వారిపైన కేసు విచారణ కొనసాగనున్నట్లు ప్రకటించారు. పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ సహా 152 మందిపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌లో కుట్ర కేసు నమోదు కావడం తెలంగాణ వ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద 2022 ఆగస్టు 19న నమోదైనప్పటికీ.. ఇటీవలే ఆ కేసు వెలుగుచూడడం సంచలనం కలిగించింది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరు ప్రసాదరావు అలియాస్ చంద్రన్న ఆదేశాలతో తాడ్వాయి మండలం బీరెల్లి శివారు ఆశన్నగూడెం ఎల్లాపూర్ అటవీప్రాంతంలో 2022 ఆగస్టు 19న మావోయిస్టులు, ప్రజాసంఘాల నాయకులు సమావేశమై ప్రభుత్వంపై కుట్ర చేశారని పస్రా సీఐ శంకర్ ఫిర్యాదు చేశారు. దీంతో 152 మందిపై తాడ్వాయి ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. మావోయిస్టు పార్టీకి నిధులు సమకూర్చడంతోపాటు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులను చంపాలని కుట్ర చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు బడే చొక్కారావు అలియాస్ దామోదర్, కంకనాల రాజిరెడ్డి అలియాస్ వెంకన్న తదితర 13 మంది మావోయిస్టులతోపాటు 139 మందిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఇటీవల వెలుగు చూసింది. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతిపక్షాల నుంచి దీనిపై నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో యూఏపీఏ కేసును ఎత్తివేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని సమాచారం.

ఆ ఆరుగురిపైనే కేసు ఉపసంహరణ

హరగోపాల్ సహా ఆరుగురిపై కేసులు ఎత్తివేసిన పోలీసులు ఈ కేసులో ఉన్న 13 మంది మావోయిస్టులతోపాటు మిగతా వారిపైన కేసు విచారణ కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. 20 ప్రజాసంఘాలకు చెందిన వారిపై ఈ కేసులు నమోదయ్యాయి. తెలంగాణ విద్యార్థి వేదిక, తెలంగాణ విద్యార్థి సంఘం, డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్, తెలంగాణ రైతాంగ సమితి, తెలంగాణ డెమొక్రటిక్ ఫోరం, కుల నిర్మూలన పోరాట సమితి, తుడుందెబ్బ, తెలంగాణ సంఘటిత కార్మిక సమాఖ్య, చైతన్య మహిళా సంఘం, తెలంగాణ యూత్ ఫోరం, అమరులు బంధుమిత్రుల సంఘం, ప్రజా కళా మండలి, పీపుల్స్ డెమొక్రటిక్ మూమెంట్, తెలంగాణ ప్రజా ఫ్రంట్, పౌరహక్కుల సంఘం, కమిటీ ఫర్ రిలీజ్ ఆఫ్ పొలిటికల్ ప్రిజనర్స్, హిందూ ఫాసిస్టు శక్తుల వ్యతిరేక ఐక్య సంఘటన, విప్లవ రచయితల సంఘం, డెమొక్రటిక్ టీచర్స్ ఫోరం, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీపుల్స్ లాయర్స్ తదితర సంఘాలకు చెందిన వారిని పోలీసులు నిందితులుగా పేర్కొన్నారు. కాగా వీరిపై ఐపీసీ (భారత శిక్షాస్మృతి)లోని సెక్షన్ 120–బీ, 147, 148 రెడ్ విత్ 149, 'ఉపా' చట్టంలోని సెక్షన్లు 10, 13, 18, 20, 38, ఆరమ్స్ యాక్టులోని సెక్షన్ 25–1–బీ–ఏ నమోదు చేశారు. ఒకప్పుడు మావోయిస్టులు కార్యకలాపాలు, పోలీసుల కూంబింగ్‌లతో అట్టుడికిన తాడ్వాయి, బీరెల్లి అడవుల్లో కొంతకాలంగా ప్రశాంతత చోటు చేసుకోగా.. 'ఉపా' కేసుతో మళ్లీ కలకలం రేగింది.

మిగిలిన వారిపైనా కేసు ఎత్తివేయాలి

- ప్రొఫెసర్ హరగోపాల్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైదరాబాద్): పౌరహక్కుల కోసం పోరాడుతున్న ప్రజాస్వామికవాదులపై పెడుతున్న కేసులను, నిర్బంధ చట్టాలను వెంటనే ఎత్తివేయాలని నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్బంధ వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హరగోపాల్ మాట్లాడుతూ ఉపా కేసును తాడ్వాయిలో 150 మంది మీద పెట్టారని, అయితే తన మీద పెట్టిన ఉపా కేసును ఎత్తివేసినట్లు వార్తలు వస్తున్నాయని.. ఒకరి మీద కేసు ఎత్తివేశారంటే అది తప్పుడు కేసు అని అర్థం అవుతోందని పేర్కొన్నారు. అందుకే 150 మందిపై పెట్టిన కేసును ఎత్తి వే యాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఉపా చట్టాన్ని ఎత్తి వేస్తామని తమ పార్టీ మేనిఫెస్టోలో పెట్టాలని కోరారు. మన నీళ్లు, మన నిధుల కోసం కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే.. ఈ తొమ్మిదేళ్లలో హక్కుల కోసం పోరాడే అనేకమందిపై అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. అరుణోదయ నాయకురాలు విమలక్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. నిర్బంధ వ్యతిరేక వే దిక కోకన్వీనర్ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిధిలో పనిచేసే వ్యక్తులను, సంస్థలను ఊపిరి పీల్చుకోకుండా చేయడానికి ఉపా చట్టాన్ని ఒక ఆయుధంగా వాడుతున్నారని విమర్శించారు.

బీసీలకు రూ. లక్ష నిరంతర ప్రక్రియ

- ప్రతీనెల 15వ తారీఖున పథకం గ్రౌండింగ్
- సంపూర్ణంగా ఆన్‌లైన్‌లోనే అప్లికేషన్ విధానం
- మంత్రి గంగుల అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ భేటీ


సచివాలయంలో సమావేశమైన మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, తలసాని, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్

సాక్షి, హైదరాబాద్: వెనుకబడిన వర్గాలకు రూ. లక్ష సాయం అందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో ఉన్న కుల, చేతి వృత్తులు చేసుకునే వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకానికి రూపకల్పన చేశారని అన్నారు. బీసీలకు లక్ష పథకంపై శనివారం సచివాలయంలో మంత్రి గంగుల కమలాకర్ ఆధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరై ఇప్పటివరకు ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. పథకం తొలిదశ అమలును బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కేబినెట్ సబ్ కమిటీకి వివరించారు. అమలు తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రులు.. అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం మంత్రి కమలాకర్ వివరాలను వెల్లడించారు.

బీసీల అభ్యున్నతి లక్ష్యంగా...

వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపిస్తున్న సీఎం కేసీఆర్ చేతి వృత్తులకు చేయూతనిచ్చేందుకు రూ.లక్ష ఆర్థికసాయం పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. కుల, చేతి వృత్తులు చేసుకుంటూ జీవిస్తున్న వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఈ సాయాన్ని ప్రకటించారన్నారు. శనివారం నాటికి ఈ సాయం కోసం 2,70,000 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా నమోదయ్యాయని వివరించారు. ఎంపిక ప్రక్రియ కూడా పూర్తి పారదర్శకంగా చేయనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో అర్హత కలిగిన లబ్ధిదారుల్లోని అత్యంత పేదవారికి సాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతీనెల 5వ తేదీలోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపించాలని, ఇన్‌చార్జి మంత్రులు ధ్రువీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతీ నెల 15వ తారీఖున స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా సాయం అందజేస్తామన్నారు. దరఖాస్తుదారులు https://tsobmm sbc.cgg.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని, ఆ ఫారంను ఏ ఆఫీసులోగానీ, ఏ అధికారికి గానీ సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. ఎంపికైన లబ్ధిదారులు నెలరోజుల్లోపు తమకు నచ్చిన, కావాల్సిన పనిముట్లను, సామగ్రిని కొనుక్కోవాలని సూచించారు. లబ్ధిదారుల నిరంతర అభివృద్ధి కోసం అధికారులు పర్యవేక్షిస్తారని, నెలలోపు లబ్ధిదారులతో కూడిన యూనిట్ల ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుదన్నారు.

రేపు హరితోత్సవం

- రంగారెడ్డి జిల్లా తుమ్మలూరు కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొనే అవకాశం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న రాష్ట్ర వ్యాప్తంగా హరితోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ హిత కార్యక్రమాలు, హరితహారం విజయాల ప్రదర్శన చేపట్టనున్నారు. 19న ఉదయం రంగారెడ్డి జిల్లా తుమ్మలూరులో ప్రధాన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు తొమ్మిదేళ్ల హరితహారం ఫలితాల ప్రదర్శన నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొనే అవకాశాలున్నాయి. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వపరంగా సూచనలు వెళ్లినట్టు సమాచారం. సాయంత్రం రవీంద్రభారతిలో హరితోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అటవీ రక్షణ, హరితహారంలో పచ్చదనం పెంపునకు కృషి చేసిన ప్రజాప్రతిధులు, అధికారులు, సిబ్బందికి సన్మానం చేస్తారు.

క్లుప్తంగా...

వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ ఓటమి ఖాయం: అఖిలేశ్



లక్నో: వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ ఓటమి ఖాయమని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ చెప్పారు. వెనుకబడిన కులాలు, దళితులు, మైనారిటీలే ఎన్‌డీఏను ఓడిస్తారని చెప్పారు. లక్నోలో జరిగిన ఒక కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడారు. 'మాకు పెద్ద జాతీయ పార్టీలు మద్దతిస్తే ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాల్లోనూ బీజేపీ ఓడిపోతుంది'అని అన్నారు. ఫలానా రాష్ట్రంలో ప్రతిపక్ష కూటమిలోని ఏ పార్టీ బలంగా ఉందనే అంశాన్ని బట్టి సీట్ల పంపిణీ జరగాలన్నదే తన ఉద్దేశమన్నారు. ప్రతిపక్ష ఐక్య కూటమి ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలపై ఆయన స్పందిస్తూ... 80 సీట్లలోనూ ఓడించి, బీజేపీని బహిష్కరించండి అనేదే తన ఏకైక నినాదమన్నారు. గతంలో కాంగ్రెస్, బీఎస్పీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన విషయంపై ఆయన..తమ పార్టీ ఎప్పుడూ నిజాయతీగానే వ్యవహరిస్తుందని, సీట్ల పంపకాలపై ఎన్నడూ కొట్లాడలేదని చెప్పుకొచ్చారు. యూపీలోని 80 లోక్‌సభ స్థానాల్లో 2019 ఎన్నికల్లో ఎస్పీ అయిదు సీట్లు మాత్రమే గెలుచుకుంది. అందులో రెండింటిని ఉప ఎన్నికల్లో కోల్పోయింది.

దౌత్య కార్యాలయాలపై దాడులు.. ఎన్‌ఐఏకు దర్యాప్తు బాధ్యత

న్యూఢిల్లీ: అమెరికా, కెనడాల్లోని భారత దౌత్య కార్యాలయాలపై ఖలిస్తానీ మద్దతుదారుల దాడులపై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఏ) విచారణ జరపనుంది. మార్చిలో లండన్‌లోని భారత దౌత్య కార్యాలయం వద్ద జరిగిన హింసాత్మక ఘటనలు, దాడికి యత్నం వంటి వాటిపై ఇప్పటికే ఎన్‌ఐఏ దర్యాప్తు జరుపుతోంది. అమెరికా, కెనడా దౌత్య కార్యాలయాలపై దాడులకు సంబంధించి ఢిల్లీ పోలీసు స్పెషల్ విభాగం చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా)కింద కేసులు నమోదు చేసింది. దర్యాప్తు బాధ్యతలను తాజాగా ఎన్‌ఐఏ చేపట్టినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005లో దౌత్య వీసా ఇవ్వడానికి నిరాకరించిన అమెరికా..

ఇప్పుడు భారత ప్రధానమంత్రి హోదాలో మోదీకి రెడ్ కార్పెట్ వేసి మరీ గ్రాండ్ వెల్కమ్ చెబుతోంది.

అగ్రరాజ్యాధీశుడు జో బైడెన్ అధికారిక పర్యటనకు ఆహ్వానించిన మూడో ప్రపంచ నాయకుడిగా ప్రధాని మోదీ కొత్త చరిత్ర లిఖిస్తున్నారు. ఆప్తమిత్ర దేశాల అధినేతలకే అమెరికా ఇలా తమ దేశానికి రమ్మని ఆతిథ్యం ఇస్తుంది. మోదీ పర్యటనతో ఇరు దేశాల మధ్య బంధాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కానుంది.

బంధం మరింత బలోపేతం



ప్రధాని మోదీ అధికారిక పర్యటనతో.. ఇరు దేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయం

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతుల ఆహ్వానం మేరకు జూన్ 21 నుంచి 24 వరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రరాజ్య పర్యటన సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది. బైడెన్ కేబినెట్‌లో కీలక మంత్రులు నరేంద్ర మోదీ రాక కోసం ఎదురు చూస్తున్నట్టు బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఇరు దేశాల మధ్య దీర్ఘకాలంలో బంధాలు మరింత బలోపేతమవడానికి మోదీ పర్యటన అత్యంత కీలకంగా మారనుంది. ప్రధాని మోదీ ఇంతకు ముందు చాలాసార్లు అమెరికా వెళ్లినప్పటికీ ఈసారి అమెరికా ప్రభుత్వం అధికారికంగా ఆహ్వానించడంతో ఈ పర్యటనకు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది.

అయిదు రంగాలే ఎజెండా

అంతర్జాతీయంగా అమెరికా, భారత్ మధ్య బంధం క్రమక్రమంగా బలోపేతమవుతూ వస్తోంది. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనాకు చెక్ పెట్టి స్వేచ్ఛాయుత వాణిజ్యం జరగడానికి ఇరుదేశాలు ఒక్కటిగా పని చేస్తున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జీ–20 సదస్సుకి భారత్ ఆతిథ్యం ఇవ్వడానికి ముందు మోదీ అగ్రరాజ్యంలో పర్యటించడం దౌత్యపరంగా మనకు కలిసొచ్చే అంశం. అయిదు కీలక రంగాల్లో వ్యూహాత్మక సహకారం కోసం బైడెన్, మోదీ చర్చలు జరిపే అవకాశాలున్నాయి. రక్షణ, ఆరోగ్యం, సాంకేతిక పరిజ్ఞానం, సంప్రదాయేతర ఇంధనం, విద్య–విజ్ఞానం రంగాల్లో సహకారానికి ఒప్పందాలు కుదుర్చుకుని సంయుక్త ప్రకటన చేసే అవకాశం ఉంది. అమెరికా కాంగ్రెస్ ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి అయిదేళ్లలోనే ప్రధాని మోదీ రెండోసారి ప్రసంగించనున్నారు. 2016, జూన్ 8న మోదీ తొలిసారిగా కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడారు. బ్రిటన్ తరఫున విన్‌స్టన్ చర్చిల్, దక్షిణాఫ్రికా నుంచి మండేలా తర్వాత రెండు సార్లు కాంగ్రెస్‌నుద్దేశించి ప్రసంగించే అవకాశం మోదీకే వచ్చింది. ఈ సమావేశంలో మోదీ ఏం మాట్లాడతారన్న దానిపై ప్రపంచం యావత్తూ ఆసక్తిగా ఎదురు చూస్తోంది. రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్‌కు అన్ని విధాలుగా అమెరికా అండదండగా ఉంటే, తటస్థ వైఖరి అవలంబిస్తున్న భారత్‌కు ఈ అంశాన్ని డీల్ చేయడమే అతి పెద్ద సవాల్‌గా మారింది. రష్యాతో సన్నిహితంగా ఉంటూ రక్షణ రంగంలో భారీగా ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్ ఇప్పుడు అమెరికా నుంచి 30 ఎంక్యూ–9బీ డ్రోన్ల కొనుగోలు ఒప్పందం చేసుకోనుంది. 2015–19 మధ్య కాలంలో అమెరికా నుంచి భారత్ రక్షణ రంగ దిగుమతులు 14 శాతం ఎగబాకాయి. అత్యాధునిక టెక్నాలజీని అగ్రరాజ్యం నుంచి అందిపుచ్చుకొని ప్రపంచ దేశాల్లో సూపర్ పవర్‌గా భారత్ మారడానికి మోదీ పర్యటన సాయపడుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఉత్సాహంగా.. ఉల్లాసంగా

ప్రధాని మోదీ అమెరికా ''స్టేట్ విజిట్'' అనేది దౌత్యపరంగా అత్యున్నత స్థాయి పర్యటన. సుదృఢమైన సంబంధాలు కలిగిన మిత్రదేశాల అధినేతలకే అమెరికా ఇలాంటి పర్యటనలకి ఆహ్వానిస్తుంది.ఈ పర్యటన అంతా పలు వేడుకలతో ఉల్లాసంగా ఉత్సాహంగా సాగుతుంది. ప్రధాని మోదీ అమెరికాలో విమానం దిగిన దగ్గర నుంచి తిరుగు ప్రయాణమయ్యే వరకు రాచమర్యాదలతో పర్యటన సాగుతుంది. మ్యూజికల్ బ్యాండ్‌తో ఘనంగా స్వాగతం పలుకుతారు. శ్వేత సౌధంలో అడుగుపెట్టినప్పుడు 21సార్లు తుపాకుల్ని గాల్లో పేల్చి గౌరవ వందనం సమర్పిస్తారు. వైట్‌హౌస్‌లో ఇచ్చే విందు సమయంలో భారీగా కానుకల్ని సమర్పిస్తారు. అమెరికా అధ్యక్షుడి అతిథి గృహం బ్లెయిర్ హౌస్‌లో బసకల్పిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పర్యటన అంతా సందడిగా సాగేలా చూస్తారు.

ఎందుకీ రెడ్ కార్పెట్..?

దశాబ్దకాలంగా అమెరికా రాజకీయాల్లో ప్రవాస భారతీయుల పాత్ర విస్తృతమైంది. అమెరికాలో నివసిస్తున్న 50 లక్షల మంది భారతీయులు అక్కడ కీలక ఓటు బ్యాంకుగా మారారు. ప్రతీసారి అధ్యక్ష ఎన్నికల్లో భారత సంతతికి చెందిన వ్యక్తి పోటీ పడుతూ వస్తున్నారు. గత ఎన్నికల్లో భారత సంతతికి చెందిన కమలా హ్యారిస్ ఏకంగా ఉపాధ్యక్ష పదవి అందుకున్నారు. బైడెన్ తన ప్రభుత్వంలో కూడా భారతీయుల్ని నియమించడానికే ప్రాధాన్యం ఇచ్చారు. వచ్చే ఏడాది జరగనున్న అమెరికా ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ, వివేక్ రామస్వామి పోటీ పడుతున్నారు. స్వింగ్ రాష్ట్రాల్లో ఇండియన్ అమెరికన్ల ఓట్లు అత్యంత కీలకమని గత ఎన్నికల్లోనే తేటతెల్లమైంది. గత ఎన్నికల్లో 74 శాతం మంది ఇండియన్ అమెరికన్లు బైడెన్‌కు మద్దతునిచ్చారని సర్వేల్లో తేలింది. ఇప్పుడు ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా డెమొక్రాట్లు భారత్‌కి దగ్గరన్న సంకేతాలు ప్రవాస భారతీయులకు పంపడానికే మోదీని ఆహ్వానించారని ఆసియన్ అమెరికన్లపై అధ్యయన సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న సారా సాధ్వాని అభిప్రాయపడ్డారు. అమెరికాలో ప్రధాని మోదీకున్న ఇమేజ్ రాను రాను పెరుగుతూ వస్తోంది. 2014లో మోదీ ప్రధాని పదవి చేపట్టిన తర్వాత అమెరికా వెళ్లినప్పుడు న్యూయార్క్‌లోని మ్యాడిసన్ స్క్వేర్‌లో 20 వేల మంది ప్రవాస భారతీయులు ఆయన సమావేశానికి వచ్చారు. 2019లో హ్యూస్టన్‌లో హౌడీమోదీ కార్యక్రమానికి 50 వేల మంది హాజరయ్యారు. ఈసారి టైమ్ స్క్వేర్ నుంచి నయాగారా జలపాతం వరకు ఇండియన్ అమెరికన్లు మోదీ అధికారిక పర్యటనకు వస్తూ ఉండడంతో గర్వంతో ఉప్పొంగిపోతున్నారు.

ఆగని మణిపూర్ హింసాకాండ

- పోలీసులతో ఆందోళనకారుల ఘర్షణ, పలు ప్రాంతాలపై దాడులు
- ఆయుధాగారాన్ని కొల్లగొట్టేందుకు విఫలయత్నం
- అడ్డుకున్న బలగాలు

ఇంఫాల్/కోల్‌కతా: కుకీ, మెయిటీ జాతుల మధ్య ముదిరిన వివాదం మణిపూర్‌లో హింసాకాండను ఆగనివ్వట్లేదు. తాజాగా శుక్రవారం మొదలైన ఘర్షణలు శనివారం సైతం ఎక్కువయ్యాయి. ఆందోళనకారుల దాడులు, సైన్యం, పోలీసుల భాష్పవాయు గోళాలు, రబ్బర్ బుల్లెట్ల ప్రయోగంతో పరిస్థితి ఉద్రిక్తంగా తయారైంది. ఇంఫాల్ పట్టణంలో శుక్రవారం రాత్రి మొదలైన ఘర్షణల్లో ఇద్దరు పౌరులు గాయపడ్డారు. బీజేపీ నేతల ఇళ్లను తగలబెట్టేందుకు అల్లరిమూక ప్రయత్నించడం, దానిని భద్రతా బలగాలు అడ్డుకోవడంతో మొదలైన ఘర్షణల్లో ఈ ఇద్దరు గాయపడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలోని క్వాక్తా పట్టణంలో, చురాచాంద్‌పూర్ జిల్లాలోని కాంగ్‌వాయ్‌లలో జరిగిన వేర్వేరు ఘటనల్లో తుపాకీ కాల్పులూ జరిగాయి.

పోలీస్‌స్టేషన్‌పై 400 మంది దాడి

ఇంఫాల్ పశ్చిమ ప్రాంతంలోని ఇరింగ్‌బామ్ పోలీస్‌స్టేషన్‌లోని ఆయుధాగారంపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్లేందుకు అల్లరిమూక విఫలయత్నం చేసింది. శుక్రవారం అర్ధరాత్రి వేళ దాదాపు 400 మంది ఆందోళనకారులు గుంపుగా దాడిచేసి ఆయుధాగారాన్ని కొల్లగొట్టే ప్రయత్నంచేయగా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ దళాలు విజయవంతంగా అడ్డుకున్నాయి. ఆందోళనకారులు గుమికూడకుండా ఉండేందుకు హెచ్చరికగా సైన్యం, అస్సాం రైఫిల్స్ బలగాలు, మణిపూర్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ దళాలు సంయుక్తంగా ఇంఫాల్ పట్టణంలో అర్ధరాత్రిదాకా కవాతు నిర్వహించాయి.

1,000 మంది మూకుమ్మడిగా..

ఇంఫాల్‌లోని ప్యాలెస్ కాంపౌండ్‌లో భవంతులకు నిప్పుపెట్టేందుకు దాదాపు 1,000 మంది ఆందోళనకారులు ప్రయత్నించారు. వారిని చెదరగొట్టేందుకు ఆర్‌ఏఎఫ్ బలగాలు భాష్పవాయు గోళాలు, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించాయి. మరో చోట ఎమ్మెల్యే బిశ్వజిత్ ఇంటిని తగలబెట్టేందుకు ఆందోళనకారులు ప్రయత్నించగా ఆర్‌ఏఎఫ్ బలగాలు వారిని చెదరగొట్టాయి. సింజెమాయ్ ప్రాంతంలోని బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. వీరిని సైనికులు అడ్డుకున్నారు. ఇంఫాల్‌లోని పోరంపేట్‌లో రాష్ట్ర బీజేపీ మహిళా విభాగం అధ్యక్షురాలు శారదా దేవి ఇంటిని తగలబెట్టేందుకు యువత ప్రయత్నించగా భద్రతా బలగాలు చెదరగొట్టాయి. అంతకుముందు శుక్రవారం అంతా ఇంఫాల్ నడిబొడ్డున రహదారులను దిగ్బంధిస్తూ ఆస్తులను తగలబెడుతూ అల్లరిమూక హింసాకాండను కొనసాగించింది. గురువారం రాత్రి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి రంజన్ సింగ్ ఇంటిపై దాడి చేసి నిప్పుపెట్టిన విషయం విదితమే. ఆ సమయానికి ఆయన ఇంట్లో లేరు. పదవీవిరమణ చేసిన దళిత ఐఏఎస్ అధికారికి చెందిన గిడ్డంగినీ ఆందోళనకారులు భస్మంచేశారు. వాంగ్‌ఖేయ్, పోరోమ్‌పట్, థంగపట్‌లలోనూ రోడ్లకు అడ్డంగా దుంగలు, టైర్లు కాల్చి రాకపోకలను స్తంభింపజేశారు.



ఇంఫాల్‌లో రోడ్లపై నిర్మాణ సామగ్రికి నిప్పుపెట్టిన ఆందోళనకారులు

నెలరోజుల్లో వందకుపైగా మరణాలు

నెలరోజుల క్రితం కుకీ, మెయిటీ జాతుల మధ్య మొదలైన వైరంలో 100 మందికిపైగా మరణించారు. తప్పుడు సమాచారం, వదంతుల వ్యాప్తిని నివారించేందుకు 11 జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించారు. మెయిటీ వర్గానికి షెడ్యూల్ తెగ హోదా కట్టబెట్టాలన్న సిఫార్సుపై కుకీల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. గిరిజనుల సంఘీభావ ర్యాలీ పేరిట కుకీలు మొదలుపెట్టిన యాత్ర హింసాత్మకంగా మారి నెలరోజులైనా మణిపూర్‌లో రావణకాష్టం ఆగట్లేదు. రాష్ట్ర జనాభాల్లో దాదాపు 53 శాతమున్న మెయిటీలు ఎక్కువగా ఇంఫాల్ లోయ ప్రాంతాల్లో నివసిస్తారు. గిరిజనులైన నాగాలు, కుకీల జనాభా రాష్ట్ర జనాభాలో దాదాపు 40 శాతం. వీరు ఎక్కువగా కొండ ప్రాంత జిల్లాల్లో ఉంటారు.

బిపర్‌జోయ్ పంజా రాజస్తాన్‌పై

- తుపాను ధాటికి రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షపాతం
- గుజరాత్ కచ్‌లో సాధారణ పరిస్థితులు



మండ్విలోని ఆస్పత్రిలో తుపాను బాధితులను పరామర్శిస్తున్న అమిత్ షా, సీఎం పటేల్

జైపూర్/భుజ్: గుజరాత్ తీరప్రాంత జిల్లాలను అతలాకుతలం చేసిన బిపర్‌జోయ్ తుపాను పక్కనే ఉన్న రాజస్తాన్‌పై ప్రతాపం చూపుతోంది. తుపాను దెబ్బకు గుజరాత్‌ను ఆనుకుని ఉన్న రాజస్తాన్ జిల్లాల్లో కుండపోతగా వర్షం కురుస్తోంది. మౌంట్ అబూలో 210 మిల్లీమీటర్లు, సెద్వాలో 136 మిల్లీమీటర్లు.. ఇలా తదితర ప్రాంతాల్లో తెరిపినివ్వకుండా వర్షం పడుతోంది. ఎడతెగని వర్షాలు పడతాయంటూ వాతావరణ శాఖ బార్మెర్, జలోర్, సిరోహి జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించింది. పాలీ, జోధ్‌పూర్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. త్వరలోనే రాష్ట్రంలో తుపాను మరింత బలహీనపడుతుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. అయితే సోమవారం దాకా వర్షాలు ఆగవని వారు వెల్లడించారు. ఓవైపు వర్షాలు పడుతున్నా మరోవైపు రాష్ట్రంలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ధోల్పూర్ ప్రాంతంలో 41.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. తుపాను కారణంగా నార్త్ వెస్టర్న్ రైల్వే జోన్‌లో రైళ్ల రాకపోకలకు ఇబ్బంది తలెత్తింది.

జఖౌలో షా పర్యటన, పరామర్శ..

సొంత రాష్ట్రం గుజరాత్‌లో తుపానుతో దెబ్బతిన్న ప్రాంతాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించారు. ఏరియల్ సర్వే చేశారు. సహాయక కార్యక్రమాలు జరిగిన ప్రాంతాల్లో పనుల్లో నిమగ్నమైన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను అభినందించారు. జఖౌ, మండ్వీలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బాధితులను పరామర్శించారు. భుజ్‌లో సమీక్షా సమావేశంలో పాల్గొని తాజా పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. తుపాను బీభత్సం నుంచి నెమ్మదిగా గుజరాత్‌లోని కచ్ జిల్లా పట్టణాలు, గ్రామాలు కోలుకుంటున్నాయి. వరద నీరు నివాసాలు, రహదారులను వదలడంతో వ్యాపారాలు, దుకాణాలు తెరుచుకున్నాయి. గురువారం సాయంత్రం జఖౌ పోర్టులో తీరాన్ని తాకిన తుపాను భీకర రూపం దాల్చి కుండపోత వర్షాలతో ముంచెత్తడం తెల్సిందే. త్వరలో అది వాయుగుండం మారి బలహీనమవనుందని అధికారుల తెలిపారు. శనివారం సైతం బనస్కాంతా జిల్లా, పటాన్ ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. పటాన్, మెహసానా, కచ్ జిల్లాల్లోని కొన్ని చోట్ల ఆదివారం సైతం భారీ వర్షాల ముప్పు పొంచి ఉందని వెల్లడించారు. గాంధీనగర్, అహ్మదాబాద్, సురేంద్రనగర్, మోర్బీ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉండొచ్చు.

సగం రాష్ట్రాలకు వడగాల్పుల వెతలు

- తెలుగు రాష్ట్రాలు సహా మరికొన్ని చోట్లా ఇదే పరిస్థితి
- హెచ్చరించిన భారత వాతావరణ సంస్థ



న్యూఢిల్లీ: సూర్య ప్రతాపానికి దాదాపు సగం భారతదేశ రాష్ట్రాలు చెమటతో తడిసి ముద్దవుతున్నాయి. భానుడి భగభగలతో మొదలైన వడగాల్పులు మరో 3–4 రోజులు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ వేడి వేడి వార్తను పట్టుకొచ్చింది. మండే ఎండలను భరిస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలుగు రాష్ట్రాలూ ఉన్నాయి. రుతుపవనాలు తలుపుతట్టినా వడగాల్పులు మాత్రం వదిలిపోవట్లేవు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలుసహా విదర్భ ప్రాంతాల్లో తీవ్రస్థాయి నుంచి అతి తీవ్రస్థాయిలో వడగాల్పుల పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే బిహార్‌లో రెడ్‌అలర్ట్‌ను ప్రకటించారు. శనివారం(జూన్ 17)దాకా జార్ఖండ్‌లో స్కూళ్లు తెరుచుకోనేలేదు. ఛత్తీస్‌గఢ్, గోవాల్లోనూ ఇదే పరిస్థితి. వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు, రాత్రిపూట ఉష్ణోగ్రతలపై వాతావరణ శాఖ శనివారం తెలిపిన వివరాల ప్రకారం..

- తెలంగాణ, రాయలసీమ, మధ్యప్రదేశ్ పశ్చిమ ప్రాంతం, తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఆదివారం(జూన్ 18న) కూడా వడగాల్పులను భరించాల్సిందే.
- ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలు, యానాం, మధ్యప్రదేశ్‌లోని తూర్పు ప్రాంతాలు, తూర్పు యూపీ, బిహార్‌లో మరో రెండు రోజులు ఎండలు మరింత మండుతాయి.
- ఒడిశా, విదర్భ ప్రాంతాల్లో మరో నాలుగు రోజులపాటు వడగాల్పులు కొనసాగుతాయి.
- పశ్చిమబెంగాల్‌లోని గంగా పరీవాహక ప్రాంతాలు, జార్ఖండ్‌లో మరో 3 రోజులు ఎండలు మరింత ముదురుతాయి.
- రాత్రిపూట సైతం ఉష్ణోగ్రతలు పైస్థాయిలోనే ఉండే అవకాశం ఉంది.
- విదర్భ, ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతాల్లో ఆదివారం ఈ పరిస్థితులు ఉంటాయి.
- మధ్యప్రదేశ్ తూర్పు ప్రాంతాలు, ఛత్తీస్‌గఢ్‌లలో రెండు రోజులు రాత్రి ఉష్ణోగ్రతలు ఎక్కువే ఉండనున్నాయి.
- మధ్య భారతం, తూర్పు భారతం, దక్షిణ భారతదేశంలో వచ్చే మూడు రోజులూ ఉష్ణోగ్రతల్లో మార్పేమీ ఉండదు.
- ఆ తర్వాత మాత్రం 2–4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత తగ్గొచ్చు.

బోస్ ఉంటే దేశ విభజన జరిగేది కాదు

నేతాజీ స్మారకోపన్యాసంలో ఎన్‌ఎస్‌జీ అజిత్ ధోవల్



న్యూఢిల్లీ: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవించి ఉంటే మనదేశం విడిపోయి ఉండేది కాదని జాతీయ భద్రతా సలహాదారు(ఎన్‌ఎస్‌జీ) అజిత్ ధోవల్ చెప్పారు. అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(అసోచామ్) శనివారం ఢిల్లీలో నిర్వహించిన మొదటి నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక ఉపన్యాసంలో ఆయన ప్రసంగించారు. 'బోస్ నాయకత్వ సామర్థ్యాలు అసాధారణమైనవి. ఆయన దేశాన్ని కుల, మత, జాతి విభజనలకు అతీతమైన ఒక వాస్తవంగా గుర్తించారు. ఐక్య భారతం కోసం ఆయన కలలుగన్నారు. ఆయన ప్రసిద్ధ నినాదం కదమ్ కదమ్ బఢాయే జా'అన్ని వర్గాల ప్రజలను కదిలించింది. ద్విజాతి సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చిన మహ్మద్ అలీ జిన్నా సైతం చంద్రబోస్ ఒక్కరినే నాయకుడిగా గుర్తిస్తానని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి బోస్ జీవించి ఉంటే భారతదేశ విభజన జరిగి ఉండేది కాదు'అని దోవల్ పేర్కొన్నారు. నేతాజీ తన జీవితంలోని వివిధ క్లిష్టమైన దశల్లో సాహసోపేతంగా వ్యవహరించారు. అప్పట్లో తిరుగులేని నేతగా ఉన్న గాంధీని సైతం నమ్మిన సిద్ధాంతం కోసం ఎదిరించిన ధైర్యం ఆయన సొంతం. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి మళ్లీ స్వాతంత్ర్య పోరాటం సాగించారు'అని ఎన్‌ఎస్‌జీ అప్పటి పరిణామాలను గుర్తుచేశారు. ప్రజల సామర్థ్యాలపై నేతాజీకి అపారమైన నమ్మకం ఉండేదన్నారు. దేశాభివృద్ధిపై ధోవల్ మాట్లాడుతూ.. 'మన దేశానికున్న అతిపెద్ద బలం మానవ వనరులు...చురుకైన నిబద్ధత కలిగిన శ్రామికశక్తి. క్లిష్టమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, మన శ్రామిక శక్తిని అంతర్జాతీయంగా పోటీ పడేలా నైపుణ్యాలను పెంపొందించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలి'అని అన్నారు.

బాలలపై తీవ్రవాదుల రాక్షసక్రీడ

- ఉగాండా ప్రైమరీ స్కూలుకు అర్ధరాత్రి నిప్పు
- 38 మంది విద్యార్థులు సహా 41 మంది ఊచకోత

కంపాలా: ఆఫ్రికా దేశం ఉగాండాలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. అర్ధరాత్రి స్కూలుకు నిప్పుపెట్టిన తీవ్రవాదులు, అందులోని కొందరు విద్యార్థులను సజీవ దహనం చేశారు. కొందరిని తుపాకీతో కాల్చి చంపేశారు. మరికొందరిని కత్తులతో నరికారు. ఈ ఘోర ఘటనలో 38 మంది విద్యార్థులు సహా ఒక గార్డు, ఇద్దరు స్థానికులు కలిపి మొత్తం 41 మంది ప్రాణాలు కోల్పోయారు. కొన్ని మృతదేహాలు గుర్తు పట్టేందుకు కూడా వీలుకానంతగా కాలిపోయాయి. క్షతగాత్రులైన మరో 8 మంది స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాంగోతో సరిహద్దుల్లో మారుమూల కసేస్ జిల్లాలోని ప్రైవేట్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.మొత్తం అయిదుగురు ముష్కరులు ఈ ఘటనలో పాల్గొన్నట్లు భావిస్తున్నారు. దోచుకున్న ఆహార పదార్థాలను మోసుకెళ్లేందుకు మరో ఆరుగురు విద్యార్థులను బలవంతంగా వెంట తీసుకెళ్లారు. అక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కాంగోలోని విరుంగా నేషనల్ పార్క్ ఏరియా వైపుగా వెళ్లినట్లు సమాచారం అందడంతో ఉగాండా బలగాలు వేట ప్రారంభించాయి. ఇస్లామిక్ స్టేట్ గ్రూప్‌తో సంబంధాలున్న అలైడ్ డెమొక్రాటిక్ ఫోర్స్(ఏడీఎఫ్) అనే తీవ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది.

మన సంస్కృతితో యువత బంధం బలీయం: ప్రధాని

న్యూఢిల్లీ: మన దేశ అద్భుతమైన వారసత్వాన్ని పునరుజ్జీవింపజేయడం, గౌరవించడం కోసం కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా చేపట్టిన అనేక చర్యలు చేపట్టిందని ప్రధాని మోదీ తెలిపారు. ఘనమైన మన సాంస్కృతిక వారసత్వ సంపద మనకు గర్వకారణమన్నారు. తమ ప్రభుత్వం సాగించిన ప్రయత్నాల ఫలితంగానే మన యువతకు సంస్కృతితో బంధం బలపడిందని అన్నారు. శనివారం ఆయన ట్విట్టర్‌లో '9ఇయర్స్ ఆఫ్ ప్రిజర్వింగ్ కల్చర్'పేరుతో హాష్‌ట్యాగ్ చేశారు. మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ దేశవ్యాప్తంగా చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఆయన పలు ట్వీట్లు చేశారు. దేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో ప్రభుత్వం సాధించిన విజయాలను ఆయన ప్రస్తావించారు.

సూడాన్‌లో వైమానిక దాడి.. 17 మంది మృతి

కైరో: సూడాన్ రాజధాని ఖార్టూమ్‌పై శనివారం జరిగిన వైమానిక దాడిలో అయిదుగురు చిన్నారులు సహా 17 మంది చనిపోయారు. ఆర్మీకి, శక్తివంతమైన పారామిలటరీ విభాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్(ఆర్ఎస్ఎఫ్)కు మధ్య ఏప్రిల్ నుంచి ఆధిపత్య పోరు కొనసాగుతున్న విషయం తెలిసిందే. మిలటరీ విమానాలు ఆర్ఎస్ఎఫ్‌పై దాడులు జరుపుతుండగా, ఆర్ఎస్ఎఫ్ బలగాలు డ్రోన్లతో సైన్యంపై దాడులకు దిగుతోంది. ఖార్టూమ్‌లోని యోర్మౌక్ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో తాజా దాడికి ఎవరు కారణమనే విషయం స్పష్టం కాలేదు. ఈ దాడిలో మరో 11 మంది వరకు గాయపడినట్లు మానవతా సాయం అందిస్తున్న ఒక సంస్థ అంటోంది. మిలటరీయే అక్కడ దాడి చేసిందని, తాము ఒక మిగ్ యుద్ధ విమానాన్ని కూల్చివేశామని ఆర్ఎస్ఎఫ్ అంటోంది. ఆర్మీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అరబ్ మిలీషియాకు చెందిన జన్‌జవీద్ సంస్థ ఆర్ఎస్ఎఫ్‌తో కలిసి పోరాడుతోందని సమాచారం. జన్‌జవీద్‌ను విమర్శించినందుకే ఇటీవల పశ్చిమ దర్ఫూర్ గవర్నర్ ఖమిస్ అబ్దల్లా అబకర్‌ను చంపేశారని విమర్శలు వస్తున్నాయి.

సుపరిపాలనకు సమష్టిగా కృషిచేయండి

- అప్పుడే విజయపథంలో భారత్ సమున్నత శిఖరాలకు చేరుతుంది
- శాసనసభ్యులకు ప్రధాని మోదీ సందేశం



కార్యక్రమంలో వెంకయ్య, బృందాకారత్, మీరాకుమార్ తదితరులు

ముంబై: సుపరిపాలనకు శాసనసభ్యులు సమష్టిగా కృషిచేయాలని ప్రధాని మోదీ ఉద్బోధించారు. ముంబైలో మూడ్రోజులుగా జరుగుతున్న జాతీయ శాసనసభ్యుల సదస్సుకు ప్రధాని మోదీ శనివారం ఒక సందేశం పంపించారు. అందులో మోదీ ఏమన్నారంటే.. ' సుపరిపాలన, విజయవంతమైన శాసనాల పరిశీలన, అభివృద్ధి నమూనాలు వంటి ప్రజాస్వామ్య విధానాల రూపకల్పన, వాటి పటిష్టత కోసం భిన్న పార్టీల ప్రతినిధులైన శాసనసభ్యులు ఇలా ఒక్క చోటుకు చేరడం నిజంగా విశేషమైన పరిణామం. దేశం అమృతకాలంలో పయనిస్తున్న ఈ తరుణంలో విధాననిర్ణేతలంతా సమష్టిగా చేసే కృషి.. దేశం అభివృద్ధి పథంలో సమున్నత శిఖరాలకు చేరుస్తుందన్న దృఢ విశ్వాసం నాలో ఇనుమడిస్తోంది. క్షేత్ర స్థాయి నుంచే నిరంతరాయంగా అభివృద్ధిని కాంక్షిస్తూ చేసే కృషి చివరకు 'వైభవోపేత, అభివృద్ధి చెందిన భారత్' అనే స్వప్నాన్ని నిజం చేస్తుంది' అని అన్నారు. ' ప్రజలతో మమేకమవడంలో, వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకం. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన శాసనసభ్యులు ఒకరినొకరు తెల్సుకుని ఆయా నియోజకవర్గాల్లో వారి సమర్థ పనితీరును అర్థం చేసుకునేందుకు జాతీయ శాసనసభ్యుల సదస్సు చక్కని వేదిక. పనితీరును బేరీజువేసుకుని మెరుగైన అభివృద్ధి నమూనాలతో శాసనసభ్యులు మరింతగా దూసుకుపోగలరనే నమ్మకం నాలో ఎక్కువైంది' అని మోదీ వ్యాఖ్యానించారు. ఐఎంఐ–స్కూల్ ఆఫ్ గవర్నెన్స్ ఈ సదస్సును ఏర్పాటుచేసింది. శనివారంతో ముగిసిన ఈ మూడ్రోజుల సదస్సులో దేశవ్యాప్తంగా మొత్తంగా 1,500 మందికిపైగా శాసనసభ్యులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థ చట్టాలు చేయలేదు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

చట్టాల రూపకల్పనలో అత్యున్నతమైన, తుది నిర్ణయాధికారం శాసనవ్యవస్థదేనని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. శనివారం ముంబైలో జాతీయ శాసనసభ్యుల సదస్సులో ఆయన ప్రసంగించారు.' చట్టాలు చేయడంలో శాసనవ్యవస్థ పాత్ర సర్వోన్నతం. ఈ ప్రక్రియలో న్యాయవ్యవస్థకు ఎలాంటి పాత్ర లేదు. కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థల పాత్రలను రాజ్యాంగం సుస్పష్టంగా నిర్వచించింది. ఏదైనా అంశంలో తామే సర్వోన్నతులమని భావించి పరిధులను దాటడానికి ఈ వ్యవస్థలు ప్రయత్నించకూడదు. శాసనాలను చేసే బాధ్యత రాజ్యాంగం కేవలం శాసనవ్యవస్థలకే అప్పజెప్పింది. రాజ్యాంగానికి బద్ధమై ఆయా చట్టాలు ఉన్నాయో లేదో అని తేల్చే సమీక్షాధికారం మాత్రం న్యాయవ్యవస్థకే ఉంది. కోర్టులు చట్టాన్ని రూపొందించలేవు. ఈ విషయాన్ని అవి మననం చేసుకుంటే చాలు' అని వెంకయ్య వ్యాఖ్యానించారు.

మావోయిస్టులకు చెందిన రూ.10 లక్షలు స్వాధీనం

బీజాపూర్: నిషేధిత మావోయిస్టు పార్టీ నేతలకు చెందినట్లుగా భావిస్తున్న రూ.10 లక్షల విలువైన రూ.2 వేల నోట్లను పోలీసులు పట్టుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో చోటుచేసుకుంది. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్నార్ గ్రామానికి చెందిన దినేశ్ తాటి(23) శుక్రవారం స్థానిక ట్రాక్టర్ షోరూంకు వచ్చాడు. పోలీసులు అతడిని అనుమానంతో ప్రశ్నించగా గంగలూర్ ఏరియా కమిటీ మావోయిస్టులు ఆ నోట్లను మార్చాలంటూ తనకు ఇచ్చారని వెల్లడించాడు. రూ.2 వేల నోట్లతో ట్రాక్టర్ కొనేందుకు వచ్చానన్నాడు. ఇటీవల రూ.2 వేల నోట్లను చలామణీ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన ఆర్‌బీఐ.. సెప్టెంబర్ 30ని ఆఖరు తేదీగా నిర్ణయించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఛత్తీస్‌గఢ్ పోలీసులు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గట్టి నిఘా ఉంచారు. మే 25న మావోయిస్టు కమాండర్ ఇచ్చిన రూ.6 లక్షల విలువైన 2 వేల నోట్లను పట్టుకుని, బీజాపూర్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ నెల 10న దంతెవాడ జిల్లాలోనూ రూ.1 లక్ష విలువైన రెండు వేల నోట్లను పట్టుకుని, ముగ్గురు మావోయిస్టు సానుభూతి పరులను అదుపులోకి తీసుకున్నారు.

సాక్షి
హైదరాబాద్
ఆదివారం : 18 : జూన్ : 2023

ఎయిర్‌పోర్టులో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ భవనంలోని అంతర్భాగంలో శనివారం ఉదయం స్వల్పంగా మంటలంటుకున్నాయి. ఇవి అలయన్స్ కార్యాలయం వరకు వ్యాపిస్తున్న క్రమంలో.. ప్రమాదాన్ని సూచిస్తూ అలారం మోగడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

ఓయూలో 20న జరిగే పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో ఈ నెల 20న జరగనున్న వివిధ కోర్సుల పరీక్షలను వాయిదా వేసినట్లు కంట్రోలర్ ప్రొ.రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని అధికారికంగా నిర్వహించే వివిధ కార్యక్రమాల దృష్ట్యా పరీక్షలను వాయిదా వేశామని, తిరిగి నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు.

ఉష్ణోగ్రత

గరిష్ఠం	కనిష్ఠం
39.0°	27.0°

న్యూస్‌రీల్

ఐసీఐసీఐ బ్యాంకుకు రూ.7 కోట్ల టోకరా

హిమాయత్‌నగర్: పలు కంపెనీల యజమానులుగా చెబుతూ క్రెడిట్ కార్డులు, రుణాలు పొంది ఐసీఐసీఐ బ్యాంకును మోసగించారు కొందరు. దాదాపు రూ. 7 కోట్ల మేర తమ బ్యాంకును చీట్ చేశారంటూ ఐసీఐసీఐ రీజినల్ హెడ్ అబ్దుల్ ఖుదుస్ సెంట్రల్ క్రైం (సీసీఎస్)లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లీఫ్ టెక్నాలజీ పేరుతో నాగరాజు, యూఎస్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్ పేరుతో ఉపేందర్, స్పేస్ ఇంటీరియర్స్ పేరుతో చాంద్ పాషా, డెకార్ ఇండియా సొల్యూషన్స్ పేరుతో వెంకటరమణ చౌదరి, ఎంఎస్ ఎంటర్ ప్రైజెస్ పేరుతో మల్లికార్జున్‌రెడ్డి, ఏడీపీఎస్ సర్వీసెస్ పేరుతో భరత్‌కుమార్‌లు ఈ మోసానికి పాల్పడ్డారు. వీరంతా కూడా ఆయా కంపెనీలకు ప్రొప్రైటర్లుగా ఉంటూ శాలరీలను సైతం స్వీకరిస్తున్నట్లు ఐసీఐసీఐ బ్యాంకుకు కొన్ని డాక్యుమెంట్స్‌ను సబ్‌మిట్ చేయడంతో ప్రీ అప్రూవల్ కింద రుణాలు, క్రెడిట్ కార్డులను ఇచ్చారు. ఇటీవల ఆయా అడ్రస్‌లకు బ్యాంకు అధికారులు వెళ్లగా కొన్ని కంపెనీలు మూసివేసినట్లుగా, మరికొన్ని కంపెనీలకు చెందిన యజమానులకు జీతాలు క్రెడిట్ కాలేదనే విషయాన్ని గుర్తించారు. బ్యాంకును చీట్ చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అబ్దుల్ ఖుదుస్ ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎల్లమ్మ రథోత్సవం నుంచి మిల్లెట్స్ లడ్డూ విక్రయాలు



అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి వచ్చే భక్తులను 7 క్యూలైన్ల ద్వారా లోపలికి అనుమతిస్తారని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.అన్నపూర్ణ తెలిపారు. కల్యాణం మరుసటి రోజు జరిగే రథోత్సవం నుంచి మిల్లెట్స్ లడ్డూ విక్రయాలను ప్రారంభిస్తామన్నారు. అరికలు, కొర్రలు, అండుకొర్రలు, సామలు, ఊదలు ఉపయోగించి తయారు చేసే 80 గ్రాముల లడ్డూను తయారు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 7 క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

ఉప్పల్ భగాయత్ ప్లాట్ యజమానుల ఆవేదన

సాక్షి, సిటీబ్యూరో: ప్లాట్‌ల వేలంలో రూ.వందల కోట్లను ఆర్జిస్తున్న హెచ్ఎండీఏ కనీస సదుపాయాలను మాత్రం విస్మరిస్తోందని ఉప్పల్ భగాయత్ ప్లాట్ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీళ్లు, వీధి లైట్లు వంటి సదుపాయాలను అభివృద్ధి చేయకుండానే మరోసారి మూడో దశ ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు హెచ్ఎండీఏ చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. శనివారం ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు, ప్లాట్‌లు కొనుగోలు చేసిన యజమానులు, అపార్ట్‌మెంట్‌లలో నివాసం ఉంటున్న స్థానికులు పాల్గొని హెచ్ఎండీఏ తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం సుమారు 600కు పైగా కుటుంబాలు ఉప్పల్ భగాయత్‌లో నివాసముంటున్నాయని, రెండు దశలుగా టెండర్లను నిర్వహించి ప్లాట్‌లను విక్రయించినప్పటికీ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. మరోసారి జూన్ 30వ తేదీన హెచ్ఎండీఏ మూడో దశ టెండర్‌లకు సన్నద్ధమవుతోందని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వీధిదీపాలు లేకపోవడంతో రాత్రిపూట బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎక్కడికక్కడ గుంతల రోడ్ల వలన వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని చెప్పారు. కమ్యూనిటీ హాల్, పార్కులు, శ్మశానం వంటివి ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. కార్యక్రమంలో దుబ్బ నరసింహారెడ్డి, మేకల శివారెడ్డి, సల్లా వీరారెడ్డి, గోనె అర్జున్ రెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి, సందీప్ సింగ్, మేకల వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కాదు.. సర్కారు బడే!

మన బస్తీ- మన బడి పథకం కింద బంజారాహిల్స్ ఎన్బీటీ నగర్‌తో పాటు ఫిలింనగర్ ఎమ్మార్సీ కాలనీ పాఠశాలలు ఎంపికయ్యాయి. ప్రతి తరగతి గదిలో కార్పొరేట్ స్కూళ్లకు తలదన్నేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రంగు రంగుల బెంచీలు, అత్యాధునిక వసతులు కల్పించడంతో.. పిల్లలు సర్కారు బడి బాట పడుతున్నారు. ఎన్బీటీ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఇలా నిండుగా కనిపిస్తోంది.

– బంజారాహిల్స్



ఆకాశమంత ఆనందం





గగనతలంలో యుద్ధ విమానాల విన్యాసాలు







గగనతలంలో విహంగ విన్యాసాలు అలరించాయి. వైమానిక దళ సంపత్తికి అద్దం పట్టాయి. అంతకుముందు పాసింగ్ అవుట్ పరేడ్ ఆకట్టుకుంది. 119 ఫ్లయింగ్ ఎయిర్ ట్రైనీలు, 75 మంది గ్రౌండ్ డ్యూటీ ట్రైనీ కేడెట్లు, నేవీ, కోస్ట్‌గార్డ్‌కు చెందిన ఎనిమిది మంది అధికారులు, వియత్నాంకు చెందిన ఇద్దరు అధికారులు పరేడ్‌లో పాల్గొన్నారు. నగర శివారులోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శనివారం నిర్వహించిన 'కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న కేడెట్లు తమ కుటుంబ సభ్యులతో సంతోషాన్ని పంచుకున్నారు.

విశ్వనగరికి జలసిరి

- భవిష్యత్ అవసరాలకు సుంకిశాల ప్రాజెక్టు
- వంద శాతం మురుగు శుద్ధికి 31 ఎస్టీపీలు
- దశాబ్ది ఉత్సవాల్లో జలమండలి మంచినీళ్ల పండగ



సాక్షి, సిటీబ్యూరో: విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్.. సమృద్ధి జలసిరిగా తయారైంది. కోటి మందికి పైగా జనాభా కలిగిన మహా నగరంలో జలమండలి తాగునీటి సరఫరాతో పాటు మురుగు నీటి నిర్వహణను నిర్విఘ్నంగా నిర్వర్తిస్తోంది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నగరం నలుమూలలా రిజర్వాయర్లను ఏర్పాటు చేసి.. మంచి నీటి శుద్ధి కేంద్రాలను నిర్మించి జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ రింగు రోడ్డు పరిధి వరకు తాగునీటిని సరఫరా చేస్తోంది. రాబోయే 50 ఏళ్ల వరకు తాగునీటి సరఫరాకు భరోసా కల్పిస్తూ.. 100శాతం మురుగు శుద్ధి దిశగా అడుగులు వేస్తోంది. తాగునీటి సరఫరాకు భవిష్యత్తులో ఎలాంటి ఢోకా లేకుండా సుంకిశాల ప్రాజెక్టు, మరోవైపు వంద శాతం మురుగు శుద్ధి కోసం అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో నూతనంగా 31 మురుగు శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ), ఎఫ్ఎస్టీపీలను ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తోంది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంచినీళ్ల పండగకు సిద్ధమైంది.

గత తొమ్మిదేళ్లలో ఇలా

- నగర వాసులకు నెలకు 20 వేల లీటర్ల వరకు ఉచితంగా తాగునీటిని సరఫరా పథకం అమల్లోకి వచ్చింది. 97 శాతం మంది గృహ వినియోగదారులు ఈ పథకం వల్ల లబ్ధి పొందుతున్నారు. మహా నగరంలో రోజూ ఉత్పన్నమయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేయడానికి రూ.3866 కోట్ల వ్యయంతో 1259.5 ఎంఎల్డీల సామర్థ్యం గల కొత్తగా 31 మురుగు నీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ) 3 ప్యాకేజీల్లో నిర్మిస్తున్నారు.
- హడ్కో ప్రాజెక్టులో భాగంగా తాగునీటి సమస్య తీర్చేందుకు రూ.1900 కోట్ల వ్యయంతో మొత్తం 56 కొత్త రిజర్వాయర్లు, 1900 కిలో మీటర్ల పైపు లైన్ నెట్ వర్క్ నిర్మించడంతో మొత్తం 40 లక్షల మందికి ప్రయోజనం చేకురుతోంది.
- రింగ్ మెయిన్ ప్రాజెక్టు (వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు)లో భాగంగా గోదావరి, కృష్ణా వాటర్ ఇంటర్ కనెక్షన్ కోసం 158 కిలో మీటర్ల పొడవైన 3000 ఎంఎం డయా పైపులైన్ పనులు పూర్తి చేశారు.
- హైదరాబాద్ నగర చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఓఆర్ఆర్ ఫేజు – 1 ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. రూ. 613 కోట్లతో 1571 కిలో మీటర్ల మేర పైపు లైన్ నెట్ వర్క్ వేయడంతో పాటు కొత్తగా 164 రిజర్వాయర్లు నిర్మించారు. దీనివల్ల 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీల పరిధిలోని 190 గ్రామాలు, గేటెడ్ కమ్యూనిటీలకు లబ్ధి చేకూరింది.
- నగరానికి నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులో ఉండేందుకు కేశవాపురం దగ్గర రూ.4777 కోట్ల వ్యయంతో 5 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నారు
- హైదరాబాద్ నగర చుట్టు పక్కల ప్రాంతాలకు తాగునీరు అందించే ఓఆర్ఆర్ ఫేజ్ – 2 ప్రాజెక్టు కింద 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీలు, 17 గ్రామ పంచాయతీలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల రూ.587 కోట్ల వ్యయంతో కొత్తగా 2864 కిలో మీటర్ల మేర పైపులైన్ వేస్తున్నారు.

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం..

- మహా నగరంలో పారిశుద్ధ్య విధానం పూర్తిగా మాన్యువల్ నుంచి యాంత్రికానికి మారింది. ఇందుకు 212 సివర్ జెట్టింగ్ యంత్రాలను వినియోగిస్తోంది. కృష్ణా తాగునీటి సరఫరా ప్రాజెక్టు ఫేజ్-3, గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టు ఫేజ్ – 1 చేపట్టడంతో 175 ఎంజీడీల నీటి సరఫరా అదనంగా పెరిగింది.
- హుస్సేన్ సాగర్ పరిరక్షణ చర్యల్లో భాగంగా కూకట్‌పల్లి నుంచి వచ్చే మురుగు నీటిని సాగర్‌లో కలవకుండా వేరే ప్రాంతానికి మళ్లించింది. మ్యాన్‌హోళ్లలో మానవ సహిత పారిశుద్ధ్య పనులను నిషేధించింది. ఉచిత వాటర్ ట్యాంకర్ల కోసం ఆటోమేటిక్ వెహికిల్ ట్రాకింగ్ వ్యవస్థ ప్రవేశ పెట్టి అమలు చేస్తోంది.



పోలీసుల అదుపులో నిందితులు



కానిస్టేబుల్‌తో బాలుడు

బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం

- మల్కాజిగిరిలో అపహరణకు గురైన హర్షవర్ధన్
- చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్ రఘుపతి
- హైదరాబాద్ పోలీసులకు బాలుడు, నిందితుల అప్పగింత

కొడకండ్ల/పాలకుర్తి టౌన్/ మౌలాలి : మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో కిడ్నాప్‌నకు గురైన బాలుడు సురక్షితంగా తల్లిదండ్రుల వద్ద చేరాడు. వరంగల్ సీపీ ఏవీ.రంగనాథ్ ఆదేశాల మేరకు పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ ఇచ్చిన సమాచారంతో కొడకండ్ల కానిస్టేబుల్ సాదుల రఘుపతి చాకచక్యంగా వ్యవహరించి బాలుడిని రామన్న గూడెం వద్ద కిడ్నాపర్ల చెర నుంచి కాపాడాడు. బాలుడు, పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు జిల్లా కందుకూరు గ్రామానికి చెందిన రూపినేని శ్రీనివాస్, భారతి కుంటుంబం హైదరాబాద్ ఆనంద్‌బాగ్ ప్రాంతం సప్తగిరి కాలనీలో నివాసముంటోంది. వారి కుమారుడు హర్షవర్ధన్ (13) సికింద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. మూడు రోజుల క్రితం హర్షవర్ధన్ ఇంటి ఎదుట ఫుట్‌బాల్ ఆడుతుండగా గౌతం అనే వ్యక్తి బాల్ కొందామని పక్కనే ఉన్న కారు వద్దకు తీసుకెళ్లాడు. కారులో ఉన్నది తెలిసిన వారే అని చెప్పి అందులో ఎక్కించి.. శివన్న వద్దకు తీసుకెళ్తారని చెప్పి వెళ్లిపోయాడు. ఆడుకోవడానికి వెళ్లిన కుమారుడు కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే హైదరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు అప్రమత్తమై దర్యాప్తు ముమ్మరం చేశారు. కిడ్నాపర్లు బాలుడిని తీసుకొని జనగామ జిల్లా పాలకుర్తి ప్రాంతానికి వెళ్తున్నట్లు గుర్తించి వరంగల్ కమిషనరేట్ పోలీసులకు సమాచారం ఇవ్వగా.. సీపీ ఏవీ.రంగనాథ్ పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్‌ను అప్రమత్తం చేశారు. పాలకుర్తి నుంచి గిర్నితండా వైపు కిడ్నాపర్లు కారులో వెళ్తున్నారనే పక్కా సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టాలని సీఐ ఆదేశించారు. ఈ మేరకు కొడకండ్ల కానిస్టేబుల్ సాదుల రఘుపతి శనివారం రామన్నగూడెం గ్రామం చేరుకుని వాహనాలు తనిఖీ చేస్తుండగా.. కిడ్నాపర్ల కారును గుర్తించాడు. గ్రామస్తుల సహకారంతో కిడ్నాపర్ల చెర నుంచి హర్షవర్ధన్‌ను కాపాడి నిందితులను అదుపులోకి తీసుకున్నాడు. బాలుడితోపాటు కిడ్నాపర్లను పాలకుర్తికి తరలించి హైదరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులకు అప్పగించారు. బాలుడిని సురక్షితంగా రక్షించిన పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, కొడకండ్ల కానిస్టేబుల్ సాదుల రఘుపతిని సీపీ రంగనాథ్ అభినందించారు.

నిందితులది ధనసరి గ్రామం

హర్షవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన నిందితులను పోలీసులు గుర్తించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ధనసరి గ్రామానికి చెందిన పసుక మహిపాల్, కట్కూరి దిలీప్‌లను హైదరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు తీసుకువెళ్లారు. 'గౌతం అన్న బాల్ కొనుక్కొచ్చుకుందామని చెప్పి తీసుకెళ్లి కారులో కూర్చుండ బెట్టిండు.. కారులో ఉన్నవారు తెలిసిన వారే.. శివన్న దగ్గరికి తీసుకుపోతారు' అని చెప్పినట్లు బాలుడు హర్షవర్ధన్ చెప్పాడు. గౌతం, శివన్న బాలుడికి పరిచయం ఉన్న వారే కావొచ్చని భావిస్తున్నారు. వారి పూర్తి వివరాలు తెలియరాలేదు.

రూ.2 కోట్లు డిమాండ్.

శనివారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ ధారావత్ జానకి, ఎస్‌వోటీ డీసీపీ గిరిధర్ మాట్లాడుతూ.. బాలుడు హర్షవర్ధన్ కిడ్నాప్ కేసును పోలీసులు 8 బృందాలుగా ఏర్పడి ఛేదించారని చెప్పారు. బాలుడి తల్లిదండ్రులతో రవి అనే కిడ్నాపర్ డిజిటల్ ఫోన్‌లో టచ్‌లో ఉన్నాడు. దీని ఆధారంగా పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్, సీసీ కెమెరాలను కీలకం చేసుకొని బాలుడిని పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించినట్లు చెప్పారు. కిడ్నాపర్లు రవి, శివ, మహిపాల్, దిలీప్‌లు రూ.2 కోట్లు డిమాండ్ చేశారు. పాలకుర్తి పరిధిలో వీరిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. రవి, శివలు నెలరోజులుగా కిడ్నాప్ ప్లాన్ చేశారు. ఈ కేసులో ఓ మైనర్ బాలుడి హస్తం కూడా ఉందని తెలిపారు.

అగ్నివీరులొచ్చేశారు..



అగ్ని వీరుల కుటుంబ సభ్యులతో అజిత్ అశోక్ దేశ్‌పాండే

- తొలి బ్యాచ్ అభ్యర్థుల శిక్షణ పూర్తి
- ఘనంగా పాసింగ్ అవుట్ పరేడ్


కంటోన్మెంట్: భారత మిలిటరీ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకంలో తొలి బ్యాచ్‌కు చెందిన 116 మంది సికింద్రాబాద్‌లోని 1ఈఎంఈ సెంటర్‌లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ మేరకు శనివారం ఏటీసీ సెంటర్ బసంత్ సింగ్ పరేడ్ గ్రౌండ్‌లో అగ్నివీరుల మొదటి బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. అగ్ని వీరులకు సెంట్రల్ కమాండెంట్ అజిత్ అశోక్ దేశ్ పాండే బ్యాడ్జిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం, అంతరిక్ష గ్రహాలపై తొలిసారి కాలుమోపిన వారి మాదిరిగానే, తొలి బ్యాచ్ అగ్నివీరులకు గుర్తింపు లభిస్తుందన్నారు. అగ్నివీరులు అంకితభావంతో పనిచేసి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని సూచించారు. దేశ రక్షణ నిమిత్తం తమ బిడ్డలను అగ్ని వీరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో గొప్పదని కొనియాడారు. తమ బిడ్డలు ఆర్మీలో చేరి దేశ రక్షణకు సేవలు అందించడం తమకెంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశం అందరికీ రాదని, దేశ సేవ కోసం పాటుపడాల్సిన బాధ్యతను ఎల్లవేళలా గుర్తుంచుకుంటూ అంకితభావంతో పనిచేసే విధంగా వారిలో ప్రోత్సాహాన్ని నింపినట్లు తెలిపారు. 1 ఈఎంఈ సెంటర్‌లో అగ్నివీరులకు మిలిటరీ ప్రాథమిక శిక్షణ ఈ ఏడాది జనవరి 1 నుంచి ప్రారంభమై మార్చి 10 నాటికి పూర్తయింది. అనంతరం కార్ప్స్ ఆఫ్ ఈఎంఈ, 1 ఈఎంఈ సెంటర్‌లలోని టెక్నికల్ ట్రెయినింగ్ విభాగాల్లో అడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ కొనసాగింది. అగ్నివీరులకు 14 వారాల అడ్వాన్స్‌డ్ శిక్షణ శనివారంతో ముగిసింది. జాతీయ పతాకాన్ని చేతబూని, మత గ్రంథాలు, రెజిమెంటల్ ఫ్లాగ్‌ల సమక్షంలో అగ్నివీరులు ప్రమాణం చేశాక, వీరిని గౌరవంగా సైనిక దళంలోకి స్వాగతించారు. కార్యక్రమానికి హాజరైన అగ్నివీరులు తల్లిదండ్రులను గౌరవ పతక్స్‌తో గౌరవించారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీ చోరీ

2 డైమండ్ నెక్లెస్‌లు, 2 ఉంగరాలు, రూ.50 వేల నగదు చోరీ

సికింద్రాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో విలువైన ఆభరణాలు, వస్తువులకు పూర్తిగా భద్రత లేకుండా పోతోంది. ఈ నెల 4న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఏసీ వెయిటింగ్ హాల్‌లో శివలలిత అనే మహిళకు చెందిన హ్యాండ్‌బ్యాగ్ చోరీకి గురైంది. 16 తులాల బంగారు ఆభరణాలు గల్లంతయ్యాయి. ఈ ఘటన మరువక ముందే శనివారం మరో ఘటన చోటుచేసుకుంది. ఏపీ మహిళా అధికారి ఎస్.స్రవంతికి చెందిన విలువైన ఆభరణాలు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చోరీకి గురయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి స్రవంతి నగర శివారులోని గుండ్లపోచంపల్లిలో శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో తిరుపతికి తిరిగి వెళ్లేందుకు శనివారం ఉదయం 5 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైకి వచ్చారు. రైలు 4వ నంబర్ ప్లాట్‌ఫాంకు వస్తుందన్న ప్రకటన వెలువడడంతో అక్కడికి వెళ్లేందుకు లిఫ్ట్ ఎక్కే క్రమంలో తన లగేజీలోని ఒక సూట్‌కేసు జిప్ తెరిచి ఉన్నట్లు స్రవంతి గుర్తించారు. సూట్‌కేసు మొత్తం తెరిచి చూడగా అందులోని బంగారు ఆభరణాలు కలిగిన మరో బ్యాగు కనిపించలేదు. తన సూట్‌కేసులోని రెండు డైమండ్ నెక్లెస్‌లు, రెండు వేలి ఉంగరాలు, రూ.50 వేల నగదు చోరీకి గురైనట్టు స్రవంతి సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన ఆభరణాలు రూ. 40 లక్షల విలువ చేస్తాయని పోలీసుల అంచనా. జీఆర్పీ పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

22న అమరవీరుల జ్యోతి ప్రారంభోత్సవం



మంత్రి తలసాని వెల్లడి

బంజారాహిల్స్: అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 22న నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్ నగర బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో హోంమంత్రి మహమూద్ అలీ, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా రెడ్డి, ఎమ్మెల్సీలు ఎం.ఎస్.ప్రభాకర్ రావు, ఎగ్గే మల్లేశం, బొగ్గారపు దయానంద్, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, వివేక్, సుభాష్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కార్పొరేషన్ చైర్మన్లు గజ్జెల నగేష్, రావుల శ్రీధర్ రెడ్డి, ప్రసన్న, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, దాసోజు శ్రవణ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల జ్యోతిని ఈ నెల 22న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగిస్తారని పేర్కొన్నారు.



AUTOMOTIVE

■ **Doctor Owner Mercedes Benz E Class, Black 2019 June Model Fancy Number 37000Km for Sale. Contact: 9849096488** [H-796800]



■ **One year 10th,inter,NIOS,TOSS, APOSS**, Degree&PG, Year Wise Nagarjuna, SV University guidelines for B.Tech, Detained,Failed Students.Cont: NICC KPHB Hyd. Ph: 9515390685, 8179882462 [H-788704]



■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భావ్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6949]

■ **Chance to Invest Plots Near** Growth Areas Farm Plots 827-3499/-, DTCP 5799/-, HMDA 11999/-, YTDA 16499/-Sqy. Only. Ph : 7013732055 [H-797648]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్ వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్ తో అతి తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [H-796797]

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft. రేటుతో (1600-1850) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్ వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో, తక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9014408211 [H-788610]

BUILDING MATERIAL

■ మీ భూమి/ప్లాట్ లోని లోతట్టు ప్రాంతమును మట్టితో చదును చేయదలచుకున్నారా? అయితే మమ్ములను సంప్రదించగలరు. ఫోన్ : 7660011002. [H-797698]

COMMERCIAL

■ **Banjara Hills, Road No. 10, Hyderabad Commercial Space For Lease G+2 (9000Sqft. Each Floor) @ Rs. 22 per Sft. Ph: 9700906998** [H-780907]

COMMERCIAL SPACE FOR SALE

■ **DSNR, Chaitanyapuri, Hanuman** Nagar 3rd Lane Near SBI Commercial Complex G+3, Building 373 Sq. Yds. 8132 Sft. Cont.: 9989096120 [H-781225]

FLAT FOR SALE

■ మేడ్చల్, హైదరాబాద్ నందు E/F, 2BHK విత్ ఉడ్‌వర్క్స్, 3 Flr. 1164Sft. (Incl కామన్ ఏరియా) 24 గం. వాటర్ కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో ఫ్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9390165354. [HA-793445]

■ **2BHK Flat for Sale In Sri Nagar Colony, Near Petrol Pump, 1397 Sft. 2nd Floor, North Facing, Contact: 9959631757, 9030009059** [H-780822]

■ **Begumpet, Opp. Hyderabad Public** School, Fully Furnished, Luzurious 3BHK (2,200 Sft) Flat for Sale with all amenities. Ph: 6281549208 [H-781507]

■ **HMDA Approved Gated Community** Apartments Flats @ Shamirpet, 2BHK Flats @ 24.99 Lakhs Only (Including All) Offer Upto 30th June. Ph:9951549549. [H-788707]

■ **Neredmet, Near Ramakrishna Puram MMTS Rly Stn. 2&3 BHK DLX Flats, Occupation 3 Months, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865.** [HA-93812]

■ **Duluxe 2/3 BHK Flats, HMDA Approved in Green Fort, Kuntloor Near Hayathnagar, Starting @ 45L. Ph: 8008003349, 9948224118** [HA-274]

■ **3&2 BHK Flats New Spacious** 3BHK (2200Sft) & 2BHK (1025Sft) Flats for Sale at Mohan Nagar, Kothapet, Ph: 9030223854, 9032441403. [HA-2774]

■ **Sec-bad Contonment Quiet, Peaceful, Pollution Free Location 3BHK Flats Nearing Completion, Gated Community, Club House, Swimmingpool, Call: 8247859501.** [H-780820]

■ **Kollur Villas 150-500 Sq. Yards & Flats 26 Floors Hi-Rise 2,3 & 4BHK, 1050 Sft. to 2625 Sft. Flats for Sale. Ph : 9160038422** [H-780908]

■ **Flat 3BHK 56 Lakhs (Fixed) 15 yrs** Old, Sri Lakshmi Residency, Tarnaka, E/F, 1320 Sft. UDS-35 Sq.yds, Near St. Anns School, Ph: 8978974761, 7386734669. [H-780911]

■ **2705 sft @5500 per sft 600000 amenities Independent floors five each floor one flat sundaram colony gated community Rukmini enclave Bolaram nearby Kompalli Suchitra and Karimnagar Road. Ph: 9949077488** [HA-93715]

■ **Dilsuknagar: E/F, 2 BHK (1050 sft)** flat, 2nd floor, wood work, Car parking, 13 years old, 24hr water, 100% Vastu, Loan, 48.5 Lakhs. Ph: 9618970984 [H-780913]

HOUSE FOR SALE

■ గాజులరామారంలో నోటరీ ల్యాండ్, 300 చ.గ. 6 రూంలు & 2 రూంలు, E/F మంజీర వాటర్ గల ఇండ్లు అమ్మకానికి కలవు. Pay ప్రాపర్టీ ట్యాక్స్. ఫోన్ : 9030078910 [H-793441]

■ నాగారం, రాంపల్లి, ఇండిపెండెంట్ హౌసెస్ & ల్యాండ్స్, 2BHK Flats, సేల్ & BB Nagar, HMDA ప్లాట్లు సేల్స్ & పర్చేస్. ఫోన్ : 9391603334 [H-781231]

■ చెంగిచెర్ల బస్ డిపో హిమగిరి కాలనీ లో న్యూ Indp. హౌస్, 184 Yds. G+1 E/F. 122 G+1 N/F & చౌదరిగూడలో 167 E, W/F రెడీ టు Occupy, లోన్ కలదు. ఫోన్ : 9246577319. [HA-93608]

■ వనస్థలిపురం FCI కాలనిలో నార్త్ / వెస్ట్ 270 గంజాలు, న్యూ డూప్లెక్స్ హౌస్, G+2, 4800Sft. అమ్మకానికి కలదు. సంప్ర: 9849688626 [HA-1686]

■ **Munaganoor, Hayath Nagar, 404 Sq.Yds** P.No. 63 & 64, Sy. No. 64 Indep. House 196Sq.Yds. P.No. 68, Plot For Sale. 100% Vaastu. Contact: 9010219658, 7901091081. [H-781230]

■ **House For Sale G+2 Penthouse 160Yards. Malkajgiri Near Police Station, Bodrai, Turkolabasti, Contact : 9491399160.** [H-780920]

■ **North East Corner Old House with 1,315 Sft. in 200 Sq.yds (30" X 60") for Sale @ Southend Park Colony, Mansoorabad, L.B. Nagar, Hyd. Rs. 1.85Cr. Ph: 9885908804.** [HA-93840]

■ **2BHK Flats & INDP Houses with** Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans. B.Bheem Reddy, Ph:8885060741, 9700974808. [HA-11221]

■ **133 Sqyds, E/F INDP House, G+1, Datta Sai Colony, Near ICOM Factory, Bandlaguda, Nagaram. Ph: 9912228481, 9912228489** [H-780912]

■ **600Sq.y. Commercial Bldg Sale** @Heart of Capital Amaravati Mangalagiri Nr. AIMS, Rly Junction, Data Center & Autonagar, Ph: 8125559060 [H-780910]

■ **Gandhinagar Triplex House 223S/Yds Fully Furnished Exct Interiors, Home theatre, Internal Lift. Ph: 7032239023.** [HA-93751]

LAND FOR SALE

■ మన్‌సాన్‌పల్లి క్రాస్ రోడ్డు & ఇండ్లకు ప్రక్కన 290చ॥గజాల ప్లాటు 67X39 సైజుతో రెండు వైపుల రోడ్లుతో అమ్మబడును DTCP అప్రూవల్ & R-1 జోన్ రేటు: 26లక్షలు. ఫోన్ : 9966521191 [H-788705]

■ మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-791505]

■ **For Sale 163 Acres Single-bit** Prime Land, Clear Title, Road-Facing, Close to Vijayawada - Nagpur Express way, Excellent Environment for Living, Business and Agriculture, High Iron Soil. Nawabpet (V), Chityala (M), Bhupalpally (D), Contact: 7675868777, 7207314277, info@amodagroup.com [HA-26811]

■ **2 Acres @ Padalapally(v), Thoopran** (M), Medak (Dist), Sy.no.185/అ1, Rs. 1.30Cr, P/Acre, Clear Title, Negotiable. Ph: 9177533961, 9440886371 [H-797643]

■ **Ibrahimpatnam, From Sagar Road 3** KM Karnamguda, Eliminedu Tata Airospace Road, 20 Gunts (1/2 Acre) N/F, 60 Feet Road, Ph: 9704175105, 9848456899. [H-781600]

LEASE

■ **Building for Rent: 16,000Sft. Ground Floor at Rs.** 60/- Sft.-PEB Structure 24' Ceiling height Building for Rent at 60' Main Road Madhapur/Kaitlapur Flyover Connecting Road IDL Rainbow Vistas. Ph: 9912899458 [H-14671]

PLOT FOR SALE

■ గజం కేవలం 2500/- మాత్రమే మీ పెట్టుబడి పదింతలు అయ్యే అద్భుత అవకాశం. సాగర్‌హైవే ఇబ్రహీంపట్నం వద్ద అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389 [HA-9965]

■ బాగ్ హయత్‌నగర్ లో 500 చ.గజాల స్థలము నాగోల్, కుంట్లూరు మెయిన్ రోడ్డుకు రెండవ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: 9014395012, 9000235577 [HA-11241]

■ 150చ.గ. ఇంటి స్థలం 4,25,000/-లకే, విజయవాడ హైవే, చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర ఏపూర్ విలేజ్ నందు. G.P. లేఔట్, వెంచర్ కి ఎదురుగా 1000ఎ.(D.E.C) ఇండస్ట్రీ కలదు. ఫోన్: 9885879794 [HA-10920]

■ బెంగుళూరు హైవే షాద్‌నగర్ సమీపంలో రాజాపూర్ దగ్గర 104 ఎ॥ మెగా ఫ్రూట్ ఫామ్‌ల్యాండ్ మరియు రిసార్ట్స్ గల వెంచర్‌లో ప్లాట్లు అమ్మబడును. బైబ్యాక్ ఆఫర్ కూడా కలదు. సంప్ర: 9603 88 44 88 [G-3090]

■ హైదరాబాద్, మంచిరేవుల, ప్రైమ్ లోకేషన్లో 560 చ॥గ॥ల LRS మొత్తం కట్టబడిన W/Fలో గల ప్లాటు అమ్మకానికి గలదు. ✆.7680021004, 6304948520. [J-1436]

PALWANCHA KOTHAGUDEM
300 SQ YARDS PLOT FOR SALE
Pandurangapuram Road Opp : KTPS School
720 789 3345
807 471 7564

■ **Commercial Plot For Sale 1005 Sq.** Yds ZP Road Bit Torrur Village to Brahmanapally Village Road, Hayathnagar, 35000 per Sq.Yds. Ph : 9885909961 [H-781388]

■ **Sri Sai Krishna Colony, KCR** Nagar, Kaman Ramanthapur 240Sq.Yds. Registered, East Facing. Ph: 9959856786, 9966784175 [HA-93850]

■ **267 Sq. Yds, Gated Community** Clear Title Opp. Nishita Engg. College, Lemoor (V), Maheshwaram, Kandukur (M), Rangareddy. Cell: 9000681642. [H-788754]

■ **HMDA, DTCP, RERA Bank Loan Plots Near Amazon Data Centre 200Ft. Pharamacity Road. Ph : 9491400123.** [HA-93815]

■ **Sangareddy (Peddapur) DTCP & farm plots Launching on 25/06/23, Close to RRR Mumbai H/W G-Community. Ph: 7382126789** [HA-8010]

■ **655 Sq. Yds Huda Plot for Sale in Bhagyanagar Colony Phase-2, Kukatpally, Ph: 7032239023.** [HA-93750]

TO-LET

■ **Noiseless Godown / Workshop, Nr. Shiva Sai** Baba Temple, Adarsha Nagar, Uppal Resi. Colony, E/F, 3500Sft. Plot 2 abs Rooms, Water, Current, Tenant Event. 20K PM. Rent. Ph: 8008461115 [H-788903]

■ **Semi Commercial 260 Yds North Face** Ground & First Floor Nethaji Nagar Road No. 2, Raghavendra Udipi Hotel Back, Haya th Nagar, Cell : 9492147777, 9966641236 [Y-798223]

VILLA FOR SALE

■ **New-age design premium villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact: +91 7353585358 Sark Projects** [HA-93789]

WANTED PLOT

■ **We Buy old DTCP & HMDA Resale** Plots in Maheshwaram, Pedda golconda, Nagaram, Tukkuguda, Kandukur, Shamshabad. 9908224832 [HA-1713]



■ **Natural Body Legs, Hands, Pain Relief Service only for Females Home Service @ Yourdoor Step. Contact: 9347683428** [H-796906]

BUSINESS SERVICE



■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797555]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]

■ బ్రాయిలర్ కోళ్ళు & నాటు కోళ్ళ పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష నుండి ఆపైన పెట్టుబడులు కావలెను. ఫోన్ : 9441015276 [HA-14685]

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. దేవి గోల్డ్. ఫోన్: 7569849427 [H-796798]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11202]

■ డిగ్రీలు, అనుభవంతో పనిలేదు స్త్రీ/పు ఎవరైనా కార్పొరేట్ సంస్థలో బిజినెస్ మేనేజర్ గా పార్ట్ / ఫుల్ టైం పని చేస్తూ 20వేల నుండి లక్ష వరకు సంపాదించండి. ఫోన్ : 9989747897 [H-797647]

FOR SALE

■ **COCONUT MILK PLANT** అమ్మబడును. కొబ్బరి పాలు తయారు చేయు విధానం కూడా నేర్పబడును. సంప్ర॥ సెల్ : 7396389843, 9948615730 [Y-772536]

■ **AAC Plant on Sale 530 Cum Per day Production Capacity AAC Blocks Manufacturing Plant on sale Situated at Malkapur Village near Chotupal Interested People Please Contact this No. 7995152222, 9347121089** [HA-02540]

INVESTMENTS

■ **Buy Commercial Property @ 36L & Get Life Time Monthly 42K with 5% Increase in Every 5Yrs. Ph: 7799195959.** [H-797649]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11208]

MACHINERY FOR SALE

■ **USED** రెడీమేడ్ చపాతి & పూరి తయారుచేయు మెషినరీ (UNIT) అమ్మకమునకు కలదు హైదరాబాద్. ఫోన్ : 7396798623, 9948004224 [HA-793447]

HOME NEEDS



INTERIORS

■ **RZ Construction All Flat Interiors Exteriors Work Carpenter Sofa Doors Polish Pop Waterproof all Home Work. Ph : 9949360297** [H-780909]

PEST CONTROL

■ **Satya's Pest Control** చెదలు బొద్దింకల నివారణకై, బొద్దింకలు, జెల్, ట్రీట్‌మెంట్ కిచెన్ & బాత్‌రూం Rs. 599/- చెదల నివారణకై సంప్ర: 9292407781/82 [H-780871]

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర: 7981533849, 9490179238. [HA-289]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I Anumakonda Himanagaja Alias Himanagaja Anumakonda D/o Ravindranath Anumakonda and W/o Anchala Venkateswara Rao, R/o Railway Quarters No-106, Railway Officers Colony, Near Railway Hospital, South Lallaguda, Secunderabad, Telangana-500017, have changed my name to Anchala Himanagaja** [UA-32974]

■ **I, Mamatha Singireddy W/o Banala Rajavardhan Reddy R/o Flat No:502, Srisairams Swarna Residency Apts, Suraksha Colony, Chandanagar, Ranga Reddy District Telangana-500050 have changed my name to Mamatha Banala for all future purposes** [UA-32977]

■ **I, Duttela Krishnaveni, W/o, Duttala Ramakrishna Reddy R/o- H.no 4 - 8 Taggu Bajaru, Uyyalavada Allur, Kurnool Andhra Pradesh- 518134. have changed my name and shall hereafter be know as Duttala Krishnavenamma** [UA-32979]

■ **I, Duttela Ramakrishna Reddy, S/o, Duttala Sesha Reddy R/o- H. no 4- 8 Taggu Bajaru, Uyyalavada Allur, Kurnool Andhra Pradesh- 518134. have changed my name and shall hereafter be know as Duttala Ramakrishna Reddy** [UA-32981]

TOURS & TRAVELS



■ 28/7 రామేశ్వరం యాత్ర అరుణా చలం, శ్రీరంగం, 22యా॥, 10రో॥, 19/8 కర్ణాటక యాత్ర 7రో॥ 9/9 కాశీలో 9ని॥ 13 రో॥ 15/11/23, 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, సంప్ర. భాస్కరరావు. Ph: 9848486847 [H-781636]

■ గోవా, కర్ణాటక, గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి+ 20 క్షేత్రాలు 10రోజులు జూలై 13న, షిర్డీ+ మహారాష్ట్ర 5జ్యోతిర్లింగాలు 8రోజులు జూలై 25న, రామేశ్వరం, అరుణాచలగిరి ప్రదక్షిణ+ 30 క్షేత్రాలు 10 రోజులు ఆగస్టు 6న లక్ష్మీటూర్స్‌ఫోన్: 9866246466. [HA-14683]

■ జూలై 9 అమర్‌నాథ్ యా10రో 12యా జూలై 28కాశీ యాత్ర 9ని॥దలు 12రో 17యా ఆగస్టు 27 నేపాల్ యాత్ర. భో.వ.తో Non AC Package మా టూర్స్. ఫోన్: 9493652100, 6304230161. [H-796795]

■ **S.V.Tours:** వైష్ణోదేవి, రామేశ్వరం, కర్ణాటక, గుజరాత్, ఉజ్జయిని, సంప్రదించండి: 9030123243, 7386579123 [H-796902]

■ కాశీ, బద్రీనాథ్, నేపాల్, కేదార్‌నాథ్, హరిద్వార్, అయోధ్య మొదలగు టికెట్ వెల 25,000/- రోజులు 15, పాట్టి శ్రీరాములు సెంటర్ సూర్యాపేట విమానం. 26,500. ఫోన్: 9848782131 [H-780921]



■ గచ్చిబౌలి (తెల్లాపూర్)లో గల మా కంపెనీకి అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటలకు, జీతం: 18000/- ఉచిత భోజనం వసతి కలదు: 9701238229 [H-781504]

■ జెంట్స్ టైలర్ షాపులో పార్ట్‌టైం/ఫుల్‌టైం పనిచేయుటకు, కట్టింగ్ మాస్టర్ మరియు హెల్పర్స్ కావలెను. సిఖ్‌విలేజ్, సికింద్రాబాద్. సంప్ర:9949891292, 7995611292. [H-793446]

Urgently Required
Delivery Boys/ Bikers in Hyderabad
Full / Part Time
Salary : Upto 25,000/- to 35,000/-
040-45206109

■ ది స్కాల్స్ అండ్ గైడ్స్ "హైదరాబాద్ సికింద్రాబాద్ వివిధ పాఠశాలలలో ప్రైవేట్ విద్యార్థులకు ట్రైనింగ్ ఇవ్వుటకు స్త్రీ/పురుషులు) PET అనుభవము గలవారు కావలెను. Q/y: ఇంటర్-డిగ్రీ Age: 28yrs లోపు సంప్ర: 9393207574 [H-788758]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తాలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 12 వేల వరకు. ఫ్రీ వసతి + భోజనం, వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీసు ప్రక్కన, బేగంపేట. 8309998602 [H-793443]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్స్ కమీషన్ 6K ఫోన్ : 9640258899 [H-793440]

■ మదీనగూడ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ షోరూం నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ లేడీస్ & హెల్పర్స్ (లోడింగ్ బాయ్స్) అర్జెంటుగా కావలెను. 9గం॥ 4 వీక్లీ ఆఫ్ + ESI+PF+ మంచి జీతం. సంప్ర: 9032153413 [H-788904]

■ డైరెక్ట్ జాబ్ మేళా మహిళలు 90 మంది పురుషులు 60 మంది (20-50సం॥లోపు) వెంటనే కావలెను. జీతం: 16000 నుండి 32 వేలు వరకు, రూం+భోజనం ఫ్రీ (ఏజెంట్ కి మనిషికి 5000/- కమీషన్) ఫోన్ : 8886733005/ 008. [H-788905]

■ బేబీకేర్, పేషెంట్ కేర్, ఇంటిపని, వంటపని చేయుటకు అర్జెంటుగా కావలెను. జీతం:15-25 వేలు, రూం+మీల్స్ ఫ్రీ, 24/7, 12, 8, 4Hrs. ఫోన్: 8019315552,6303684676, 7702362998 [HA-30886]

■ టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, వీడియో ఎడిటింగ్, డ్రైవర్లు, వర్కర్లు, మేస్త్రీలు, హెల్పర్లు, సూ॥వైజర్స్, ఆయాలు. 10-డిగ్రీ, ITI, ఫిట్టర్, BE, B.Tech, MBA, పాస్/ఫెయిల్. జీ: 10-20K+ ఫ్రీహాస్టల్@9505281777ఉప్పల్, మణికొండ. [H-189202]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు. 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ జైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099619 [H-780824]

■ అర్జెంటుగా నాచారం, మల్లాపూర్, చిలుకానగర్, హబ్సీగూడ పేట్ ఏరియాలో మూతబడ్డ కంపెనీకి వాచ్ మెన్ & డ్రైవర్స్ కావలెను, జీతం: 8000/- (కుటుంబంతో ఉండవచ్చును), సంప్ర:7569783139, 9493966889 [H-788756]

■ ప్రముఖ కంపెనీ యూసుఫ్‌గూడ లో పనిచేయుటకు (లేడీస్& జెంట్స్) టెలీకాలర్స్ కావలెను. Qly: 10th-Degree, మంచి జీతం. సంప్ర: 8688671906. [HA-5739]

■ ది ఇన్ స్టాలర్స్ కంపెనీ హైదరాబాద్ లో పనిచేయుటకు కార్పెంటర్స్ & హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. ఫిల్మ్ నగర్. **Hyd.** ఫోన్ : 9912994629 [HA-30874]

■ అర్జెంటుగా కావలెను. ఎలక్ట్రీషియన్ (Above 5 Yrs Exp.) హౌస్ కీపింగ్, సూపర్ వైజర్స్, టైలర్స్ & కార్పెంటర్ కావలెను. సంప్ర: 8637338326, 6297204311, 7013046377 [H-780708]

■ రాంకీ ఫౌండేషన్ (NGO) TI ప్రాజెక్ట్‌లో పనిచేయుటకు మహిళా ఫీల్డ్ వర్కర్స్, జీ: 10500+TA, అర్హత: 10th పాస్, GNM వెంటనే కావలెను. జీ: 16000+TA, అర్హత: GNM, B.Sc, Nursing. ఫోన్ : 9000773178. [H-780876]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు, సేల్స్ ఆఫీసర్స్, సేల్స్ మేనేజర్స్ M/F కావలెను. Part Time/ Full Time/Work from Home. Contact: 8499844985 [H-788807]

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచం మీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780918]

■ VB డెవలపర్స్ అమీర్‌పేట్ న్యూబ్రాంచ్‌కు టెలికాలర్స్ - 12, టీంలీడర్స్ - 4, టీంమేనేజర్స్ - 2, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ -10, PA & రిసెప్షనిస్ట్. జీ: 8K-25K, ఫోన్: 7995859102 [H-781223]

■ బేగంపేటలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మహిళా Tele Callers కావలెను. జీతం: 15000/- +కమీషన్, క్వాలిఫికేషన్: ఇంటర్, సంప్రదించండి. ఫోన్: 9652438681. [HA-301]

■ హబ్సిగూడ, నాచారం ఏరియాలలో స్కూల్స్ కొరకు "బస్సు డ్రైవర్స్" కావలెను. మంచి జీతం + ESI + PF సంప్రదించండి: 6304582355, 8106195640 [HA-11238]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788702]

■ 24 గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబీ కేర్, వృద్ధుల సేవ చేయుటకు అర్జెంటుగా 18-50సం॥లోపు అనుభవం ఉన్నా / లేకున్నా స్త్రీ/పు కా॥, జీ:15-18వేలు, రూం+భోజనం ఫ్రీ. ఫోన్ : 9398165519. [H-796796]

■ అనుభవంగల లేడీ డాక్టర్ MBBS, గైనకాలజిస్ట్ & ఫీమేల్ ల్యాబ్ టెక్నీషన్స్ కావలెను. సంప్ర. డాక్టర్స్ డైగ్నోస్టిక్ సెంటర్, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి. Hyd. ఫోన్: 7893812348 [H-797548]

■ LIC లో ఫుల్ టైం/ పార్ట్ టైం ఏజెంట్స్ కావలెను. నెలకు 50,000 కంటే ఎక్కువ సంపాదించండి. కనీస విద్యార్హత 10th పాస్ & 18 సం॥లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, రిటైర్డైనవాళ్లు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులకు చక్కటి అవకాశం, వివరాలకు సంప్ర: 8919135109. [H-792891]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11209]

■ సైన్ బోర్డ్ వర్కర్స్ & సూపర్ వైజర్స్: ఫ్లెక్సీ, ఎసిపి బోర్డ్స్ లో అనుభవం గలవారు & హెల్పర్స్ కావలెను. బెస్ట్ ఐడియాస్ అడ్వర్టైజింగ్, DSNR. ఫోన్ : 9963999123, 040-29887188. [HA-93749]

■ కుకట్‌పల్లిలో **Store Sales Man & L.B.Nagar** హౌస్ కీపింగ్ లేడీస్/జెంట్స్ కావలెను. జీతం: 10000 to 15K. పనిగం॥10to12hrs.ఫోన్: 9642279111 [H-781327]

WANTED
WANTED MARKETING EXECUTIVES EXPERIENCE
Freshers and Experienced Persons for HYDERABAD City
Contact :
9618193799
9000263553

■ దిల్‌సుఖ్‌నగర్ పరిసరాల లో నివసించు కార్పెంటర్స్, (మాడ్యులర్) అల్యూమినియం ఫ్యాబ్రికేటర్స్, ఎలక్ట్రీషియన్స్, పెయింటర్లు, టైల్స్‌లేయర్లు, హెల్పర్లు కావలెను. ఫోన్ : 9000779933 [HA-2761]

■ చెన్నై అసురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]

■ **Need Rtd. Govt./ Pvt Employees,** Homemakers for Kotak. P/F Jobs. 35K pm Inc + National Trips. Ph : 9177714727. [HA-93782]

■ **Work from home in Corporate Co.,** Retd. / VRS, Housewifes, Employees, Unemployees M/F, P/F Time, Age: 35+ only. Ph :7013794440 [HA-93564]

■ **Wanted Supervisor's, Helpers & House Keeping Ladies for Furniture Stores in Hyd, Attractive Salary. Ph: 9652800238.** [H-781638]

■ **Wanted Telecallers, marketing Agents, Digital Marketing Executives & Field Executives for Real Estate Co. Ph: 7032471624.** [HA-14682]

■ **Wanted Telecallers @ Ameerpet,** Female/male to Work in EMRI 108 & 100, Quali: any Degree, Age 20-30yrs. Ph: 9121222067, 9100014983 [H-189251]

■ **Wanted Security Guards Salary: 17,000+ESI+EPF, 12Hrs at Kukatpally, Nizampet, Miyapur, Ph: 9848523236, 9666266277.** [HA-11246]

■ **Wanted Fund Raising Officer to Work** in an NGO, Hyderabad. 3 years experience required. Good Salary + Perks will be given. Contact: 9246201153, 9246241153. [H-788808]

■ **Anytime Diesel (HYD): Wanted** Generator Technician / Maintenance (AMC). Salary: 15K to 25K, Exp. 3 to 6 Years. Call: 9030614357 [HA-30861]

■ **Chief Bureau, Video Editor, Anchors** (M/F), News Readers, Script Writers, Camera Men's, Reporters. Mktg. Exe. Investors for New Channel. Ph :9951447284, 8247597398 [HA-11240]

■ **Urgently Required Telecallers (Female)** - 3Nos. & Office Executives (Male)-1 Nos. For Insurance Firm, Qual: Any Degree, Location: AS Rao Nagar, Mob.: 9014678183 [H-781438]

■ **Company Name: Integrated Water** Solutions Job Openings for service and Installation Engineer Hyderabad location Salary 12000 to 15000+ Incentive +Petrol Allowances office Location Kukatpally Service Required Installation of Water Purifier Experience Preferred Fitter Experience age Limit: 19 to 30 Education: 12th Pass, Skills: Good Oral Communication, whatsapp Details: 9640633387, Requirement Immediate, Posts Opening 5. [H-780917]

FACULTY TEACHERS

■ **Wanted Teachers for Hindi, Maths,** Science, G.K. Computers & Pre Primary Teachers @ Krishnaveni Talent School, Nandanagar, Chintal, Walk-in-Intervies on Monday. Ph : 9908505819, 8106935858, 9030098730 [H-780877]

■ **Wanted Teachers Part & Full time for I-X all subject, Rising Sun HS, Warasiguda, Sec-bad. Ph: 9247173933, 9160953933.** [HA-93765]

■ **Req. Staff for Rep. Inst. In Hyd. Sr** Faculties for Maths, Physics, Zoology, Commerce, Computers, Arabic & Sanskrit, Comp. Operator Specialized in MS Office Manadatory. Ph: 9052016313, 9666156313, jobsatsrichandra@gmail.com [H-780705]

■ **St Alphonsa G. School LB Nagar,** Reg. Telugu, Social, Phy, P/F VI - X, Comp, Maths I-V, PET & Pri Primary. Contact: 9985523143, 8297384784 [H-781224]

■ **Wanted Home Tutor Cambridge Class** 4 to Teach All Subjects Residence Opp. Gandhi Statue, Bazarghat, Exp. & Patience will be an advantage. Ph: 8019743515 [H-319]

■ **Required Immed Female Teachers to** teach Biology Class VIII, Pre Primary & Primary Teachers. Little Tulips High School, Tombs Road, Tolichowki. Ph : 7093878317. [HA-2762]

■ **B.Ed Teachers Science, Social VI-X,** 17-19K, Music Teachers, PP1, PP2, I Classes 16K-17K, The Notebook School, Pillar 179, Attapur, Hyd. Ph: 7207888177. [HA-11249]

■ **Teachers for Maths, Science, Comp,** Hindi, Good Pay. Patmos High School, Fathenagar, Near Masjid/ MMTS/ Temple. Ph : 9177533556, Walk-in-Daily 10am-2pm. [HA-93832]

■ **Wanted Exp. and Trained Teachers** to Handle Higher - Physics, Hindi and Pre-Primary Teachers at Kakatiya High School, Warasiguda, Sec-bad. Ph: 9246224773, 9347616102, E: ktswarasiguda@gmail.com [HA-11245]

■ **Wanted Teachers Primary and Higher Classes All Subjects. Office Staff at Suraram Colony. Ph : 9550788321.** [HA-11232]

■ **Req. Young Teachers (VI-X Maths &** Physics) Tutor Cum Warden to Stay in Res-School Hostel & Work Hayathnagar & Champapet, Hyd. Ph:9000775299, 8143630236 [H-796904]

■ **Wanted Experienced Principal, PET, Hindi & Science Teachers for Anjani School Narapally, Ph: 9347521899, 8019601899** [H-781335]

■ **Wanted Teachers to teach Hindi, Eng. EVS** & Maths (I-V) & also Hindi, Eng. Maths, Phy Sci & Social (VI-X) at Krishnaveni Talent School, Musheerabad, Diamond Point. Cont: 9640800563 [H-780706]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Telangana Rashtra Avirbhava Dashabdi Utsavalu
ADMISSIONS OPEN FOR 2023-24
JOB GUARANTEE ALLIED MEDICAL COURSES
Last Date: 3rd July 2023
BASLP
(4 Years Course)
Bachelor Degree in Audiology & Speech-Language Pathology
Eligibility:
Intermediate with Bi.P.C./M.P.C. with 50% Marks & for SC & ST 45% Marks



You may download the application from www.helenkellersinstitute.in
Helen Keller's U.G. & P.G. College of Speech & Hearing
(Affiliated to Osmania University & Approved by R.C.I, New Delhi)
R.K. Puram, Neredmet, Sec'bad - 56., e-mail: hkirrdc@gmail.com
Ph: 9396662158 / 9849132708 / 7989868112

హజ్ యాత్ర షెడ్యూల్‌లో గందరగోళం

సమన్వయ లోపంతో యాత్రికులకు పాట్లు

సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్ర హజ్ కమిటీ... విమానయాన సంస్థల మధ్య సమన్వయం లేకపోవడంతో హజ్ యాత్ర షెడ్యూల్ ప్రకారం సాగడం లేదు. దీంతో యాత్రికులు గంటల తరబడి హజ్ హౌస్‌తో పాటు ఎయిర్‌పోర్టులో నిరీక్షించాల్సి వస్తోంది. ఈ నెల 7వ తేదీ నుంచి హజ్ యాత్ర ప్రారంభమైంది. అప్పటి నుంచి 17వ తేదీ వరకు 31 విమానాల్లో 4650 మంది వెళ్లారు. ఇప్పటి వరకు వెళ్లిన విమానాలు ఏవీ సమయానికి వెళ్లలేదని యాత్రికులు ఆరోపిస్తున్నారు. 19వ తేదీన నిజామాబాద్ నుంచి వెళ్లే యాత్రికులకు ఒకరోజు ముందు 18వ తేదీ యాత్రకు వెళ్లాలని హజ్ కమిటీ యాత్రికులు సమాచారం అందించారు. దీంతో యాత్రికుల్లో గందరగోళం నెలకొంది. షెడ్యూల్ ప్రకారం యాత్రకు సిద్ధమయ్యాయని, ముందస్తుగా ఎలా సాధ్యమని యాత్రికులు ప్రశ్నిస్తున్నారు. శనివారం 17వ తేదీ ఉదయం వెళ్లాల్సిన విమానం మధ్యాహ్నం వెళ్లింది. యాత్రికులు హజ్ హౌస్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు తెల్లవారుజామున బయలుదేరి వెళ్లా రు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 7 గంటలకు వెళ్లాలి. ఇలా యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి విమానం షెడ్యూల్ ప్రకారం బయలుదేరి వెళ్లడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోని మిగిలిన విమానాలు సమయానుసారం బయలుదేరేలా చూడాలని యాత్రికులు కోరుతున్నారు.

నకిలీ మారిషస్ పాస్‌పోర్టులతో స్పెయిన్‌కు...

- పట్టుబడ్డ ఇద్దరు పంజాబీలు
- అక్కడి నుంచి హైదరాబాద్‌కు తిప్పి పంపిన అధికారులు

శంషాబాద్: నకిలీ మారిషస్ పాస్‌పోర్టులతో స్పెయిన్‌కు వెళ్లిన ఇద్దరు పంజాబీలను అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు గుర్తించి హైదరాబాద్‌కు తిప్పిపంపారు. ఇండియన్ ఇమిగ్రేషన్‌ను మోసం చేసినందుకు వీరిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పంజాబ్ రాష్ట్రం పటియాలకు చెందిన పవన్‌కుమార్ (30) చండీఘర్‌కు చెందిన రజత్‌పవార్ (24) మే 19న శంషాబాద్ విమానాశ్రయం నుంచి వయా దోహా మీదుగా ఖతార్ ఎయిర్‌లైన్స్ విమానంలో స్పెయిన్‌లోని మాడ్రిడ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి బయలుదేరే సమయంలో వారిద్దరు కూడా మారిషస్ పాస్‌పోర్టులు చూపించారు. మాడ్రిడ్ విమానాశ్రయంలోని ఇమిగ్రేషన్ అధికారులు విచారణలో మాత్రం వారిద్దరు కూడా షార్జాలో ఓ ఏజెంట్ ద్వారా నకిలీ మారిషస్‌పాస్‌పోర్టులు కొనుగోలు చేసినట్లు తేలింది. దీంతో నకిలీ పాస్‌పోర్టులతో వచ్చిన వారి వివరాలను స్పెయిన్ ఇమిగ్రేషన్ అధికారులు..హైదరాబాద్ ఇమిగ్రేషన్ అధికారులకు సమాచారం అందించి వారిని తిప్పి పంపారు. శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న వారిని అదుపులోకి తీసుకున్న ఇమిగ్రేషన్ అధికారులు నకిలీ మారిషస్ పాస్‌పోర్టులతో ఇండియన్ ఇమిగ్రేషన్ అధికారులను మోసం చేసినట్లు ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇద్దరిని ఆర్‌జీఐఏ పోలీసులు అరెస్ట్ చేశారు. మే 23న నకిలీ మారిషస్ పాస్‌పోర్టులు కలిగిన ఇద్దరు పంజాబీలు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇటలీ వెళ్లేందుకు ప్రయత్నించి ఇమిగ్రేషన్ అధికారులకు పట్టుబడడంతో కేసు నమోదు చేసి జైలుకు పంపారు. పంజాబ్‌కు రాష్ట్రానికి చెందిన వ్యక్తులు వరసగా నకిలీమారిషస్ పాస్‌పోర్టులతో పట్టుబడుతుండడంపై పోలీసులు ఆ దిశగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ బి. కృష్ణమోహన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, మొబైల్ నం: 8919574216	బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, డి.నం.3-4-1013/ఎ, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్. ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కి నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన / చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినదని, రుణగ్రహీత మెసర్స్ B.S లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్‌చే ప్రాతినిధ్యం వహించబడుచున్నది, 103, డి-బ్లాక్, బ్రిండిసిట్ వ్యాలీ వ్యూ, రోడ్ నం.6, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ మరియు గ్యారంటార్లు: 1) శ్రీ రాజేష్ అగర్వాల్, 2) శ్రీ దిలిప్ సత్యనారాయణ అగర్వాల్, 3) మెసర్స్ అగర్వాల్ డెవలపర్స్, 4) మెసర్స్ అగర్వాల్ రియల్టీ డెవలపర్స్, 5) మెసర్స్ ఐ-వాంటేజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి నుండి 15-06-2017 నాటికి రూ.1512,96,23,832.16 (ఒక వేయి ఐదు వందల పన్నెండు కోట్ల తొంభై ఆరు లక్షల ఇరవై మూడు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయల పదహారు పైసలు మాత్రమే) + వడ్డీ + ఆ తరువాత జరిపిన రికవరీలు తగ్గించి చార్జీలు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥వి రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 07.07.2023 న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటార్లు/ తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

1. ఆస్తి ఐడి: SBIN200007732770:- డాక్యుమెంట్ నం.2924/2014 తేదీ: 02-05-2014 ప్రకారం నమోదైన మెసర్స్ అగర్వాల్ రియల్టీ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ గ్రేటర్ ముంబయి పరిధిలో డిస్ట్రిక్ట్ ముంబయి సబర్బన్, బాంద్రా రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్‌లోని అంధేరి తాలూకా, కోలెకల్యాణ్ గ్రామంలోని CTS నం.4207 (భాగం) వద్దగల పినాకిల్ కార్పొరేషన్ పార్క్, బిల్డింగ్ నం.19 ('ఏ' వింగ్)లోని 3వ అంతస్తులో 3702 చ.అడుగుల కార్పెట్ ఏరియా (344.05 చ. మీటర్లకు సమానం) విస్తీర్ణం గల యూనిట్ నం.302 కలిగిన ఆఫీస్ ప్రిమిసెస్‌తో పాటు సదరు బిల్డింగ్ బేస్‌మెంట్ ఫ్లోర్ లో స్టాక్ కార్ పార్కింగ్ సిస్టమ్‌లో 3 కార్ల పార్కింగ్ స్పేసెస్ యావత్తు మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** సదరు ఫ్రీ సేల్ ఏరియాలోని భాగం, **దక్షిణం:** 24 మీటర్ల వెడల్పు రోడ్డు, **తూర్పు:** మసీదు, **పశ్చిమం:** సదరు నవరించబడిన ఫ్రీ ఏరియా ఇంతకుముందు RA 5 (భాగం) 6, 7 మరియు 8 (భాగం)గా ఉండేది.

రిజర్వు ధర, బయానా మరియు ఇ-వేలం తేది మరియు సమయం వివరాలు

క్ర. సం.	వేలం వేయబడే ఆస్తి	వేలం తేది & సమయం	రిజర్వు ధర, ఇంతకంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు (రూ.లలో)	బయానా (రూ.లలో)	బిడ్ ఇంక్రిమెంట్ (రూ.లలో)
1	ఆస్తి నం.1	07.07.2023 ఉ.11:00 గం. నుండి సా.04:30 గం.	8,60,00,000/-	86,00,000/-	10,00,000/-

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 06.07.2023 సా. 05:00 గం. వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: ఏ రోజునైనా 06.07.2023 వరకు ఉ.11:00 గం.నుండి సా.04:00 గం.మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అంటే (a) "http://www.sbi.co.in" (b) "https://ibapi.in" లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 13-06-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అథరైజ్డ్ ఆఫీసర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ **3+2** 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell :9912225453

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పలి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

క్లుప్తంగా...

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

రహమత్‌నగర్: పిల్లల చదువుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ టీం సెక్రటరీ లయన్ డాక్టర్ ప్రఫుల్లారెడ్డి సూచించారు. ఎస్పీఆర్‌హిల్స్ వినాయకనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ ప్రఫుల్లారెడ్డి మాట్లాడుతూ... పిల్లలను తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులు బాధ్యత ఎంతైనా ఉందని, క్రమం తప్పకుండా తమ పిల్లలను పాఠశాలకు పంపించాలన్నారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు అక్షరాలు దిద్దించి, పలకలను అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మీ, విద్యా కమిటీ చైర్మన్, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల వేళ స్వచ్ఛత ర్యాలీ

బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు శనివారం బంజారాహిల్స్‌లోని సీఎంటీసీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ర్యాలీని నిర్వహించారు. సఫాయి అమ్మ సలాం అమ్మ... సఫాయి అన్న సలాం అన్న పేరుతో కొనసాగిన ఈ ర్యాలీలో జూబ్లీహిల్స్ 18 పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డీఎంసీ రజినీకాంత్‌రెడ్డి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రోడ్లపై చెత్త వేయవద్దని, చెత్త రిక్షా కార్మికులకు చెత్తను అందజేయాలని అవగాహన కల్పించారు.

'డబుల్' ఇళ్లు కేటాయించాలని వినతి


వినతిపత్రాన్నిస్తున్న అగ్నికుల క్షత్రియ నేతలు

శ్రీనగర్‌కాలనీ: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నివసిస్తున్న వెనుకబడిన అగ్నికుల క్షత్రియులకు డబుల్ బెడ్‌రూంలను కేటాయించాలని అగ్నికుల క్షత్రియ కులస్తుల సంఘం జాతీయ అధ్యక్షుడు ఎన్.సాంబశివరావు కోరారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నేతలు శనివారం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. బోరబండ యూత్‌ఫోర్స్ నాయకులు విశ్వనాథపల్లి ఏసు, బి.సలాల్‌రాజు, ఎస్.లావణ్య, మల్లాడి లక్ష్మి, నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

త్వరలో కాంగ్రెస్ నూతన కమిటీలు


డీసీసీ సమావేశంలో పాల్గొన్న రోహిణ్‌రెడ్డి

బంజారాహిల్స్: కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ముఖ్య నాయకులతో శనివారం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ నియామకంపై ముఖ్య నాయకుల సలహాలు, సూచనలు తీసుకొని త్వరలో టీపీసీసీ అధ్యక్షుడి ఆమోదంతో నూతన సభ్యులను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో బ్లాక్ అధ్యక్షుడు సుఖ్‌దీప్, సమీర్ కుర్బి, కాటూరి రమేష్, కుమ్మరి వెంకటేష్, నరేష్, రాజు, పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

మాలలకు రాజకీయ వాటా కల్పించాలి

పంజగుట్ట: రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, రాజకీయ వాటాలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని, వెంటనే మాలలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, రాజకీయ వాటా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్కింగ్ చైర్మన్‌లు మంత్రి నర్సింహ్మా, గుడిమల్లే వినోద్‌కుమార్, కట్టెల గిరేందర్, కో ఆర్డినేటర్ రావుల విజయ్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో మాల కులస్తులకు 5 ఎకరాల స్థలం, రూ. 10 కోట్లు కేటాయించి మాల ఆత్మగౌరవ భవనం నిరిచాలని, హైదరాబాద్ నగరంలో భాగ్యరెడ్డివర్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నేతలు గడ్డం సత్యనారాయణ, బరిగెల వెంకటస్వామి, మద్దెల ప్రభాకర్, బిట్ల శ్రీను, తిమ్మ రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ జీవన్‌కుమార్

గడువు ముగుస్తోంది.. దరఖాస్తు ఎలా?

- ధ్రువపత్రాలు అందక పరేషాన్
- మొరాయిస్తున్న సర్వర్లు
- దరఖాస్తుదారుల్లో సర్వత్రా ఆందోళన
- రూ. లక్ష ఆర్థిక సాయంపై బీసీ వర్గాల్లో ప్రతిష్టంభన



మీ సేవా కేంద్రం వద్ద దరఖాస్తుదారులు

బంజారాహిల్స్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కానుకగా బీసీ కులవృత్తుల కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేసే పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం నిర్దేశించిన కులవృత్తుల కుటుంబాల్లో ఒకరికి ఆర్థిక సాయం చేయాలని తలపెట్టారు. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, నివాస, ఆహార భద్రత తదితర ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20 వరకు గడువు విధించడంతో అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు మీసేవా కేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

- గడచిన వారం రోజులుగా ఖైరతాబాద్, షేక్‌పేట మండల కార్యాలయాలకు బీసీ కులవృత్తుల అర్హులు ధ్రువపత్రాల కోసం బారులు తీరుతున్నారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలో ఈ పథకం కింద సుమారు లక్ష మంది అర్హులు ఉంటారని అధికారులు భావిస్తున్నారు. ధ్రువీకరణ పత్రం మంజూరయ్యేందుకు వారం రోజుల సమయం పడుతుండటంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- దరఖాస్తు చేసుకునేందుకు ఆహార భద్రతా కార్డులు తప్పనిసరి చేయడంతో నాలుగేళ్ల నుంచి కొత్త కార్డులు మంజూరు కానివారంతా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. ఇలా నష్టపోతున్నవారిలో సుమారు 50 వేల మంది వరకు అర్హులు ఉంటారని అంచనా వేస్తున్నారు.
- దీనికి తోడు సర్వర్ డౌన్ మరింత తీవ్ర సమస్యగా మారింది. అసలే గడువు సమీపిస్తున్నదని కార్యాలయాల చుట్టూ తిరుగుతుండగా మూడు రోజులుగా సర్వర్ డౌన్ సమస్య తలెత్తింది. దీని వల్ల మండల కార్యాలయాల్లో పత్రాలు పెండింగ్‌లో పడిపోతున్నాయి.

దళారులను ఆశ్రయిస్తున్న వైనం...

- నిబంధనల ప్రకారం నూతన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించడం, గడువు తేదీ సమీపిస్తుండటంతో చాలా మంది లబ్ధిదారులు వీటిని పొందేందుకు పక్కదారులు చూస్తున్నట్లు సమాచారం అందుతున్నది.
- దరఖాస్తుదారుల స్తోమతను బట్టి కొంత మంది దళారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా మీసేవా కేంద్రాల్లో ఈ పత్రాలు అప్‌లోడ్ చేసేందుకు రూ. 300 నుంచి రూ. 400 వరకు వసూలు చేస్తున్నారు.
- లబ్ధిదారుల బలహీనతలను ఆసరాగా చేసుకొని మీ సేవా కేంద్రాలు అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపైన ఎలాంటి నిఘా లేకపోవడంతో సమస్య రోజురోజుకు జఠిలమవుతూ లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నట్లుగా తెలుస్తున్నది.

గడువు పెంచాలి: నాయీ బ్రాహ్మణ సేవాసంఘం

రహమత్‌నగర్: బీసీ చేతి వృత్తులవారికి ప్రభుత్వం అందించే రూ. లక్ష ఆర్థిక సాయం కోసం దరఖాస్తు గడువును పెంచాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రహమత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయీ మాట్లాడుతూ... దరఖాస్తు చేసేందుకు ఈ నెల 20వ తేదీన ఆఖరి కావడంతో కులం, ఆదాయం సర్టిఫికెట్ల కోసం చేతి వృత్తుల వారు తహసీల్దార్ కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారన్నారు. విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, కులవృత్తుల వారు దరఖాస్తుల చేస్తుండటంతో మీ సేవ సర్వర్ పనిచేయక జాప్యం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి తోడు నిరుపేదలు చాలా మందికి రేషన్ కార్డులేక పోవడంతో ఆర్థిక సాయం పొందే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించి, రేషన్ కార్డు తప్పనిసరి నిబంధన మినహాయించాలని ఆయన కోరారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు సత్యనారాయణ, రహమత్‌నగర్ సత్యనారాయణ, కృష్ణానగర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఆదరించండి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం, కాజా సూర్యనారాయణ

ఫిలింనగర్: నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దే క్రమంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని వారికి వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ సహకారం అందించి మద్దతుగా నిలబడాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 47 రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులను కోరారు. శనివారం అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలోనే మంచినీటి పైప్‌లైన్ పనులు ఈ వీధిలో చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. ఓ పార్కులో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదురాగా యూబీడీ డీడీ శ్రీనివాస్, బాలయ్యలను వెంటనే వాటిని కూల్చివేయాలని ఆదేశించారు. ఇంకా కొన్ని నివాసాలకు సంబంధించి డ్రెయినేజీ పైప్‌లైన్ల అవసరం ఉందని చెప్పగా వెంటనే అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జలమండలి జీఎం హరిశంకర్‌ను ఆదేశించారు. రోడ్డు పక్కన మొక్కలు నాటుతామని చెప్పగా గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఎంపీ సంతోష్ కుమార్‌ను పిలిపించి ఇక్కడ పెద్ద ఎత్తున మొక్కలు నాటుతామని పేర్కొన్నారు. మెయిన్ రోడ్డుకు రెండు వైపులా అక్రమ పార్కింగ్‌లతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పగా జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్‌తో, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సంపత్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, మాజీ ఎంపీ ఆర్.సురేందర్‌రెడ్డి, చెరుకూరి కృష్ణమూర్తి, అనితా కిరణ్, దుర్గా ప్రసాద్ రాజు, రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఎదుగుదలకు డిక్లరేషన్ సమర్పణ


బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణంకు బీసీ డిక్లరేషన్ ఇస్తున్న దృశ్యం

పంజగుట్ట: బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు రూపొందించిన బీసీ డిక్లరేషన్ 2023ని శనివారం బీసీ డిక్లరేషన్ ప్రోగ్రామ్ కమిటీ కన్వీనర్ దేవళ్ల సమ్మయ్య అధ్యక్షతన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌కు అందించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ... అత్యధిక జనాభా ఉన్న బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నారన్నారు. బీసీల జనగణన లేనందునే చాలా సమస్యలు పరిష్కరించుకోలేకపోతున్నామని బీసీ కులాల వారీగా జనగణన చేయాలన్నారు. రిజర్వేషన్‌లో క్రీమీలేయర్ నిబంధన తొలగించాలన్నారు. ఈ నెల 11వ తేదీన బీసీ మేధావులు, ప్రముఖులు, న్యాయమూర్తులు, బీసీ కుల సంఘాల నాయకులతో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్‌లో బీసీ డిక్లరేషన్ 2023 పేరుతో సమావేశం ఏర్పాటు చేసి డిక్లరేషన్ తయారు చేసినట్లు సదరు డిక్లరేషన్ కాపీని బీసీ కమిషన్ చైర్మన్‌కు ఇచ్చి బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ ఆయన దృష్టికి తీసుకెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. డిక్లరేషన్ కమిటీ సభ్యులు కొట్టె సతీష్, తాడబోయిన శ్రీనివాస్, పోరెల్లి మల్లయ్య, శ్వేత, రాజేశ్వరి, జ్యోతి, రాణి ఉన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్: యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీనరసింహానగర్, శ్రీకృష్ణానగర్, జయప్రకాశ్‌నగర్‌లలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శనివారం శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా రూ. 20 లక్షలతో మంజూరైన సివరేజ్ పనులు, మరో రూ. 20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు, రూ. 5.5 లక్షలతో నిర్మించే వాటర్‌పైపులైన్ పనులకు ఆయన యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ యూసుఫ్‌గూడ డివిజన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంకా ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే తక్షణమే తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ప్రజలకు ఎలాంటి సందేహం లేకుండా వచ్చి సమస్యలు తెలియజేయవచ్చన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్, నర్సింగ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

అహ్మద్ మీర్జా నగర్‌లో సమస్యలపై వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న అహ్మద్ మీర్జానగర్ సంక్షేమ సంఘం నాయకులు

బంజారాహిల్స్: మంచినీటి, సీవరేజి పైప్‌లైన్లతో పాటు సీసీ రోడ్లు వేయాలని కోరుతూ ఖైరతాబాద్ డివిజన్ అహ్మద్ మీర్జా నగర్ సంక్షేమ సంఘం నాయకులు శనివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇంటి నెంబర్ 6-3-598/1 నుంచి 6-3-593/53 వరకు బస్తీ సమస్యలపై ఫిర్యాదు అందజేశారు. అలాగే తమకు రావాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ నెల 26వ తేదీన అన్ని విభాగాల అధికారులతో బస్తీకి వచ్చి సమస్యలు తెలుసుకొని వాటికి ప్రతిపాదనలు రూపొందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహ్మద్ పాషా, ఉపాధ్యక్షుడు ఉస్మాయిల్, జహంగీర్, ఎం.డి. ఖలీల్, ఫిరోజ్, సలీం, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో దశాబ్ది ఉత్సవాలు


ఆలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఈవో లావణ్య

వెంకటేశ్వరకాలనీ: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం హరిత హారం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తులసి, జమ్మి, బిల్వ మొక్కలను నాటిన అనంతరం విష్ణు సహస్రనామం, లలితా సహస్రనామపారాయణం, నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో లావణ్య తెలిపారు. వేడుకల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన సుదర్శన హోమం, 21న సుప్రభాతం, గోపూజ, అభిషేకాలు, వేద పారాయణాలు, రక్తదానం, నేత్ర పరీక్ష, హరికథ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 22న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు. మూడు రోజుల క్రితం శ్రమదాన కార్యక్రమం కూడా పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

శిశువును బండకేసి బాదిన 'మైనర్' తండ్రి

భార్య ముద్దు.. బిడ్డ వద్దనుకున్నాడు... బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు

రహమత్‌నగర్(బోరబండ): పరిపక్వత లేని వయస్సు, చదువుకునేటప్పుడు ఏర్పడ్డ ఆకర్షణ ఆ మైనర్లను ఒకటి చేసింది. అది కాస్తా పెళ్లికి దారి తీసింది. తెలిసీతెలియని వయస్సులో వారు ఓ బిడ్డకు సైతం జన్మనిచ్చారు. తమ సుఖాలకు అడ్డువస్తున్నదనే అక్కసుతో కన్న తండ్రి తమ పేగుబంధాన్ని తెంచుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే పలుమార్లు శిశువును చంపాలని యత్నించాడు. జరిగిన ఘోరాన్ని సదరు బాలిక తమ కుటుంబ సభ్యులకు తెలిపింది. వారంతా పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతానికి చెందిన మైనర్ బాలుడు, మైనర్ బాలిక ఇంటర్ మీడియట్ చదువుతున్నారు. వీరు ఎనిమిదో తరగతి నుండే ఒకనొకరు ఇష్ట పడ్డారు. పదవ తరగతి చివరి పరీక్ష పూర్తి కాగానే యాదగిరిగుట్టలో ఇరువురు వివాహం చేసుకున్నారు. ఆ తరువాత బోరబండ డివిజన్ ఓ ప్రాంతంలో కాపురం పెట్టారు. 2022లో వీరికి ఓ పాప పుట్టింది. తన దాంపత్య జీవితానికి అడ్డంకిగా మారుతున్నదని సదరు తండ్రి పసి గుడ్డుపై పలుమార్లు హత్యాయత్నం చేశాడు. ఈ క్రమంలో మే 4న తిరిగి బిడ్డను బండకేసి బాదాడు. ఈ ఘటనలో శిశువుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘోరాన్ని చూసి తట్టుకోలేక బాలిక విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పింది. వారంతా కలిసి శుక్రవారం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు.

చికిత్స కోసం వచ్చిన మహిళ మెడలోని గొలుసు చోరీ

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం.14లోని బసవతారకం కేన్సర్ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చిన మహిళ మెడలో నుంచి నాలుగు తులాల బంగారు మంగళ సూత్రం చోరీకి గురైన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... రామంతపూర్ సత్యానగర్‌కు చెందిన ఎస్.ధనలక్ష్మి(65) తన కొడుకు శివకుమార్‌ను తీసుకొని ఈ నెల 16వ తేదీన ఉదయం బసవతారకం కేన్సర్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. చికిత్స అనంతరం ఇంటికి వెళ్లే క్రమంలో ఆమె తన మెడలో ఉండాల్సిన బంగారు గొలుసు లేకపోవడాన్ని గమనించింది. చికిత్స సమయంలో ఓపీ బ్లాక్ వద్ద ఇది చోరీకి గురై ఉంటుందని భావిస్తూ బాధితురాలి తనయుడు శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మసాజ్ చేస్తూ గొలుసు కొట్టేశారని ఫిర్యాదు

బంజారాహిల్స్: బార్బర్ షాప్‌కు మసాజ్‌కు వెళ్లిన యువకుడి మెడలో నుంచి బంగారు గొలుసు చోరీకి గురైన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... టోలిచౌకి ఎండీ లైన్స్‌లో నివసించే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆదిత్య తొడలపల్లి టోలిచౌకి ఐఏఎస్ కాలనీలో ఉన్న అవిడ్స్ బార్బర్ షాప్‌కు మసాజ్ కోసం వెళ్లారు. మసాజ్ పూర్తి చేసుకున్న తర్వాత ఇంటికి వచ్చి చూడగా మెడలో ఉన్న బంగారు గొలుసు కనిపించలేదు. సుమారు రూ. 80 వేల విలువ చేసే బంగారు గొలుసును మసాజ్ చేస్తున్న సమయంలో సదరు వ్యక్తి దొంగిలించి ఉంటాడని అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'నిమ్స్ సొత్తు చోరీకి గురైతే బాధ్యత మీదే'

లక్డీకాపూల్: నిమ్స్ ఆస్పత్రిలో సొత్తు అపహరణకు గురైతే అందుకు సెక్యూరిటీ సిబ్బందే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని క్యాపిటల్ ప్రొడక్షన్ ఫోర్స్ సంస్థ ఉన్నతాధికారి హైమద్ స్పష్టం చేశారు. జీతంలో అప్రకటిత కోతలపై నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. దీనిపై నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సెక్యూరిటీ సంస్థ యాజమాన్యాన్ని ఆదేశించారు. దీంతో శుక్రవారం క్యాపిటల్ సంస్థ ఉన్నతాధికారులు సిబ్బందితో సమావేశమయ్యారు. అంతకుముందు నిమ్స్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆ సంస్థ ప్రతినిధి హైమద్ సెక్యూరిటీ సిబ్బందిను ద్దేశించి మాట్లాడుతూ... నిమ్స్ యాజమాన్యం తమకు కోత విధించినప్పుడు ఆ భారం సిబ్బందిపైనే పడుతుందన్నారు. అయితే ఈ నెల జీతంలో కోత విధించిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు యాజమాన్యం సానుకూలంగా ఉందని, త్వరలోనే ఆ వేతనాలు జమ అవుతాయని చెప్పారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం పెంచిన జీతాలను కూడా త్వరలోనే అమలులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. నిమ్స్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.వెంకటేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం చెల్లిస్తున్న రూ. 9300లలోనే ఇలా అప్రకటిత కోతలు విధిస్తూ సిబ్బందికి అన్యాయం చేయొద్దని క్యాపిటల్ సంస్థకి విజ్ఞప్తి చేశారు.

శ్రీరాంనగర్‌లో గ్యాంగ్ వార్

గంజాయి, మద్యం మత్తులో అర్ధరాత్రి పరస్పర దాడులు

రహమత్‌నగర్: బోరబండ పీఎస్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో శుక్రవారం అర్ధరాత్రి యువకులు స్ట్రీట్ ఫైట్ భయాందోళనలకు గురిచేసింది. పదుల సంఖ్యలో యువకులు ఘర్షణ పడటంతో స్థానికులు పరుగులు తీశారు. సినిమాల్లో గ్యాంగ్ వార్‌ను తలపించేలా, రెండు గ్రూపులుగా విడిపోయిన కొందరు విచ్చలవిడిగా దాడులు చేసుకోవడంతో ఈ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. శ్రీరాంనగర్ మేరాజ్ హోటల్ వద్ద ఘటన చోటు చేసుకుంది. పార్కు పక్కన ఫుట్‌పాత్‌పై గంజాయి, మద్యం సేవించిన గుర్తు తెలియని యువకుల నడుమ మాటామాట పెరిగి చివరికి ఘర్షణకు దారి తీసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘర్షణలో పలువురు యువకులకు గాయాలైనట్లు సమాచారం.

తొలగించిన కులాలను బీసీ జాబితాలో చేర్చేందుకు కృషి

బీఆర్‌ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్


తోట చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న ఆళ్ల రామకృష్ణ తదితరులు

బంజారాహిల్స్: తెలంగాణ రాష్ట్రంలో తొలగించిన బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని బీఆర్‌ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ నేతృత్వంలో జూబ్లీహిల్స్‌లోని తోట చంద్రశేఖర్ నివాసంలో ఆయనకు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలో తొలగించిన బీసీ కులాల వారు విద్య, వైద్య, సామాజిక, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక పరంగా అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, వీరంతా బడుగు బలహీనవర్గాలకు చెందినవారని, ముఖ్యంగా వీరి పిల్లలు విద్యలో బీసీ రేజర్వేషన్లు అందక తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తోట చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించి సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో తొలగించబడిన 26 బీసీ కులాలను బీసీ జాబితాలో కలిపేటట్టు ప్రయతిస్తానన్నారు. ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ... ఇటీవలే అభిప్రాయసేకరణ చేసిన తెలంగాణ బీసీ కమిషన్ రిపోర్ట్ కోసం ఎదురుచూస్తున్నామని, సాధ్యమైనంత త్వరలో సానుకూల నిర్ణయాలు వెలుబడుతాయని ఆశిస్తున్నామన్నారు. జేఏసీ నేతలు పి.వి.వి. సత్యనారాయణ, గుజ్జ రమేష్, ఎం.ఆర్.కె.రెడ్డి, టి.శ్రీనివాస్‌రావు, జె.హేమసుందర్, మురళీధర్ రావు, వేణు తదితరులు పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులను సన్మానిస్తున్న న్యాయవాదులు

'ఏపీ నాకు ఎంతో ప్రత్యేకమైంది'

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు తనపై చూపిన ప్రేమాభిమానాలు చూసి తాను చలించిపోయానని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా పనిచేసిన కాలం తన జీవితంలోనే మరిచిపోలేని సమయమని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన సందర్భంగా జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు హైకోర్టు న్యాయవాదులు శనివారం గుంటూరు పరిధిలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, పూర్వ ఏసీజే జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి ఉప్పును పండించవచ్చు





కృష్ణాజిల్లా నాగాయలంక వద్ద సముద్ర తీరంలో పెరిగిన సాలికోర్నియా మొక్కలు, వీటితో తయారుచేసిన సలాడ్స్

- సముద్ర తీరంలో మాత్రమే పెరిగే సాలికోర్నియా మొక్కలు
- వీటినుంచి ఉప్పును తీసుకోవచ్చు
- ఈ మొక్కలనే నేరుగా వంటకాల్లో వాడుకోవచ్చు
- వీటినుంచి ఇంధనం సైతం తీయొచ్చు
- ఉప్పునీటి చెరువుల్లో ఆక్వా సాగు చేసే రైతులకు కొత్త ఉపాధి

సాక్షి, అమరావతి: సాలికోర్నియా.. సముద్ర తీరం వెంబడి ఉప్పునీటి ప్రాంతాల్లో విస్తారంగా పెరిగే ఈ మొక్కలను సంప్రదాయ ఉప్పునకు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నారు. ఈ మొక్కల నుంచి ఉత్పత్తి చేసే ఇంధనాన్ని విమానాల్లో సైతం ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నారు. సముద్రతీర ప్రాంతాల్లో ఉప్పును తట్టుకుని పుష్పించే మొక్కల జాతికి చెందిన సాలికోర్నియా మొక్కల్లో 50 శాతం వరకు సోడియం క్లోరైడ్ నిండి ఉంటుంది. ఇందులోని లవణీయత సంప్రదాయ సముద్ర ఉప్పు రుచిని కలిగి ఉంటుంది. వీటి నుంచి తీసే ఉప్పును హెర్బల్ సాల్ట్, గ్రీన్ సాల్ట్‌గా పిలుస్తున్నారు.

ప్రొటీన్లు.. విటమిన్లూ ఉన్నాయ్

సాలికోర్నియా మొక్కల్లో 11 శాతం ప్రొటీన్లు, 20 శాతం ఫైబర్, జింక్, పొటాషియం, ఏ, బీ–1, బీ–12, బీ–15, సీ, ఈ విటమిన్లు అపారంగా ఉన్నాయని పరిశోధనల్లో గుర్తించారు. రక్తపోటు, మధుమేహం, గ్యాస్ట్రిక్ సంబంధిత వ్యాధులతో బాధపడే వారు ఈ గ్రీన్ సాల్ట్ తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు చాలా దేశాల్లో ఈ మొక్క నుంచి ఉత్పత్తి చేసే ఉప్పును అన్ని వంటకాల్లో వాడుతున్నారు.

సీఎస్ఎంసీఆర్ఐ సాంకేతిక సహకారం

గుజరాత్ భావనగర్‌లోని సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎస్ఎంసీఆర్ఐ) సాలికోర్నియా మొక్కల నుంచి ఉప్పు తయారు చేసే టెక్నాలజీని కనుగొంది. ప్రత్యామ్నాయ ఉప్పు తయారీకి సంబంధించిన అన్ని శాస్త్రీయ, సాంకేతిక సహాయాలను అందిస్తోంది. సాలికోర్నియా మొక్కల సాగు, కోత, మొక్కల్ని ఎండబెట్టడం, ఇతర ప్రక్రియల ద్వారా ఎకరాకు టన్ను ఉప్పు వస్తుందని సీఎస్ఎంసీఆర్ఐ చెబుతోంది. రూ.15 వేల పెట్టుబడితో రూ.25 వేలకు పైగా ఆదాయం వస్తుందని అంచనా వేసింది. ఈ మొక్కల నుంచి ఉత్పత్తి చేసే ఇంధనాన్ని సౌదీ దేశాలలో కొన్ని విమానయాన సంస్థలు ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నాయట.

ఏపీలోనూ సాగుకు అవకాశాలు

ఏపీలో 974 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఉంది. కాకినాడ, మచిలీపట్నం ప్రాంతాల్లో పెద్దఎత్తున మడ అడవులు ఉన్నాయి. వాటిల్లో సాలికోర్నియా మొక్కలు విస్తారంగా ఉన్నట్టు గుర్తించారు. ముఖ్యంగా కృష్ణా జిల్లా తీర ప్రాంతంలో ఈ మొక్కల జాడను సీఎస్ఎంసీఆర్ఐ గుర్తించింది. ఉప్పునీటి చెరువుల్లో చేపలు, రొయ్యలు సాగుచేసే రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధిగా సాలికోర్నియా మొక్కల సాగు నిలుస్తుందని చెబుతున్నారు. భవిష్యత్‌లో మంచి ఆదాయ వనరుగా ఈ మొక్కల సాగు మారే అవకాశం ఉంది.

ఈ నెల 22న 'దశాబ్ది దగా'

119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నిరసన ర్యాలీలు

- బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై 10 తలలతో కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం: టీపీసీసీ నిర్ణయం



గాంధీభవన్‌లో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి. చిత్రంలో ఠాక్రే తదితరులు

సాక్షి, హైదరాబాద్: ''తెలంగాణ రాష్ట్రం పదో ఏట అడుగుపెట్టిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ సొంత వ్యవహారం చేస్తోంది. ఈ తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇందుకోసం ఈ నెల 22న 'దశాబ్ది దగా'పేరిట రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రత్యేక నిరసన కార్యక్రమాలు చేపట్టాలి. అన్ని నియోజకవర్గాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించాలి. రావణాసురుడి రూపంలో కేసీఆర్ దిష్టిబొమ్మలను తయారు చేసి, పది వైఫల్యాల తలలు పెట్టి ఆ దిష్టిబొమ్మలను దహనం చేయాలి. తర్వాత ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించాలి..'' అని టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) నిర్ణయించింది. శనివారం గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే అధ్యక్షతన పీఏసీ సమావేశం జరిగింది. ఇందులో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ అంశాలపై చర్చించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్‌చౌదరి, విష్ణునాథ్, మన్సూర్‌అలీ ఖాన్, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, జగ్గారెడ్డి, పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పీఏసీ సభ్యులు వీహెచ్, షబ్బీర్ అలీ, మహేశ్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, సంపత్‌కుమార్, చిన్నారెడ్డి, రేణుకా చౌదరి, బలరాం నాయక్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈసారి ఎన్నికల్లో బీసీలకు ఎన్ని సీట్లు ఇస్తారో, ఏయే సీట్లు ఇస్తారో వెంటనే గుర్తించాలని పీఏసీ భేటీలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్ కోరినట్టు తెలిసింది. 2018లో చాలా సీట్లు చివరి నిమిషంలో ప్రకటించడంతో నష్టం జరిగిందని పేర్కొన్నట్టు సమాచారం. ఇక ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి పనితీరు, ప్రభావం ఆధారంగానే టికెట్లు ఇవ్వాలని, పార్టీని నమ్ముకుని ఉన్న వారికి అన్యాయం జరగకుండా చూడాలని వీహెచ్, రేణుకా చౌదరి సూచించినట్టు తెలిసింది.

పది రోజుల్లో మండల కమిటీలు

పీఏసీ భేటీ తర్వాత రేవంత్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మండల కమిటీల ఏర్పాటుపై చాలా ప్రతిపాదనలు వచ్చాయని, వీటిపై చర్చించి 10 రోజుల్లోగా ప్రకటిస్తామని చెప్పారు. 'దశాబ్ది దగా'పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు గుర్తుచేసేలా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. బీసీ డిక్లరేషన్, మహిళా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్లలో ఏయే అంశాలను చేర్చాలన్న చర్చ జరుగుతోందని చెప్పారు. సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో జాతీయస్థాయి నేతలతో కలిసి భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ఏర్పాటై ఇన్నేళ్లయినా 600 మంది అమరుల కుటుంబాలను గుర్తించలేకపోయారని, బాధ్యత లేని మంత్రుల వ్యవహార శైలితో అమరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు. కర్ణాటకలోని బీజేపీ, తెలంగాణలోని బీఆర్ఎస్‌కు దగ్గరి పోలిక ఉందని.. అక్కడ బీజేపీ 40 శాతం కమీషన్ సర్కార్ అయితే, ఇక్కడ బీఆర్ఎస్‌ది 30 శాతం కమీషన్ సర్కార్ అని రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్‌లో చేరేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారన్నారు.

అనుబంధ సంఘాల బాధ్యతలు కేటాయింపు

కాంగ్రెస్ అనుబంధ సంఘాల పర్యవేక్షణ బాధ్యతలను పలువురు టీపీసీసీ నేతలకు కేటాయిస్తూ రేవంత్ ఉత్తర్వులు జారీ చేశారు. మహేశ్‌కుమార్ గౌడ్ (సేవాదళ్, ఐఎన్‌టీయూసీ), గీతారెడ్డి (మహిళా కాంగ్రెస్), వినోద్‌రెడ్డి (యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ), మద్దుల గాల్‌రెడ్డి (ఎన్ఆర్ఐసెల్, ఓవర్సీస్)లకు బాధ్యతలను అప్పగించారు.

- టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, చావా రవి, మాణిక్‌రెడ్డి (యూటీఎఫ్), పోచయ్య (ఎస్‌టీఎఫ్), లింగారెడ్డి (డీటీఎఫ్), మురళీ (టీటీఎఫ్), గోపాల్, రఘునందన్, వెంకటయ్య, రవిశంకర్‌రెడ్డి తదితరులు గాంధీభవన్‌లో రేవంత్‌ను కలసి ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. సీపీఎస్ రద్దు, ఏటా పదోన్నతులు, బదిలీల అంశాలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెరో 45 సీట్లు

కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్ర ప్రజల అభిప్రాయంలో భారీ మార్పు వచ్చిందని, కాంగ్రెస్ నిర్వహిస్తోన్న సర్వేల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సమాన అవకాశాలు కనిపిస్తున్నాయని రేవంత్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చెరో 45 సీట్లలో గెలిచే అవకాశాలున్నాయని, 15 చోట్ల రెండు పార్టీల మధ్య గట్టి పోటీ ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌కు 37 శాతం ఓట్‌షేర్ వస్తే తమకు 35 శాతం వస్తోందని, బీజేపీ బలం 22 శాతం నుంచి 14 శాతానికి పడిపోయిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంఐఎం, బీజేపీ చెరో ఏడు చోట్ల గెలిచే అవకాశం ఉందన్నారు. పౌరహక్కుల నేత హరగోపాల్‌పై కేసును వెనక్కి తీసుకుంటామన్న ప్రకటనను తాను నమ్మడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. మోసం చేసేందుకే కేసీఆర్ కొన్ని ప్రకటనలు చేస్తుంటారన్నారు.

22న రాహుల్‌తో పొంగులేటి భేటీ?

- లేదంటే నెలాఖరులోపు సమావేశం.. జూలై మొదటి వారంలో ఖమ్మంలో సభ
- ఠాక్రేతో సమావేశమైన నాగం, కూచుకుళ్ల

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో చేరతారని భావిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈనెల 22న లేదంటే నెలాఖరులోగా ఏదో ఒక రోజు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యే అవకాశముందని తెలుస్తోంది. ఈ నెల 21న రాహుల్ విదేశీ పర్యటన ముగించుకుని ఢిల్లీ రానున్న నేపథ్యంలో ఆయనతో భేటీ తర్వాతనే పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరే విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తారని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాహుల్‌తో భేటీ అనంతరం ఖమ్మంలో జూలై మొదటి వారంలో భారీ బహిరంగ సభ నిర్వహించి పొంగులేటి, మహబూబ్‌నగర్‌లో సభ నిర్వహించి మాజీ మంత్రి జూపల్లి, వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరతారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభ కూడా ఖమ్మం వేదికగా జరగనుంది. ఖమ్మంలో జరగనున్న ఈ రెండు సభలకు రాహుల్, ప్రియాంకాగాంధీలను ఆహ్వానించాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పాదయాత్ర ముగింపు సభలో పాల్గొనాలని కోరుతూ రాహుల్, ప్రియాంకా గాంధీతో పాటు పార్టీ అధిష్టానానికి లేఖ రాశారు.

రాహుల్‌తో పొంగులేటి జూమ్ మీటింగ్?

ఇటీవల రాహుల్‌గాంధీతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జూమ్ ద్వారా మాట్లాడారనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. రాహుల్‌గాంధీ విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాతే పొంగులేటి, జూపల్లిల చేరిక తేదీలు ఖరారు కానున్నాయి.

ఠాక్రేతో నాగర్‌కర్నూల్ నేతల భేటీ

శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మాజీ మంత్రి నాగం జనార్దనరెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రేతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి పార్టీలో చేరిక, టికెట్ కేటాయింపు తదితర అంశాలపై చర్చ జరిగినట్టు తెలిసింది. భేటీ అనంతరం దామోదర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఆయన కూడా మహబూబ్‌నగర్‌లో జరిగే సభలోనే చేరనున్నట్టు తెలుస్తోంది.

బీఆర్ఎస్, బీజేపీ.. రెండూ ఒకటే

- రాష్ట్రంలో ఇతర పార్టీల ఉనికి లేకుండా చేయడమే వాటి లక్ష్యం
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



సాక్షి ప్రతినిధి, నల్లగొండ: బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయ సమీపంలోని శిబిరం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. పరస్పర విమర్శలు బీజేపీ, బీఆర్ఎస్‌లు కలసి ఆడుతున్న నాటకంలో భాగమేనని ధ్వజమెత్తారు. ఈ పార్టీలు రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీలకు ఉనికి లేకుండా చేయాలని కుట్ర పన్నాయన్నారు. ఆ పార్టీల కుట్రలను ఇప్పటికే కాంగ్రెస్ బయటపెట్టిందన్నారు. బడ్జెట్ సమావేశాలు, జాతీయ జెండా ఆవిష్కరణ వంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎప్పుడూ గవర్నర్‌తో కలిసి పాల్గొనేందుకు ఇష్టపడని కేసీఆర్ ఇప్పుడు సయోధ్య కుదుర్చుకొని, చిరునవ్వులు నవ్వుతూ గవర్నర్‌తో కలసి పోవడంతో.. కేసీఆర్ గురించి తెలంగాణ సమాజానికి పూర్తిగా అర్థమైందన్నారు. నియంతృత్వ పోకడలతో ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోదీ, కేసీఆర్‌లను వదిలించుకుంటే తప్ప తమకు స్వేచ్ఛ ఉండదని ప్రజలు గ్రహించారన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో అంతా అవినీతేనని అన్నారు. ధరణితో భూ కుంభకోణాలు, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లీజు అక్రమాలు, విలువైన భూముల అమ్మకాల్లో అవినీతి, కాళేశ్వరం అవినీతి, లిక్కర్‌స్కాం చిట్టా తమ వద్ద ఉందని మాట్లాడిన అమిత్‌షా, మోదీలు ఇప్పటివరకు కేసీఆర్‌పై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లోకి వెళ్లిన నాయకులు కేసీఆర్ అసలు స్వరూపం తెలుసుకుని పెద్దఎత్తున మళ్లీ కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమవుతున్నారన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలు పెట్టి 3 నెలలు దాటుతోందని, రాష్ట్ర ప్రజలకు సంబంధించిన గుండె చప్పుడు, వారి ఆవేదనను మీడియా సాక్షిగా తెలంగాణ సమాజానికి తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నానన్నారు. మీడియా సమావేశంలో నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ ఎంపీపీ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నగర వార్తలు

యోగా, ఆధ్యాత్మిక పుస్తకాలపై రాయితీ

సాక్షి, సిటీబ్యూరో: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రాణాయామ, యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక అంశాలపై వెలువడిన పుస్తకాలను 50 శాతం డిస్కౌంట్‌తో విక్రయించనున్నట్లు యోగసత్సంగ్ సొసైటీ ఒక ప్రకటనలో తెలిపింది. బేగంపేట్‌లోని చికోటీ గార్డెన్స్‌లో ఉన్న యోగా సత్సంగ సొసైటీ ధ్యాన కేంద్రంలో శనివారం నుంచి ఈ పుస్తకాలను అందుబాటులో ఉంచారు. వైఎస్ఎస్, ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపకులు పరమహంస యోగానంద రచించిన ఒక యోగి ఆత్మకథ, మానవుడి నిత్యాన్వేషణ, ఆత్మసాక్షాత్కారం వైపు ప్రయాణం, దివ్య ప్రణయం, వెలుతురున్న చోట తదితర పుస్తకాలు సగం ధరకే లభించనున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో భాగంగా వైఎస్ఎస్ ధ్యానకేంద్రంలో జూన్ 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. క్రియాయోగ పాఠాల గురించి మరిన్ని వివరాలకు 9441245839, 9666665328 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని నిర్వాహకులు సూచించారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చౌటుప్పల్: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతిచెందింది. ఈ ఘటన చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో శనివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని మీరాలంమండీ పరిధిలోని జగ్జీవన్ నగర్‌కు చెందిన తోకల శోభ(36) భర్త నగేష్, ఇద్దరు కుమార్తెలతో కలిసి లక్కారం గ్రామంలోని చర్చికాలనీలో కొంత కాలంగా నివాసం ఉంటున్నారు. వీరికి 19 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. నగేష్ గతంలో పాత టైర్ల వ్యాపారం చేసేవాడు. శోభ ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో స్వీపర్‌గా పనిచేస్తోంది. ఆ క్రమంలో ఈనెల 15న శోభ ఇంటి వద్దే ఉండగా భర్త, పిల్లలు, స్వగ్రామానికి వెళ్లారు. శుక్రవారం రాత్రి తన తండ్రి వద్ద తల్లికి చెందిన సెల్‌ఫోన్ ఉండడాన్ని కుమార్తె ప్రసన్న గుర్తించింది. తల్లి యోగక్షేమాలు తెలుసుకోవాలన్న ఆలోచనతో లక్కారంలోని పక్కింటి వారికి ఫోన్ చేసింది. దాంతో వారు ఇంటికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ శోభ చనిపోయి కన్పించింది. వారిచ్చిన సమాచారం మేరకు కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా మృతురాలు ఆత్మహత్యకు పాల్పడిందా, లేదంటే మరేదైనా జరిగిందా అనే విషయం తెలియరాలేదు. మృతురాలి కుమార్తె ప్రసన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ దేవేందర్ తెలిపారు.

ఓయూలో పరీక్షల విధుల పారితోషకం పెంపు



ప్రొ.రాములుకు సన్మానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో పరీక్షల విధుల పారితోషకాన్ని పెంచినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొ.రాములు శనివారం తెలిపారు. పరీక్షల విధులలో పాల్గొనే ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు పది సంవత్సరాల అనంతరం ఇన్విజిలేటర్, చీఫ్ సూపరింటెండెంట్, ప్రయోగశాలల్లో ప్రాక్టికల్స్ విధులతో పాటు జవాబు పత్రాల మూల్యాంకనం (పేపర్ వాల్యూషన్) విధుల పారితోషకాన్ని పెంచినట్లు కంట్రోలర్ వివరించారు. పరీక్షల ఇన్విజిలేటర్‌కు రూ.150 నుంచి రూ.250, చీఫ్ సూపరింటెండెంట్‌కు రూ.250 నుంచి రూ.400, సిటి అలవెన్స్ రూ.200 నుంచి రూ.300 వరకు పెంచామన్నారు. పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం (పేపర్ వాల్యూయేషన్) డిగ్రీ కోర్సులకు పేపర్‌కు రూ.15 నుంచి రూ.18 వరకు, పీజీ కోర్సులకు రూ.17 నుంచి రూ.20 వరకు, పీహెచ్‌డీ కోర్సులకు రూ.2000 నుంచి రూ.3000లకు పెంచినట్లు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల యజమానుల సంఘం నాయకులు కంట్రోలర్ రాములును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్, ఉపాధ్యక్షులు నర్సింహయాదవ్, ప్రధాన కార్యదర్శి పరమేష్, ఓయూ అధ్యక్షులు బాలకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

'ఆకాష్' విద్యార్థులకు అభినందనలు



సాక్షి, సిటీబ్యూరో: నీట్ (యు.జి) పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించిన 11 మంది విద్యార్థులను నగరంలోని పోటీపరీక్షల శిక్షణా సంస్థ ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ సీఈఓ అభిషేక్ మహేశ్వరి అభినందించారు.విద్యార్థుల అసాధారణ ప్రతిభకు ఆకాష్ బైజూస్ శిక్షణ సహకారం తోడై అద్భుత ఫలితాలను సాధించగలిగామన్నారు. భవిష్యత్తులోనూ మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షిస్తూ ఉత్తమ స్కోర్లు సాధించిన చిన్మయి, ఆదికేశవన్, అభినవ్ ఉపాధ్యాయ, శ్రావణిరెడ్డి, ప్రతీమ్ సిద్దార్థ్, అద్వైతరావు, షాజర్ కలీం, విజయ్ కులకర్ణి, నీలాంబిక, మోక్షితారెడ్డిలకు అభినందన సత్కారాలు అందజేశారు.

కల నెరవేరకుండానే 'కథ' ముగిసింది

అనుమానాస్పదంగా సినీ రచయిత మృతి



కీర్తిసాగర్ (ఫైల్)

ఫిల్మ్ నగర్: ఎన్నో సినిమా కథలు రాశాడు. ఎన్నో పాత్రలు సృష్టించాడు. ఆ పాత్రలకు ప్రాణం పోశాడు. వాటిని వెండి తెర మీద చూసి మురిసిపోదామనుకున్నాడు. కానీ పరిస్థితులు కలిసిరాక అనుకున్న లక్ష్యాన్ని సాధించలేక పోయాడు. వందలాది కథలు రాసుకున్న ఆయన 'కథ' అర్థాంతరంగా ముగిసింది. ఇది ఓ కథా రచయిత విషాద గాథ. ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాల్లోకి వెళితే...కర్నూలు జిల్లాకు చెందిన నేపల్లి కీర్తిసాగర్ (50) సినిమాల్లో కథలు రాయడంపై మక్కువతో చాలా ఏళ్ల క్రితం నగరానికి వచ్చాడు. షేక్ పేట్ పరిధిలోని ఓ పెంట్ హౌస్‌లో నివాసం ఉంటున్నాడు. సినిమా కథలతో పాటు సహాయ దర్శకుడిగా అవకాశాల కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున టెర్రస్‌పై విగత జీవిగా కనిపించాడు. ఇది గమనించిన స్నేహితుడు 108 కు సమాచారం అందించాడు. వారు వచ్చి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. గత కొంత కాలంగా సినిమాల్లో అవకాశాలు రాకపోవడంతో డిప్రెషన్‌లోకి వెళ్ళాడు. స్నేహితుడు రాధాకృష్ణ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు అతని గదికి వెళ్లి చూడగా తాను రాసుకున్న వందలాది కథలు గది నిండా ఉన్నాయి. వాటిని చూసి పోలీసులే ఆశ్చర్యపోయారు. అతని మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఎవరూ రాకపోవడంతో ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు.

కేంద్రంలో 15 లక్షల ఉద్యోగ ఖాళీలు

- భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలి
- వైఎస్ఆర్‌సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



బీసీ యువజన, నిరుద్యోగ జేఏసీ సమావేశంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

కాచిగూడ: కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 15 లక్షలకుపైగా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని వైఎస్ఆర్‌సీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన శనివారం కాచిగూడలో జరిగిన బీసీ యువజన సంఘం, నిరుద్యోగ జేఏసీ సర్వసభ్య కోర్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 72 కేంద్ర ప్రభుత్వ శాఖలలో 9 లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రిత్వ శాఖలు తాను అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా వెల్లడించాయని కృష్ణయ్య తెలిపారు. కేంద్రం నియంత్రణలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలు, ఇతర సర్వీసుల్లో మరో 6 లక్షలకు పైగా ఖాళీలు ఉన్నట్లు తెలిపాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలలోని 9 లక్షలకు పైగా ఖాళీలు ఉండగా అందులో రైల్వేలలో అత్యధికంగా 2.37 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆ తర్వాత రక్షణ రంగంలో 2.27 లక్షలకు పైగా ఉన్నాయని, హోంశాఖలో 1.28 లక్షలకు పైగా ఖాళీలు ఉన్నాయన్నారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో 90,050, రెవెన్యూ శాఖలో 76,327, సైన్స్ అండ్ టెక్నాలజీలో 8,227, గనుల శాఖలో 6,925, జల వనరులు, నది అభివృద్ధి, గంగా ప్రక్షాళన విభాగంలో 4,557, ఆరోగ్య, కుటుంబ సంక్షేమంలో 2,103 చొప్పున మొత్తం 9లక్షలకు పైగా ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఇవిగాక 1672 ఐఏఎస్ పోస్టులు, 1452 ఐపీఎస్, ఇతర సివిల్ సర్వీస్ పోస్టులు 3 వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండే 245 ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, యూనివర్సిటీలు, కేంద్ర విద్యాసంస్థలు, హయ్యర్ జ్యుడీషియరీ, రక్షణ విభాగాల్లో 6 లక్షలకు పైగా ఖాళీలు భర్తీ చేయకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. 1993 నుంచి మండల్ కమిషన్ నివేదిక ప్రకారం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, కానీ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయడం లేదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సేకరించిన సమాచారం ప్రకారం కేంద్రంలో బీసీ ఉద్యోగుల శాతం 9 వరకు ఉన్నట్లు తేలిందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత 56 శాతం జనాభా గల బీసీలకు 9 శాతం ప్రాతినిధ్యం ఉంటే ఇదెలా ప్రజాస్వామ్యమవుతుందని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, కృష్ణమాచారి, సి.రాజేందర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

– టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి



గచ్చిబౌలి: సీఎం కేసీఆర్ విజన్‌తో తొమ్మిదేళ్లలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థను లాభాల బాటలోకి తీసుకొచ్చామని టీఎస్ ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకలిప్టస్, బాంబు ప్లాంటేషన్ ద్వారా రూ.8 కోట్ల నుంచి రూ.145 కోట్లకు టర్నోవర్ పెరిగిందన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఆరు వేల ఎకరాలలో రెవెన్యూ తీసుకొచ్చే విధంగా చందనం, సీతాఫల్, ఎర్రచందనం, రోజ్ వుడ్, పనస తదితర మొక్కలు నాటుతామన్నారు. గత సంవత్సరం 130.94 హెక్టార్లలో సాండిల్ వుడ్, 35.43 హెక్టార్లలో రెడ్‌సాండిల్, 60.24 హెక్టార్లలో టేకు మొక్కలను నాటినట్లు ఆయన వివరించారు. టీఎస్ఎఫ్‌డీసీకి రెస్పాన్సిబుల్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్‌లో 'ఫారెస్ట్ స్టీవార్డ్‌షిప్ కౌన్సిల్' సర్టిఫికేషన్ దక్కిందన్నారు. బీడి కార్మికులకు బోనస్ రూ.200 కోట్లు ఆన్‌లైన్‌లో చెల్లించామని పేర్కొన్నారు. దసరాకు ముందే రాష్ట్రంలో ఏడు డివిజన్లకు నూతన కార్యాలయాలు, క్వార్టర్లు అందుబాటులోకి వస్తాయన్నారు. 5 వేల ఎకరాలలో అర్బన్ ఫారెస్ట్‌లను అభివృద్ధి చేశామన్నారు. గౌడెల్లీలో చందన వనం, తూంకుంటలో ఎదురు వనం, మంచిరేవులలో ట్రెక్ పార్క్, లాల్‌గడి మలక్‌పేట్‌లో వన దృశ్యం పేరిట అభివృద్ధి చేశామన్నారు. ఎఫ్‌డీసీ వైస్ చైర్మెన్, ఎండీ డాక్టర్ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రెండు నెలల్లో బొటానికల్ గార్డెన్‌లో సఫారీ పార్క్ అందుబాటులోకి వస్తుందన్నారు. విద్యార్థులు నేర్చుకునే విధంగా రూపొందిస్తున్న థీమ్ పార్క్‌లను ఆగస్టులో పూర్తి చేస్తామన్నారు. ఐటీ కారిడార్‌లో ఉన్న బొటానికల్ పార్కులో వాకర్స్‌కు తక్కువ ఫీజు ఉందన్నారు. గతంలో టికెట్ల ద్వార రూ.10 లక్షల రెవెన్యూ వచ్చేదని, రూ.91 లక్షలకు పెరిగిందన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం: మిథాలీరాజ్



స్పోర్ట్స్ ఉత్సవం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మిథాలీరాజ్ తదితరులు

అల్వాల్: క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మహిళా క్రికెటర్ మిథాలీరాజ్ అన్నారు. పీఎం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీం సాయి స్పోర్ట్స్ ఉత్సవం శనివారం అల్వాల్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మిథాలీరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె బ్యాటింగ్ చేసి ప్రేక్షకులను అలరించారు. టీం సాయి బృందానికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. మిథాలీరాజ్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా యువకులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్న టీంసాయి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింహ్మాగౌడ్, అనిల్‌సింగ్, అజిత్ సాయి, రవికిరణ్, రాకేష్, బీజేవైఎం నాయకులు బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

'మందకృష్ణ మాదిగ మాటలు సరికాదు'



పబ్బతి శ్రీకృష్ణ

లిబర్టీ: తెలంగాణ రాష్ట్ర పరిపాలనలో ఒకవేళ మార్పులు చెంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి అవుతారని, కాబట్టి ఆయనను ఓడించాలని హుజూర్‌నగర్ సభలో ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ ప్రకటించడాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా ఖండించారు. దళితుల ఐక్యత, హక్కుల సాధన కోసం కృషి చేయాల్సిన మందకృష్ణ దిగజారి మాట్లాడడం తగదన్నారు. శనివారం ఇక్కడి మాల మహానాడు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ హుజూర్‌నగర్ సభలో మాట్లాడుతూ.. ఒకవైపు దళితుల ఐక్యత, రాజ్యాంగ హక్కులు, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తుంటే.. దళితుల్లో చిచ్చుపెట్టేలా ఇలాంటి ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. మందకృష్ణ మాదిగ బీజేపీ జీతగాడు అని ఆయన ధ్వజమెత్తారు. ఈ వ్యాఖ్యల్ని మందకృష్ణ వెంటనే ఉపసంహరించుకోవాలని పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు.

బాత్రూంలో ఉండగా వీడియో తీసిన యువకుడి అరెస్టు

అమీర్‌పేట: మహిళ బాత్రూంలో ఉండగా వీడియో తీసిన యువకుడిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్స్‌పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం జనగాంలో అత్తగారింట్లో ఉండే ఓ గృహిణి ఎస్ఆర్‌నగర్ చిన్న గురుద్వారా వద్ద ఉండే తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. శనివారం మధ్యాహ్నం ఆమె బాత్‌రూంకు వెళ్లగా.. పక్కనే శ్రీదేవి బాయ్స్ హాస్టల్‌లో ఉండే కిరణ్ అనే యువకుడు టెర్రస్‌పైకి ఎక్కి ఎగ్జాస్ట్ ఫ్యాను వద్ద సెల్ పెట్టి వీడియో తీశాడు. దీనిని గమనించిన మహిళ చుట్టు పక్కన ఉండే వారిని అప్రమత్తం చేయడంతో యువకుడ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

నేడు ఫాదర్స్ డే

వైరల్



నాన్న పాటలు మాటలు

అంతర్జాల ప్రపంచంలో 'ఫాదర్స్ డే' సందడి మూడు నాలుగు రోజుల క్రితమే మొదలైంది. 'ఫాదర్స్ డే రోజు వినాల్సిన బాలీవుడ్ ఫేమస్ పాటలు'

'తండ్రి అడుగు జాడల్లో నడుస్తున్న కథానాయికలు'

'ఫాదర్స్ డే రోజు తండ్రితో కలిసి చూడాల్సిన సినిమాలు'...

ఇలా ఎన్నో విషయాలపై నెటిజనుల పోస్ట్‌లు చక్కర్లు కొడుతున్నాయి. వాటిలో కొన్ని...

'ఫాదర్స్ డే' రోజు వినాల్సిన పాటల విషయానికి వస్తే... అమీర్‌ఖాన్ సినిమా 'ఖయామత్ సే ఖయామత్'లోని 'పప్పా కెహ్తాహై'... అక్షయ్ కుమార్ 'బాస్' సినిమాలోని 'పితా సే హై నామ్ తేరా' 'యారా దిల్ దారా' సినిమాలోని 'హమారా పప్పా ఔర్ హమ్'... ఆలియాభట్ 'రాజీ' సినిమాలోని 'దిల్‌బరో'... ఇలా ఎన్నో పాటలు ఉన్నాయి. ఇక తెలుగు పాటల విషయానికి వస్తే 'నాన్నా నీ మనసే వెన్నా' ఆల్‌టైమ్ ఫేవరెట్. జూనియర్ ఎన్టీఆర్ 'నాన్నకు ప్రేమతో...' పాట, చిరంజీవి 'డాడీ' సినిమాలోని 'గుమ్మాడి గుమ్మాడీ', విక్రమ్ 'నాన్న' సినిమాలో 'పప్పా పప్పా' కమల్‌హాసన్ 'ఇంద్రుడు-చంద్రుడు'లో 'లాలిజో లాలీజో చెప్పవే పాపాయి'... మొదలైన పాటలు 'ఫాదర్స్ డే' రోజు వినిపించే పాటలు.


తండ్రీ కూతుళ్ల బంధాన్ని ప్రతిబింబించే 'దంగల్' 'అంగ్రేజీ మీడియం' 'పికు' 'తప్పడ్'... మొదలైన బాలీవుడ్ సినిమాల గురించి కొందరు పోస్ట్‌లు పెట్టారు.

తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న అందాల కథానాయికలు శ్రద్ధా కపూర్, అనన్య పాండే, కరీనా కపూర్, ఆలియాభట్, సోనాక్షి సిన్హా, సోనాల్ కపూర్... మొదలైన వారి గురించి ప్రశంసాపూర్వకంగా రాశారు.



నాన్న అనిల్‌కపూర్‌తో...

నాన్న నాకు ప్రపంచంలోని అత్యంత విలువైన కానుక ఇచ్చాడు. ఆ కానుక పేరు... ప్రేమ.
- సోనాల్ కపూర్



నాన్న శత్రుఘ్నసిన్హాతో...

నువ్వు ఎంచుకున్న మార్గం, నువ్వు ఏర్పర్చుకున్న అభిప్రాయం సరియైనది అనిపిస్తే ఎప్పుడూ వెనకడుగు వేయవద్దు... అని నాన్న చెప్పే మాట నాకు చాలా ఇష్టం.
- సోనాక్షి సిన్హా



నాన్న షారుఖ్‌తో...

స్కూల్లో డ్రాప్ చేసిన, పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు మెచ్చుకున్న, సరదాగా నాతో ఆడుకున్న నాన్నతో నా ప్రతీ జ్ఞాపకం అపురూపం.
- సుహానా ఖాన్



నాన్న మహేశ్‌భట్‌తో...

మా నాన్న చాలా భిన్నంగా ఆలోచిస్తారు. వాటిని అర్థం చేసుకుంటే జీవితం లోతుపాతులు అర్థం అవుతాయి. జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలి అనేది తెలుస్తుంది. పిల్లలను సినిమాలు, పార్క్‌లకు తీసుకెళ్లడమే తండ్రి బాధ్యత అని ఆయన అనుకోలేదు. చిన్న చిన్న మాటలతోనే గొప్ప విషయాలు చెప్పడం ఆయన ప్రత్యేకత.

'యూ మస్ట్ ఫెయిల్' అని ఏ తండ్రి అయినా అంటాడా? మా నాన్న అనేవాడు! ఒక్క ఫెయిల్యూర్ ఎన్ని పాఠాలు నేర్పుతుంది!!
- ఆలియా భట్



నాన్న చుంకీపాండేతో...

బాగా కష్టపడాలి. మంచి ఫలితాన్ని ఆశించాలి. ఓటమికి చేరువ అవుతున్నాను... అనే భయంలోనూ ధైర్యాన్ని కోల్పోవద్దు... అని నాన్న తరచు చెప్పేవారు.
- అనన్య పాండే



నాకు నచ్చిన ఇద్దరు పిల్లలు... మా నాన్న రణ్‌ధీర్‌కపూర్, మా అబ్బాయి జె అలీఖాన్!
- కరీనా కపూర్

చెన్నైకి చెందిన అమృద్దీన్ షేక్ దావూద్ తన తల్లి జ్ఞాపకార్థం తిరువూరుకు సమీపంలో కోట్లు వెచ్చించి మినీ తాజ్‌మహల్ నిర్మించాడు. ఈ నిర్మాణం కోసం రాజస్థాన్ నుంచి మార్బుల్స్ తెప్పించాడు. ఈ 'మినీ తాజ్‌మహల్' నిర్మాణానికి రెండు సంవత్సరాలు పట్టింది.

తండ్రి చనిపోయినప్పుడు అమృద్దీన్ వయసు 11 సంవత్సరాలు.

నాన్నలాంటి అమ్మకు ప్రేమతో... తాజ్‌మహల్





నలుగురు కూతుళ్లు, కొడుకుకు ఏ చిన్న కష్టం రాకుండా తానే తల్లీదండ్రీ అయింది అమ్మ.

తల్లి చనిపోయిన రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు అమృద్దీన్.

ఈ మినీ తాజ్‌మహల్ ఇమేజ్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

'ఈ తాజ్‌మహల్‌లో అణువణువునా తల్లిపై ప్రేమ కనిపిస్తుంది' అంటూ నెటిజనులు స్పందించారు.

బీఎండబ్ల్యూ అంటే... బ్యూటీఫుల్ మంజు వారియర్!



అందాల కథానాయిక మంజు వారియర్‌కు బైక్ రైడింగ్ సాహసాలు అంటే ఇష్టం. తాజాగా ఒక అడవిలో తన బీఎండబ్ల్యూ బైక్ రైడింగ్‌కు సంబంధించిన ఫోటోలను 'యూ గాట్ ఇట్ గర్ల్' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తే వైరల్ అయ్యాయి. సెలబ్రిటీ-నాన్ సెలబ్రిటీ అనే తేడా లేకుండా మంజు వారియర్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

'ఐరన్ గర్ల్ ఆఫ్ సౌత్ ఇండియా' 'వావ్ అమేజింగ్. కీప్ ఇట్ అప్'లాంటి ప్రశంసల మాట ఎలా ఉన్నా, కొద్దిమంది మాత్రం మంజూకు జాగ్రత్తలు కూడా చెప్పారు.

'నేను కూడా రైడర్‌ని. మీకు ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నాను. ఫుల్‌ఫేస్ హెల్మెట్ ధరించండి' అని శ్రీరామ్‌గోపాలక్రిష్టన్ అనే యూజర్ సలహా ఇచ్చారు. మరి కొందరు ఫారెస్ట్ ఏరియాలో ఎలాంటి రైడింగ్ బూట్స్ ధరించాలనే దాని గురించి చెప్పారు. బైక్ రైడింగ్‌లో మంజు వారియర్‌కు హీరో అజిత్ స్ఫూర్తి. ఆయనతో కలిసి బైక్ రైడింగ్ చేస్తుంటుంది.

127 గంటలు... డ్యాన్స్!

127 గంటల లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కింది మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాకు చెందిన సృష్టి జగ్‌తాప్. తన గిన్నిస్ లక్ష్యం కోసం ఎన్నో నెలలపాటు కష్టపడింది సృష్టి. రాత్రి పదికి పడుకొని తెల్లవారుజామున మూడుగంటలకే నిద్ర లేచేది. నాలుగు గంటలు ధ్యానం, ఆరు గంటల పాటు కథక్ నృత్యం సాధన చేసేది. మూడు గంటల పాటు రకరకాల వ్యాయామాలు చేసేది. నృత్యం ద్వారా ప్రపంచ వేదికపై భారతీయతను ప్రతిఫలించాలనేది తన కలగా చెబుతుంది సృష్టి.



హెల్త్

ఎవాస్క్యులార్ నెక్రోసిస్ అంటే?



మన దేహంలోని నడుము భాగంలో కటి ఎముకలో రెండు గిన్నెల (సాకెట్స్) వంటి ఖాళీ భాగాలుంటాయి. ఆ రెండింటిలో తొడ ఎముక చివరన బంతిలా గుండ్రంటి భాగం (బాల్) సరిగ్గా అమరి ఉంటుంది. ఈ బంతి వంటి భాగాన్ని 'ఫీమోరల్ హెడ్' అంటారు. గిన్నె వంటి భాగంలో బంతి అమరి ఉండటం వల్లనే దీన్ని బంతి గిన్నె కీలుగా చెబుతారు. ఈ నిర్మాణమూ, ఈ అమరికే మనల్ని నిలబెడుతుంది, నిటారుగా ఉంచుతుంది, కదిలేందుకు ఉపకరిస్తుంది. కొంతమందిలో తొడ ఎముక చివర్న ఉండే ఆ బంతి వంటి భాగానికి ఆహారం, పోషకాలు, ఆక్సిజన్ అందక చచ్చుబడినట్లుగా అవుతుంది. ఆ కండిషన్‌ను 'ఎవాస్క్యులార్ నెక్రోసిస్' అంటారు. అలా అయినప్పుడు దాన్ని చక్కదిద్దడానికి తుంటి ఎముక సర్జరీ చేయాల్సి వస్తుంది. భారత్‌లోని తుంటి ఎముక సర్జరీల్లో ఈ కారణంగా జరిగేవే చాలా ఎక్కువ. ఈ ఎవాస్క్యులార్ నెక్రోసిస్ గురించి అవగాహన కోసమే ఈ కథనం.

తొడ ఎముకలోని బంతి వంటి భాగం (ఫీమోరల్ హెడ్) చచ్చుబడిపోయిపోవడం వల్ల వచ్చే ఎవాస్క్యులార్ నెక్రోసిస్ కేసులు ఇటీవల ఎక్కువగా వస్తున్నాయి. ఇలా చచ్చుబడ్డాక తుంటి ఎముక కూడా క్రమంగా అరుగుతూ ఉంటుంది. గతంలో (ఇప్పటికీ) ఏ మూత్రపిండాల జబ్బుల కారణంగానో లేదా ఏ ఇతర ఆరోగ్య సమస్యల వల్లనో స్టెరాయిడ్స్ ఎక్కువగా వాడినప్పుడు ఎవాస్క్యులార్ నెక్రోసిస్‌కు దారితీయడానికి అవకాశాలు ఎక్కువ. అయితే ఇటీవల కోవిడ్-19 వచ్చినప్పుడు స్టెరాయిడ్స్‌తో చికిత్స చేయడం చాలా ముమ్మరంగా జరగడంతో 20 - 30 ఏళ్ల వారిలో సైతం ఈ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. వీళ్లలోనూ యువతులతో పోలిస్తే యువకులే ఎవాస్క్యులార్ నెక్రోసిస్‌కు ఎక్కువగా గురవుతున్నారు (యువకులు, యువతుల నిష్పత్తి 3 : 2గా ఉంది). ఈమధ్య ఈ కేసులు గతంతో పోలిస్తే ఐదు నుంచి పదింతలు ఎక్కువ కావడం ఆందోళన కలిగించే అంశం.

చికిత్స

ఎవాస్క్యులార్ నెక్రోసిస్ సమస్య స్టేజ్-1, స్టేజ్-2, స్టేజ్-3, స్టేజ్-4 అనే నాలుగు దశల్లో జరుగుతుంది. అంటే... ఫీమోరల్ హెడ్ అనే బంతి లాంటి నిర్మాణానికి ఏమేరకు రక్తసరఫరా, పోషకాలు, ఆక్సిజన్ తగ్గుతాయనే అంశాన్ని బట్టి ఎవాస్క్యులార్ నెక్రోసిస్ తీవ్రత, స్టేజ్ అనేవి ఆధారపడి ఉంటాయి.

ఎందుకు వస్తుందంటే...?

● ఏదైనా ప్రమాదంలోగానీ లేదా ఏదైనా కారణంతో తుంటి ఎముకకు గాయం కావడం. ఎసెటాబ్యులర్ ఫ్రాక్చర్ (అంటే బాల్ అండ్ సాకెట్ ప్రాంతంలోని స్కెలిటల్ స్ట్రక్చర్‌లో ఎక్కడైనా ఫ్రాక్చర్ కావడం) వంటి కారణాలతో ఫీమోరల్ హెడ్‌కు రక్తసరఫరా సరిగా జరగకపోవడం. ● ఇతర ఆరోగ్య సమస్యలను మాయం చేయడానికి స్టెరాయిడ్స్ వాడాల్సి రావడంతో... ఆ దుష్ప్రభావం ఫీమోరల్ హెడ్‌పై పడి, దానికి పోషకాలు, ఆక్సిజన్ ఆగిపోవడం. ● ముందుగా చెప్పుకున్నట్లు కోవిడ్ సమయంలో కొందరు రోగులను ప్రాణాపాయం నుంచి రక్షించేందుకు స్టెరాయిడ్స్ ఎక్కువగా వాడాల్సి రావడం... రెండేళ్ల తర్వాత ఆ దుష్ప్రభావాలు ఈ రూపంలో ఇప్పుడు కనిపించడం. ● కొన్ని సందర్భాల్లో నిర్దిష్టంగా ఏ కారణమూ కనిపించకుండా కూడా ఈ పరిణామం చోటు చేసుకోవచ్చు.

చికిత్స స్టేజ్-1, స్టేజ్-2 లలో...

సాధారణంగా స్టేజ్-1, స్టేజ్-2 లలో ఫీమోరల్ హెడ్ కొంతవరకు నొక్కుకుపోయినట్లుగా కావడంతో దానికి మందులతోనే చికిత్స చేస్తారు. ఇలా ఫీమోరల్ హెడ్ నొక్కుకుపోవడంతో కొంతమంది బాధితుల్లో చాలా తీవ్రమైన నొప్పి, కదలలేకపోవడం, కుంటటం వంటివి జరుగుతుంటే తొలిదశలో 'కోర్ డికంప్రెషన్' అనే శస్త్రచికిత్స చేస్తారు. దీంతోపాటు దెబ్బతిన్న / నశించిపోయిన అక్కడి కణాలు తిరిగి పుట్టేందుకు స్టెమ్‌సెల్స్‌ను పంపించి చికిత్స అందిస్తారు. అయితే ఈ తరహా 'కోర్ డి-కంప్రెషన్' శస్త్రచికిత్స గానీ, స్టెమ్ సెల్ థెరపీగానీ అందరిలోనూ ఒకే లాంటి ఫలితాలు ఇవ్వదు. కేవలం 65% మాత్రమే సక్సెస్ రేటు ఉంటుంది. అందునా ఫీమోరల్ హెడ్ పూర్తిగా దెబ్బతినక ముందు మాత్రమే ఈ 'కోర్ డి-కంప్రెషన్' శస్త్రచికిత్స సాధ్యమవుతుంది.

చికిత్స స్టేజ్-3, స్టేజ్-4 లలో...

స్టేజ్-3, స్టేజ్-4 స్థాయి బాధితుల్లో సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం, ఫీమోరల్ హెడ్ అనే ఆ బాల్ పూర్తిగా దెబ్బతినడంతో 'హిప్ రీప్లేస్‌మెంట్' అనే తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స అవసరమవుతుంది. పైగా ఆ దశలో ఆ శస్త్రచికిత్స తప్పక అవసరం. ఒకవేళ సరైన సమయంలో చికిత్స జరగకపోతే అది ఆ తర్వాత 'ఆస్టియో ఆర్థరైటిస్' అనే ఎముకల తీవ్రమైన అరుగుదల, అవి బోలుగా మారిపోవడం వంటి కండిషన్స్ ఏర్పడతాయి. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో 20, 30 ఏళ్ల యువత 'ఎవాస్క్యులార్ నెక్రోసిస్' బారిన పడుతున్న తరుణంలో, ఈ వయసువాళ్లను కదల్లేకుండా ఒకే చోట కుదురుగా ఉంచే పరిస్థితులు ఉండవు. అది సరికాదు కూడా. ఇప్పుడు అందుబాటులో ఉన్న సాంకేతికత, తుంటి ఎముక మార్పిడికి దోహదపడేందుకు వాడే సిరామిక్, పాలీ సిరామిక్ వంటి నాణ్యమైన పదార్థాలు, రోబోటిక్ సర్జరీ వంటి ప్రక్రియల వల్ల ఈ యువత బాగా కోలుకునేలా చేసే అవకాశాలున్నాయి. ఎవాస్క్యులార్ నెక్రోసిస్ రాకమునుపు ఉన్న పరిస్థితే పునరావృతమయ్యేలా, నొప్పి ఏమాత్రం లేకుండా పూర్తిగా బాసిపట్లు వేసుకుని కూర్చునేలా చేయగలగడం ఇప్పుడు సాధ్యమే. అయితే లక్షణాలు కనిపించగానే, ముందు దశల్లోనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం.

నిర్ధారణ

ఎవాస్క్యులార్ నెక్రోసిస్‌కు సంబంధించిన లక్షణాలు కనిపించినప్పుడు... వారికి ఎక్స్-రే, ఎమ్మారై స్కాన్ పరీక్షలు చేసి, ఎవాస్క్యులార్ నెక్రోసిస్‌ను నిర్ధారణ చేస్తారు.

లక్షణాలు...

● తుంటి ఎముక ప్రాంతంలో, గజ్జల్లో నొప్పి రావడం. ● తుంటి ప్రాంతంలో తీవ్రమైన నొప్పితో నడకకష్టం కావడం. ● కొన్ని సందర్భాల్లో కనీసం నిలబడలేకపోవడం లేదా ఏమాత్రం కదల్లేకపోవడం. ● ఎక్కువ సేపు కూర్చుని, ఆ తర్వాత నిలబడ్డప్పుడు కీళ్లు స్టిఫ్‌గా అయినట్లు అనిపించడం. ● నడిచే సామర్థ్యం క్రమక్రమంగా తగ్గిపోతుండటం.... ఎక్కువ దూరం నడవలేక కుంటుతున్నట్లుగా నడవడం. ● వ్యాధి బాగా ముదిరాక... పై కారణాలతో బాధితులు తమ రోజువారీ పనులు కూడా చేసుకోలేకపోవడం.



నివారణ

నిజానికి దీనికి నివారణ అంటూ లేదు. ఎందుకంటే ఫీమోరల్ హెడ్‌గా పేర్కొనే ఆ బాల్ వంటి ప్రాంతానికి రక్తప్రసరణలో అంతరాయం కలగడం లేదా ఆగిపోయాక మాత్రమే లక్షణాలు బయటపడతాయి. అందుకే ముందుగా నివారణ అన్నది సాధ్యం కాదు. అయితే స్టెరాయిడ్స్ ఎక్కువగా తీసుకునేవారిలో ఇది కనిపిస్తుందన్న అంశాన్ని బట్టి... ఈ విషయంలో కాస్త నియంత్రణ పాటిస్తే నివారణకు కొంతవరకు అవకాశం ఉంటుంది. ఉదాహరణకు... స్టెరాయిడ్స్ తీసుకునే బాధితులు రోజుకు 20 మి.గ్రా. నుంచి 30 మి.గ్రా. వాడేవారూ, అలాగే చాలాకాలం పాటు స్టెరాయిడ్స్ తీసుకోవాల్సిన అవసరం ఉన్నవారు తమ ఫిజీషియన్‌ను సంప్రదించి, మున్ముందు తమకు హానికరం కాని మోతాదుల్లో మాత్రమే స్టెరాయిడ్స్ తీసుకునేలా జాగ్రత్త వహించవచ్చు.



డాక్టర్ కృష్ణ కిరణ్
సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్

ప్యాంక్రియాటైటిస్ వస్తే?

దేహంలోని జీవక్రియల్లో ప్యాంక్రియాస్ (క్లోమ గ్రంధి)ది కీలక పాత్ర. దీని నుంచి అవసరమైనప్పుడు రక్తంలోని గ్లూకోజ్ నుంచి శక్తిని తీసుకుని వినియోగించుకునేలా, అలాగే అవసరం లేనప్పుడు అదే మళ్లీ అదే గ్లూకోజ్‌ను రక్తం నుంచి తొలగించి, కాలేయంలో భద్రపరచుకునేలా హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. అవసరమైనప్పుడు శక్తిని తీసుకునేందుకు గ్లూకగాన్, అవసరం లేనప్పుడు మళ్లీ నిల్వ చేసుకునేందుకు ఇన్సులిన్ అనే హార్మోన్లను ఈ ప్యాంక్రియాస్ గ్రంధి ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇన్సులిన్ లోపం వల్లనే డయాబెటిస్ వస్తుందన్న సంగతి తెలిసిందే. ఇది సొమాటోస్టాటిన్ అనే హార్మోన్‌ను కూడా ఉత్పత్తి చేస్తుంది. ప్యాంక్రియాస్ గ్రంధి నుంచి ఓ చిన్న గొట్టం ద్వారా జీర్ణప్రక్రియకు అవసరమైన క్లోమ రసం కూడా వచ్చి చిన్నపేగుల దగ్గర కలుస్తుంది.

ఏవైనా కారణాల వల్ల ఈ క్లోమరసం తాలూకు స్రావాల్లోని ప్రోటీన్లు ఉండల్లాగా మారి, క్లోమరసాన్ని తీసుకెళ్లే గొట్టానికి అడ్డుపడ్డప్పుడు ప్యాంక్రియాస్ గ్రంథికి ఇన్ఫెక్షన్ రావచ్చు. కొన్నిసార్లు ప్యాంక్రియాస్ గ్రంథిలోనే రాళ్లలా ఏర్పడవచ్చు. ఇలా జరగడాన్ని 'ప్యాంక్రియాటైటిస్' అంటారు. నిజానికి ఇది అంత ప్రాణాంతకం కానప్పటికీ, కొందరిలో మాత్రం తీవ్రమైన నొప్పి కలిగిస్తుంది. అలాంటి సందర్భాల్లో మాత్రమే దీనికి చికిత్స అవసరమవుతుంది.

లక్షణాలు : ▸ తిన్నది జీర్ణం కాకపోవడం ▸ ఏదైనా తిన్నవెంటనే కడుపులో తీవ్రమైన మంట, నొప్పి ▸ స్వల్పంగా జ్వరం ▸ పొట్టభాగం ఎడమవైపున పైభాగంలో లేదా మధ్య భాగంలో నొప్పి మొదలై కొన్ని సందర్భాల్లో అది వీపుకు వైపునకు పాకుతుండటం ▸ కామెర్లు ▸ పొట్ట ఉబ్బరం ▸ వాంతి అవుతున్నట్లు అనిపిస్తుండం (వికారం) ▸ కొందరిలో విరేచనాలు కావడం ▸ కడుపుపైన తాకితే భరించలేనంత బాధ (టెండర్‌నెస్) ▸ కొందరిలో కళ్లు తిరుగుతున్నట్లుగా అనిపించడం... వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే కొందరిలో ఎలాంటి లక్షణాలూ ఉండవు.

కారణాలు : ఏ కారణం లేకుండానే పాంక్రియాస్‌లో రాళ్ల వంటివి రావడం జరుగుతుంది. అయితే కొందరిలో మితిమీరిన మద్యపానం చాలావరకు పాంక్రియాటైటిస్‌కు కారణమవుతుంది.

నిర్ధారణ పరీక్షలు : బాధితులకు కొన్ని రక్తపరీక్షలు, సీరమ్ లైపేజ్ పరీక్షలు, సీటీ స్కాన్ లేదా ఎమ్మారై స్కాన్, ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్, ప్యాంక్రియాటిక్ ఫంక్షన్ టెస్ట్ వంటి పరీక్షలు చేసి, పాంక్రియాస్ నుంచి వచ్చే నాళం ఎంత దెబ్బతిన్నదీ, ఆ గ్రంథి ఏ మేరకు ఉబ్బి ఉంది అన్న విషయాలు తెలుసుకుని చికిత్స ప్రారంభిస్తారు.

చికిత్స : పాంక్రియాటైటిస్ తీవ్రత చాలా తక్కువగా ఉంటే కొన్ని రకాల మందులతో దాన్ని తగ్గించడానికి డాక్టర్లు ప్రయత్నిస్తారు. మందులతో తగ్గనప్పుడు తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇటీవల ల్యాపరోస్కోపిక్ / కీహోల్ శస్త్రచికిత్సలతో కడుపుపై కత్తితో కోయకుండానే, చిన్నపాటి గాట్లతోనే శస్త్రచికిత్స చేసి, ప్యాంక్రియాస్ గ్రంథిలోని దెబ్బతిన్న ప్రాంతాన్ని తొలగించే అవకాశం ఉంది. దీనివల్ల హాస్పిటల్‌లో ఉండాల్సిన సమయం, ఇతర ఇన్ఫెక్షన్లు, సర్జరీ తర్వాత వచ్చే దుష్పరిణామాలు బాగా తగ్గిపోతాయి.





డా. వి. పవన్ కుమార్
సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్

మెడి టిప్

మెడ పట్టేసినప్పుడు... త్వరగా నార్మల్ కావాలంటే?

నిద్రలో మెడపట్టేయడం చాలామందికి అనుభవంలోకి వచ్చే విషయమే. అలాగే ప్రయాణాల్లో మెడను అసహజ భంగిమలో ఉంచి వాహనాల్లో నిద్రపోయేవారిలో కూడా ఇది కనిపిస్తుంది. మెడ పట్టేయడాన్ని ఇంగ్లిష్‌లో రై నెక్ అంటారు. మెడపట్టేసినప్పుడు ఆ పరిస్థితి త్వరగా నార్మల్ అయ్యేందుకు పాటించాల్సిన సూచనలివి...



✦ నిద్రలో చాలా పలచటి తలగడను వాడుతూ దాన్ని మెడ భాగంలోనే కాకుండా... భుజాల వరకు సపోర్ట్‌గా ఉంచాలి. తలగడకు బదులుగా మెత్తటి టర్కీ టవల్‌నూ గుండ్రంగా చుట్టి (రోల్ చేసి) మెడ కింద సపోర్ట్‌గా ఉంచవచ్చు. ✦ మెడ మీద భారం పడేలా ఎక్కువ బరువున్న వాటిని అకస్మాత్తుగా ఎత్తకూడదు. ఇలా చేయడం వల్ల నొప్పి ఇంకా పెరుగుతుంది. ✦ కొందరు సెలూన్స్‌లో మెడను రెండువైపులా విరిచేసినట్లుగా టక్కున తిరిగేలా చేస్తుంటారు. ఇలా ఎంతమాత్రమూ చేయకూడదు. ✦ నొప్పి మరీ ఎక్కువగా ఉంటే ప్రమాదకరం కాని నొప్పినివారణ మందును రెండు రోజుల పాటు వాడవచ్చు. అప్పటికీ తగ్గకపోతే ఒకసారి డాక్టర్‌ను సంప్రదించాలి.



పోరాడి ఓడిన బోపన్న-ఎబ్డెన్ జోడీ

బాస్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ రోహన్ బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ పోరాటం ముగిసింది. జర్మనీలోని స్టుట్‌గార్ట్‌లో శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ ద్వయం 6-7 (6/8), 7-6 (14/12), 4-10తో 'సూపర్ టైబ్రేక్'లో కెవిన్ క్రావిట్జ్-టిమ్ ప్యుయెట్జ్ (జర్మనీ) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. గంటా 52 నిమిషాలపాటు జరిగిన ఈ పోరులో బోపన్న-ఎబ్డెన్ జంట 15 ఏస్‌లు సంధించింది. తొలి రెండు సెట్‌లలో రెండు జోడీలు తమ సర్వీస్‌లను కాపాడుకున్నాయి. నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో మాత్రం జర్మనీ ద్వయం పైచేయి సాధించింది. సెమీస్‌లో ఓడిన బోపన్న-ఎబ్డెన్‌లకు 11,910 యూరోల (రూ. 10 లక్షల 69 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

తెలుగు టాలన్స్ జోరు



జైపూర్: ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్)లో హైదరాబాద్‌కు చెందిన తెలుగు టాలన్స్ జట్టు అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ 33-22 పాయింట్ల తేడాతో రాజస్తాన్ పేట్రియాట్స్ జట్టును ఓడించింది. కైలాష్ పటేల్ ఏడు గోల్స్ చేయగా... దవిందర్ భుల్లర్ ఐదు గోల్స్ సాధించి తెలుగు టాలన్స్ విజయంలో కీలకపాత్ర పోషించారు. దవిందర్‌కు 'మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్' అవార్డు దక్కించుకున్నాడు. కంకణాల అభిషేక్ రెడ్డి యజమానిగా ఉన్న తెలుగు టాలన్స్ జట్టుకిది ఐదో విజయం కావడం విశేషం. ఆరు జట్లు పాల్గొంటున్న ఈ లీగ్‌లో ఏడు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తెలుగు టాలన్స్ పది పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరో మ్యాచ్‌లో మహారాష్ట్ర ఐరన్‌మెన్ 33-32తో గర్విత్ గుజరాత్ జట్టును ఓడించి 12 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

సెమీస్‌లో భారత్ 'ఎ'

హాంకాంగ్: ఎమర్జింగ్ కప్ ఆసియా అండర్-23 మహిళల టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత 'ఎ' జట్టు సెమీఫైనల్ చేరింది. భారీ వర్షం కారణంగా భారత్ 'ఎ', పాకిస్తాన్ 'ఎ' జట్ల మధ్య శనివారం జరగాల్సిన గ్రూప్ 'ఎ' లీగ్ మ్యాచ్ రద్దయింది. దాంతో రెండు జట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. లీగ్ మ్యాచ్‌లు ముగిశాక భారత్, పాక్ జట్లు నాలుగు పాయింట్లతో గ్రూప్ 'ఎ' నుంచి సెమీఫైనల్‌కు చేరాయి. గ్రూప్ 'బి' నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లకు సెమీఫైనల్ బెర్త్‌లు ఖరారయ్యాయి. సోమవారం జరిగే సెమీఫైనల్స్‌లో శ్రీలంకతో భారత్; బంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ తలపడతాయి.

ఫైనల్లో సాత్విక్-చిరాగ్ జోడీ



ప్రపంచ చాంపియన్‌షిప్‌లో... ఆసియా చాంపియన్‌షిప్‌లో... కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించి తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న భారత బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మరో అతి గొప్ప టైటిల్‌కు విజయం దూరంలో నిలిచింది. ప్రతిష్టాత్మక ఇండోనేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం ఫైనల్లోకి దూసుకెళ్లింది. వరల్డ్ టూర్ సూపర్-1000 స్థాయి టోర్నీలో ఈ జంట టైటిల్ పోరుకు అర్హత సాధించడం ఇదే తొలిసారి.

చిరాగ్, సాత్విక్ విజయ సంబరం

- టైటిల్‌కు విజయం దూరంలో భారత ద్వయం
- సెమీస్‌లో కొరియా జంటపై అద్భుత విజయం
- సింగిల్స్‌లో ముగిసిన ప్రణయ్ పోరు

జకార్తా: అంచనాలకు మించి రాణిస్తూ భారత బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ఇండోనేసియా ఓపెన్ టోర్నీలో ఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి 67 నిమిషాల్లో 17-21, 21-19, 21-18తో మిన్ హిక్ కాంగ్-సియో సెంగ్ జె (దక్షిణ కొరియా) జంటను ఓడించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్, మహారాష్ట్ర ప్లేయర్ చిరాగ్ శెట్టి వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. నేడు జరిగే ఫైనల్లో ప్రపంచ మూడో ర్యాంక్ ఆరోన్ చియా-సో వుయ్ యిక్ (మలేసియా) జోడీతో సాత్విక్-చిరాగ్ ద్వయం తలపడుతుంది. అయితే ఇప్పటి వరకు ఆరోన్ చియా-సో వుయ్ యిక్‌లతో ఎనిమిదిసార్లు తలపడిన సాత్విక్-చిరాగ్ జంట ఒక్కసారి కూడా గెలవలేదు. తొమ్మిదో ప్రయత్నంలోనైనా సాత్విక్-చిరాగ్ విజయం సాధిస్తారో లేదో వేచి చూడాలి.



ప్రణయ్

భారత కాలమానం ప్రకారం సాత్విక్-చిరాగ్ జోడీ ఫైనల్ మ్యాచ్ మధ్యాహ్నం ఒంటి గంటకు మొదలయ్యే అవకాశముంది. ఫైనల్ మ్యాచ్‌లన్నీ స్పోర్ట్స్-18 చానెల్‌లో, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత నంబర్‌వన్ హెచ్‌ఎస్ ప్రణయ్ పోరాటం ముగిసింది. ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్)తో జరిగిన సెమీఫైనల్లో ప్రణయ్ 15-21, 15-21తో ఓడిపోయాడు. సెమీఫైనల్లో నిష్క్రమించిన ప్రణయ్‌కు 17,500 డాలర్ల (రూ. 14 లక్షల 33 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 8400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

8 జీడబ్ల్యూఎఫ్ టూర్ టోర్నీలలో సాత్విక్-చిరాగ్ జోడీ ఫైనల్ చేరడం ఇది ఎనిమిదోసారి. ఐదు టోర్నీలలో నెగ్గిన సాత్విక్-చిరాగ్, రెండు టోర్నీలలో రన్నరప్‌గా నిలిచారు.

ఈ సీజన్‌లో గొప్ప ఫామ్‌లో ఉన్న సాత్విక్-చిరాగ్ మరోసారి మెరిశారు. కొరియా జోడీపై గతంలో రెండుసార్లు నెగ్గిన సాత్విక్-చిరాగ్‌కు ఈసారి గట్టిపోటీ లభించింది. తొలి గేమ్‌ను కోల్పోయిన భారత జంట రెండో గేమ్‌లో నెమ్మదిగా తేరుకుంది. ఆరంభంలోనే 4-0తో ముందంజ వేసి ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని నిలబెట్టుకొని గేమ్‌ను దక్కించుకుంది. నిర్ణాయక మూడో గేమ్‌లో ఆరంభంలో రెండు జోడీలు ప్రతి పాయింట్‌కు హోరాహోరీగా పోరాడాయి. స్కోరు 5-5తో సమంగా ఉన్నపుడు సాత్విక్-చిరాగ్ ఒక్కసారిగా చెలరేగి వరుసగా ఏడు పాయింట్లు గెలిచి 12-5తో ఆధిక్యంలోకి వచ్చింది. అయితే కొరియా జంట పట్టుదలతో ఆడి స్కోరును 16-16 వద్ద సమం చేసింది. ఈ దశలో సాత్విక్-చిరాగ్ సంయమనం కోల్పోకుండా ఆడి వరుసగా మూడు పాయింట్లు నెగ్గి 19-16తో ఆధిక్యంలోకి వచ్చింది. ఆ తర్వాత రెండు పాయింట్లు కోల్పోయిన భారత జోడీ వెంటనే రెండు పాయింట్లు నెగ్గి గేమ్‌తోపాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.

జ్యోతికి రెండో స్వర్ణం

100 మీటర్ల హర్డిల్స్‌లోనూ విజేత



భువనేశ్వర్: జాతీయ సీనియర్ అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ రెండో స్వర్ణ పతకంతో మెరిసింది. శుక్రవారం 100 మీటర్ల విభాగంలో బంగారు పతకం నెగ్గిన జ్యోతి... శనివారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ రేసులోనూ విజేతగా నిలిచి తన ఖాతాలో రెండో పసిడి పతకాన్ని జమ చేసుకుంది. విశాఖపట్నం జిల్లాకు చెందిన 23 ఏళ్ల జ్యోతి అందరికంటే వేగంగా 12.92 సెకన్లలో గమ్యానికి చేరి అగ్రస్థానాన్ని దక్కించుకుంది. తెలంగాణ అమ్మాయి అగసార నందిని (13.55 సెకన్లు) కాంస్య పతకాన్ని గెల్చుకుంది. మహిళల 4×100 మీటర్ల రిలే ఫైనల్లో జ్యోతి యర్రాజీ, భగవతి భవాని యాదవ్, బొడ్డపల్లి దుర్గా, చెలిమి ప్రత్యూషలతో కూడిన ఆంధ్రప్రదేశ్ బృందం (46.61 సెకన్లు) రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది. మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన అగసార నందిని 5703 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఆసియా క్రీడల అర్హత ప్రమాణాన్ని (5654 పాయింట్లు) కూడా అధిగమించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సౌమ్య మురుగన్ (5323 పాయింట్లు) కాంస్యం సాధించింది.

ఖ్వాజా సెంచరీ: ఆస్ట్రేలియా 311/5

ఇంగ్లండ్‌తో 'యాషెస్' తొలి టెస్టు



బర్మింగ్‌హామ్: ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా (279 బంతుల్లో 126 బ్యాటింగ్; 14 ఫోర్లు, 2 సిక్స్‌లు) మొండి పట్టుదలతో ఆడటంతో... ఇంగ్లండ్‌తో జరుగుతున్న యాషెస్ సిరీస్ తొలి టెస్టులో ఆస్ట్రేలియా కోలుకుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 94 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 311 పరుగులు సాధించింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరు (393/8 డిక్లేర్డ్)కు ఆస్ట్రేలియా మరో 82 పరుగుల దూరంలో ఉంది. ఖ్వాజాతో కలిసి అలెక్స్ క్యారీ (80 బంతుల్లో 52 బ్యాటింగ్; 7 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో క్రీజులో ఉన్నాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 14/0తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియాను ఇంగ్లండ్ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ దెబ్బ కొట్టాడు. ఇన్నింగ్స్ 11వ ఓవర్‌లో తొలి రెండు బంతుల్లో డేవిడ్ వార్నర్ (27 బంతుల్లో 9; 2 ఫోర్లు), లబుషేన్ (0)లను బ్రాడ్ అవుట్ చేశాడు. కాసేపటికి స్టీవ్ స్మిత్ (59 బంతుల్లో 16) కూడా పెవిలియన్ చేరడంతో ఆస్ట్రేలియా 67 పరుగులకే మూడు వికెట్లు చేజార్చుకొని కష్టాల్లో పడింది. ఈ దశలో ట్రావిస్ హెడ్ (63 బంతుల్లో 50; 8 ఫోర్లు, 1 సిక్స్)తో ఖ్వాజా నాలుగో వికెట్‌కు 81 పరుగులు... గ్రీన్ (68 బంతుల్లో 38; 4 ఫోర్లు, 1 సిక్స్)తో ఐదో వికెట్‌కు 72 పరుగులు జత చేసి ఆదుకున్నాడు. గ్రీన్ అవుటయ్యాక వచ్చిన క్యారీ ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. ఖ్వాజాతో ఆరో వికెట్‌కు అజేయంగా 91 పరుగులు జోడించాడు.

546 పరుగుల తేడాతో...

బంగ్లాదేశ్ భారీ విజయం

మిర్పూర్: ఆద్యంతం ఆధిపత్యం కనబరిచిన బంగ్లాదేశ్ జట్టు తమ టెస్టు క్రికెట్ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. అఫ్గానిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో లిటన్ దాస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ ఏకంగా 546 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది. 662 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన అఫ్గానిస్తాన్ 33 ఓవర్లలో 115 పరుగులకే కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోరు 45/2తో ఆట నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన అఫ్గానిస్తాన్ మరో 70 పరుగులు జోడించి మిగతా ఎనిమిది వికెట్లను కోల్పోయింది. బంగ్లాదేశ్ బౌలర్లు తస్కిన్ అహ్మద్ (4/37), షోరిఫుల్ ఇస్లాం (3/28) అఫ్గానిస్తాన్‌ను దెబ్బ తీశారు. రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన బంగ్లాదేశ్ బ్యాటర్ నజ్ముల్ హుస్సేన్ షాంతో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు గెల్చుకున్నాడు. మొత్తం టెస్టు క్రికెట్ చరిత్రలో పరుగుల తేడా పరంగా బంగ్లాదేశ్‌ది మూడో అతి పెద్ద విజయం కావడం విశేషం. ఈ జాబితాలో ఇంగ్లండ్ (1928లో ఆస్ట్రేలియాపై 675 పరుగుల తేడాతో గెలుపు), ఆస్ట్రేలియా (1934లో ఇంగ్లండ్‌పై 562 పరుగుల తేడాతో గెలుపు) జట్లు తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.





జింబాబ్వేలో నేటి నుంచి వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్ టోర్నీ జరగనుంది. 2 బెర్త్‌ల కోసం 10 జట్లు (వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వే, ఐర్లాండ్, నేపాల్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్, అమెరికా, ఒమన్, యూఏఈ) బరిలో ఉన్నాయి.



● తండ్రి కమల్‌హాసన్‌తో శ్రుతి

● ఫాదర్స్ డే స్పెషల్

'మా నాన్న నా బెస్ట్ హ్యూమన్' అన్నారు శ్రుతీహాసన్. 'మా నాన్న నా బలం' అంటున్నారు పాయల్ రాజ్‌పుత్. 'ఫాదర్స్ డే' సందర్భంగా తండ్రి కమల్‌హాసన్ గురించి శ్రుతి, తండ్రి విమల్‌కుమార్ రాజ్‌పుత్ గురించి పాయల్ చెప్పిన విశేషాలు ఈ విధంగా...

మంచి తండ్రులందరికీ శుభాకాంక్షలు

\- శ్రుతీహాసన్

- మా చైల్డ్‌హుడ్ చాలా కంఫర్టబుల్. నాన్నగారు నన్ను, చెల్లి (అక్షరా హాసన్)ని చెన్నైలో మంచి ప్రైవేట్ స్కూల్లో చదివించారు. ఆ తర్వాత అమెరికాలో బెస్ట్ కాలేజీలో చేర్చారు. మంచి ఫుడ్, మంచి బట్టలు, ఖరీదు గల కార్లు, మంచి ఇల్లు... ది బెస్ట్ ఇచ్చారు. 21ఏళ్లకే నేను హీరోయిన్ అయి, సంపాదించడం మొదలుపెట్టాను. నిజానికి నాన్న చాలా స్వేచ్ఛ ఇస్తారు. ఆయనతో ఏ విషయాన్నయినా చెప్పుకునేంత స్వేచ్ఛ మాకుంది. తండ్రి మీద ప్రేమతో పాటు చాలా గౌరవం కూడా ఉంటుంది కాబట్టి... ఆ గౌరవంతో మాకు మేముగా కొన్ని హద్దులు పెట్టుకుంటాం. మన నాన్న మనకు బెస్ట్ ఫ్రెండ్ అయినప్పుడు ఆ కూతురికి అంతకన్నా కావాల్సినది ఏముంటుంది? ఆయన కేవలం తండ్రి మాత్రమే కాదు.. నా ఫేవరెట్ హ్యూమన్ కూడా.
- ఎవరి దగ్గరైతే జీవితం గురించి చాలా విషయాలు నేర్చుకుంటామో, ఎవరైతే మనల్ని బాగా నవ్విస్తారో ఆ వ్యక్తే మన తండ్రి అయితే ఇక అదే పెద్ద ఆశీర్వాదం. అలాంటి ఆశీర్వాదం దక్కినందుకు నాకు ఆనందంగా ఉంది. ఎప్పటికీ నాకు 'డియరెస్ట్ డాడ్'గా ఉంటున్నందుకు మా నాన్నకి థ్యాంక్స్. 'హ్యాపీ ఫాదర్స్ డే'.
- బర్త్ డే, ఫాదర్స్ డే.. అంటూ ముందుగా ప్లాన్ చేసుకుని మా ఇంట్లో ప్రత్యేకంగా సెలబ్రేట్ చేయం. సో.. ఎప్పటిలానే ఈ ఏడాది కూడా మా నాన్నకు శుభాకాంక్షలు చెబుతాను. మా నాన్నగారు సాధించిన విజయాలకు నేనెప్పటికీ గర్వపడుతుంటాను. ఇప్పటికీ ఆయన అదే ఎనర్జీతో కొనసాగుతున్నారు. ప్రొఫెషన్ అంటే అదే ప్యాషన్. ఒక మంచి ఉదాహరణగా నిలుస్తున్నారు. మా నాన్న పరంగా నేను గర్వించే విషయాల్లో ఇవి. జీవితం పట్ల ఆయనకు ఉన్న ప్యాషన్ నాకే కాదు... నాలాంటివారికెందరికో స్ఫూర్తి. మా నాన్నలా తమ ఇళ్లలో సమానత్వాన్ని పాటిస్తూ, ప్రోత్సహిస్తున్న గుడ్ ఫాదర్స్ అందరికీ ఈ ఫాదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు.



● తండ్రి విమల్‌కుమార్‌తో పాయల్

మా నాన్న నా బలం

\- పాయల్ రాజ్‌పుత్

- తండ్రీకూతుళ్ల అనుబంధం అపురూపమైనది.. మాటల్లో వర్ణించలేనిది. నాన్నతో ఉన్న ప్రతి మూమెంట్ నాకు స్పెషలే. అర్ధరాత్రివరకూ సాగే కబుర్లు, సరదా ఆటలు, చిన్నపాటి సాహసాలు వంటివి తండ్రీకూతుళ్ల అనుబంధాలను చాలా స్పెషల్‌గా మార్చుతాయి. మా లైఫ్‌లో అలాంటి ప్రత్యేక సమయాలు చాలా ఉన్నాయి. మా నాన్నగారే నా బలం. నా బెస్ట్ ఫ్రెండ్ కూడా ఆయనే.
- జీవితం అంటే ఏంటో మా నాన్న నాకు నేర్పించారు. అలాగే మనతో మనం నిజాయతీగా ఉండటం ఎంత ముఖ్యమో చెప్పారు. ప్రతి ఒక్కరి జీవితం ఒక్కో డైరెక్షన్‌లో వెళుతుంది. తండ్రీ కూతురి జీవితం కూడా అంతే. మా లైఫ్ వెళ్లే డైరెక్షన్ ఏదైనా మా బంధం ఎప్పటికీ అలానే ఉంటుంది. అది 'అన్‌బ్రేకబుల్'.
- చాలా విషయాల్లో మా నాన్న నాకు స్ఫూర్తిగా ఉంటారు. ముఖ్యంగా క్లిష్టమైన పరిస్థితులను ధైర్యంగా, సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి? వాటి నుంచి తిరిగి ఎలా పుంజుకోవాలి? అనే విషయాలు మాత్రం నాన్న నుంచే నేర్చుకున్నాను. అలాగే తోటివారితో ఎలా మసులుకోవాలో కూడా ఆయన్ను చూసే తెలుసుకున్నాను. హార్డ్‌వర్క్ చేసేవారికి ఉండే విలువ ఏంటో నాన్న నాకు చెప్పారు. అలాగే మనం నమ్మిన విషయానికి కట్టుబడి ఉండటం ఎంత ముఖ్యమో చెప్పారు. నా కలల విషయంలో రాజీ పడకుండా నన్ను నేను ఓ బెటర్ పర్సన్‌గా తీర్చిదిద్దుకోవడానికి మా నాన్నగారి మాటలు, ఆచరణ విధానాలే నాకు దోహదపడ్డాయి.
- మా నాన్న చాలా ట్రెడిషనల్. నేను యాక్టింగ్‌ని కెరీర్‌గా ఎంచుకున్నా.. నటనపై నాకు ఉన్న ప్యాషన్‌ను, సినిమా ఇండస్ట్రీ పంథాను అర్థం చేసుకున్నాక నన్ను సపోర్ట్ చేయడం మొదలుపెట్టారు. వృత్తిపరంగా నిరూపించుకునే విషయంలో అసలు ఏ మాత్రం తగ్గొద్దు అని అంటుంటారు. అంతేకాదు..కొన్ని సూచనలు, సలహాలు కూడా ఇస్తున్నారు. నిజానికి మా నాన్న ఒకప్పుడు యాక్టర్ కావాలనుకున్నారు. అయితే కుదరలేదు. ఇప్పుడు ఆయన కలను నేను నిజం చేసినందుకు గర్వంగా ఉంది.
- ఓ నటిగా నా కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నప్పుడు మా నాన్న నాతో మరింత ఆప్యాయంగా మాట్లాడతారు. 'నీ ప్రయాణంలో జయాపజయాలు ఓ భాగం మాత్రమే. వైఫల్యాలు ఎదురైతే వాటిని మైండ్‌కు ఎక్కించుకోకు. ఏదైనా తాత్కాలికమే. ఏదీ శాశ్వతం కాదు. సో.. జీవితం ఎలా వస్తే అలా ఉండు.. హ్యాపీగా ఉండు' అంటారు.

సినిమా

స్పై వస్తున్నాడు



● 'స్పై' పోస్టర్

నిఖిల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'స్పై'. కె. రాజశేఖర్ రెడ్డి కథ అందించి, నిర్మించిన చిత్రం ఇది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో పాటు ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వర్తించారు గ్యారీ బీహెచ్. స్వాతంత్య్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ మరణానికి సంబంధించిన అంశాల నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించినట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ''భారతదేశ అత్యుత్తమమైన రహస్య కథగా 'స్పై' మూవీ ఉంటుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళం,కన్నడ భాషలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను జూన్ 29న విడుదల చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఐశ్వర్యా మీనన్ హీరోయిన్‌గా, ఆర్యన్ రాజేష్ ఓ ముఖ్య పాత్రలో నటించిన ఈ చిత్రానికి సంగీతం: శ్రీ చరణ్ పాకాల, విశాల్ చంద్రశేఖర్.


తిరగబడరా...



● రాజ్ తరుణ్ మాల్వీ

రాజ్ తరుణ్ హీరోగా, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా కథానాయికలుగా నటిస్తున్న చిత్రం 'తిరగబడరా సామీ'. ఎస్. రవికుమార్ చౌదరి దర్శకత్వంలో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ని డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేసి, సినిమా మంచి విజయం సాధించాలని అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: జేబీ, కెమెరా: జవహర్ రెడ్డి.

ఆమె నమ్మింది



● హెబ్బా పటేల్

సుమన్ వూటుకూరు హీరోగా, హీరోయిన్ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటించిన లవ్ అండ్ ఎంగేజింగ్ థ్రిల్లర్ 'సందేహం'. 'షి బిలీవ్డ్' (ఆమె నమ్మింది) అనేది ట్యాగ్ లైన్. సతీష్ పరమవేద దర్శకత్వంలో పర్చా సత్యనారాయణ నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ''ఓ డిఫరెంట్ పాత్రలో హెబ్బా పటేల్ కనిపిస్తారు. ఈ చిత్రంలో ఆమె పాత్ర ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, కెమెరా: ప్రవీణ్ వనమాలి.

ఓ యువకుడి పోరాటం



● శ్రీ సింహా

అనుకున్నది సాధించడానికి ఓ యువకుడు ఎలాంటి సాహసాలు చేశాడు? అతను ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? అనే అంశాల నేపథ్యంలో తెరకెక్కిన క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'భాగ్ సాలే'. శ్రీ సింహా కోడూరి, నేహా సోలంకి జంటగా అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈ సినిమాను జూలై 7న విడుదల చేయనున్నట్లు శనివారం యూనిట్ వెల్లడించింది. ''లక్ష్యాన్ని సాధించాలనుకునే ఒక యువకుడి పాత్ర చుట్టూ తిరిగే ఈ కథ ఆద్యంతం థ్రిల్లింగ్‌గా ఉంటుంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: కాలభైరవ, కెమెరా: రమేష్ కుషేందర్.

ప్రేమ.. వినోదం



● సదన్, రేఖ

సదన్, దీపికా రెడ్డి, రేఖ నిరోషి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భారీ తారాగణం'. శేఖర్ ముత్యాల దర్శకత్వంలో బీవీ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 23న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ మాట్లాడుతూ– ''సినిమాపై నమ్మకంతో విడుదలకు నెల రోజుల ముందే డిస్ట్రిబ్యూటర్స్‌కు షో వేస్తే పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. కథ బాగా రావడంతో పీవీఆర్ ఉదయ్‌గారు విడుదల చేయడానికి ముందుకు వచ్చారు'' అన్నారు. ''లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రం ఇది. చిన్న సినిమాలను ఆదరిస్తే ఇంకా మంచి చిత్రాలు వస్తాయి'' అన్నారు బీవీరెడ్డి. 'అవకాశం ఇచ్చిన దర్శక-నిర్మాతలకు ధన్యవాదాలు'' అన్నారు సదన్, దీపికా రెడ్డి, రేఖ.

ఉద్యమ కెరటాలు

తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో స్వీయదర్శకత్వంలో పిడమర్తి రవీంద్ర రూపొందించనున్న చిత్రం 'ఉద్యమ కెరటాలు'. చందు హీరోగా నటించనున్న ఈ చిత్రం షూటింగ్ ఈ నెల 27న ఆరంభం కానుంది. ''ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన పెద్దలు కేసీఆర్‌గారి జీవితం, తెలంగాణ మలి దశ ఉద్యమంలో అమరులైన విద్యార్థుల జీవితాలు, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది'' అన్నారు పిడమర్తి రవీంద్ర.



● చందు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

\- టీఎస్ఎఫ్‌సీసీ అధ్యక్షుడు సునీల్ నారంగ్

''తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎస్ఎఫ్‌సీసీ) అధ్యక్షునిగా నన్ను ఎన్నుకున్నవారికి కృతజ్ఞతలు. గత ఏడాది కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఈ అసోసియేషన్‌కి పూర్తి సమయం కేటాయించలేకపోయాను.. ఈ ఏడాది కచ్చితంగా సమయం కేటాయించి అందరితో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను'' అని నిర్మాత సునీల్ నారంగ్ అన్నారు. కొత్తగా ఎన్నికైన 'తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి' పాలక మండలిని శనివారం ప్రకటించారు. 'టీఎస్ఎఫ్‌సీసీ' అధ్యక్షునిగా సునీల్ నారంగ్ ఎన్నికవగా, ఉపాధ్యక్షులుగా వీఎల్ శ్రీధర్, వాసుదేవ రావు చౌదరి, సెక్రటరీగా కె. అనుపమ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బాలగోవింద్ రాజ్ తడ్ల, ట్రెజరర్‌గా చంద్ర శేఖర్ రావు ఎన్నికయ్యారు. అలాగే 15 మంది ఈసీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ– ''టీఎస్ఎఫ్‌సీసీ' పాలక మండలి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉంది. అందరూ చిత్ర పరిశ్రమ, కార్మికుల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి'' అన్నారు. ఇంకా నిర్మాతల మండలి అధ్యక్షుడు కేఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడారు.



పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



గౌడ/M.Tech/C.Govt. లోకో పైలట్/ రైల్వేస్/1 Lakh. PM/6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14680]

క్రిస్టియన్ మాదిగ/M.Tech/C.Govt. ఎలక్ట్రిక్ ఇంజినీర్/BHEL/85000/-PM/ 5'11"ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-14680]

క్రిస్టియన్ మాల/కట్న ప్రసక్తిలేదు /B.Tech/ Govt. Asst. Exe. ఇంజినీర్/R&B Dept./ 80,000/- pm/ 5'8" ఎత్తు 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14681]

రజక/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. బ్యాంక్ మేనేజర్/SBI/ 80,000/- pm/ 5'10" ఎత్తు 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14681]

మాదిగ/B.Tech/ Govt. AE/ జెన్‌కో/ 90,000/- pm/ 5'9" ఎత్తు 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9642459724 [HA-14681]

గంగపుత్ర(బెస్త)/ 27/5'9"/ B.Tech MBA/SWE/ 18L P/A సొంత ఇల్లు వెల్‌సెటిల్డ్ వరునికి తగిన వధువు కావలెను. Ph: 6301621607 [H-781229]

కాపు: CNB/ II మ్యారేజ్ / 45 సం॥ / 5'10"/ C.Govt Job/ 12L P/A సొంత ఇల్లు, పొలాలు, బాగా స్థిరపడిన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 6281925716 [H-781229]

SC క్రిస్టియన్/ 28/5'8"/ B.Tech Govt. ఎంప్లాయి/ 80K.PM/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలి గల వరునికి వధువు కావలెను. Ph: 8125548806, 7386715262 [H-14686]

వడ్డెర: M.Tech/ C Govt. ఇంజనీర్ / BEL/ 1Lakh. Pm/ 5'8" ఎత్తు/ 31 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9618579861 [H-14686]

క్రిస్టియన్ మాల/ 38/5'7"/ M.Tech చీఫ్ డేటా ఆఫీసర్/ 90,000/- pm/ వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. Ph: 8790016395 [H-14686]

SC మాల క్రిస్టియన్ / ఏకైక కుమారుడు B.Tech/ C.Govt. గ్రూప్-A ఆఫీసర్ మినిస్ట్రీ యూత్ అఫైర్ & స్పోర్ట్స్ / 1 Lakh. Pm/ 5'11 ఎత్తు/ 30 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8897389698 [H-14686]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen Residency Doctor, 31, 6' 1", Rich Family, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE (BITS), 28, 5' 10", SWE, 150 K Pounds, 6 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, 27, 5' 10", Cloud Architect, 170 K, 20 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5'7", SWE, 150K, 4 Crores, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BS, 24, 5' 5", Analyst, 75 K, H1 USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5" Fair & Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 4", SWE, 200 K, 2 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5' 7", SWE, 129 K, 4 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి UK BE, MBA (IIM), 29, 6' 1", Sr. Consultant, 300 K Pounds, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 31, 5' 11", SWE, 138 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, 130 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK MBBS, MRCP, 5' 6", 46, Doctor, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK BE, MS, 24, 5' 8", 20 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", Analyst, 95K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 5", SWE, 120 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 7", Developer, 84 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

SC మాల & క్రిస్టియన్ / కట్నప్రసక్తి లేదు/ B.Tech/ IT/ Govt. AEE/ ట్రాన్స్‌కో/ 14 Lakhs, PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [H-14686]

SC మాదిగ & క్రిస్టియన్ / కట్నప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt. Asst.మేనేజర్/ యూనియన్ బ్యాంక్/ 85,000/- Pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [H-14686]

2వ పెళ్ళి/43Y, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి, 1,20,000/-PM, 5Cr ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. Any FC/BC Only. Ph: 9701605100 [H-788757]

36 సం.ల/బిజినెస్ చేస్తున్న ప్రాపర్టీ ఉన్న వరుడుకి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. డౌరీ, కుల ప్రసక్తి లేదు. ఫోన్: 7396730091 [HA-30884]

రెడ్డి /40/5'10"/MBA/రెండవ పెళ్ళి/ Pvt జాబ్/ 60K/Own House/2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను (డైరెక్ట్), 9133857101. [T-1148502]

వైశ్య/ICICI బ్యాంక్ మేనేజర్/Age:25/ 5.7/ గల అబ్బాయికి వధువు కావలెను. వైశ్య/ సాఫ్ట్‌వేర్ Age : 25/ 5.2 గల అమ్మాయికి అబ్బాయి కావలెను. సంప్ర: 95503 82139 [L-799082]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/32yనెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్న ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్సీ/విడో అయినా OK. డైరెక్ట్ Ph: 7989079290 [H-781441]

SC మాల/కుల, కట్న ప్రసక్తి లేదు/ లేటు/46/ 5'1"/ B.Tech,MBA,LLB, Ph.D/40K PM కొంచెం శారీరక వైకల్యం కాలు/హైదరాబాద్‌లో స్థిరపడిన వరుడికి 1st/2nd వధువు కావలెను. డైరెక్ట్ ఫోన్: 7702438915 [HA-11251]

అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి వయస్సు: 35, M.Sc., M.Ed., ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం 30 వేలు, ఆస్తి 50 లక్షలు నల్లగొండ. సెల్: 9121325068. నో బ్రోకర్స్ [Y-772537]

SC-Mala/Hindu /2nd Marriage /39/ 5'10" /PG /SWE /1,20,000/-PM /wants good looking bride (urgently). 8187861989 Direct, No Brokers [H-781232]

★★

దూదెకుల (దెవి పోగు) B.Tech ఎత్తు 5'9' వైట్, సౌదీ అరేబియా (రియాద్) సామ్‌సంగ్ కంపెనీలో ప్లానింగ్ మేనేజర్‌కు వధువు (B.Tech, డిగ్రీ) కావలెను. 9959215917. [C-785867]

మాల, హిందు 2nd మ్యారేజ్ వయస్సు : 39, H:5'8", B.Tech, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 2 లక్షల జీతం వరుడికి వధువు మాల, హిందు, క్రిస్టియన్ కావలెను. వధువుకుని ఉండాలి. వయస్సు: 35 సం॥, 36 సం॥ ఉండాలి. ✆ 77949 11019 [R-64]

రాజులు 36/5'10", M.Tech, / 2.35 PM / బిజినెస్ చేయు వరుడికి తగిన వధువు కావలెను. 1వ, 2వ, విడో కావలెను. పిల్లలు ఉన్న ok. ఫోన్: 87906 41404 [V- 778139]

డైరెక్ట్/40/5.5/ M.Com/ B.Ed,Own Shop ఉన్న వరుడికి కుల, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. ఇల్లరికం అయినా OK డైరెక్ట్ 85199 34926 [L-799081]

వరుడు కావలెను



SC హిందూ మాదిగ/M.Sc(Agri)/Govt. Jr.Asst./అగ్రికల్చర్ Dept/ 50,000/-PM/5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9963410191 [HA-14680]

రజక/ఏకైక కుమార్తె/B.Tech/C.Govt. బ్యాంక్ P.O/బ్యాంక్ ఆఫ్ బరోడా/50,000/-PM/5'5ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14680]

ముదిరాజ్/40 లక్షల ఆస్తి/B.Sc/C.Govt. స్టెనోగ్రాఫర్/రైల్వేస్/45000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-14680]

రెడ్డి/విడో/60y/రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/ఆంధ్రాలో పొలాలు ఏ బాదరబందీ లేని వెల్‌సెటిల్డ్ సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9010484478 [H-788902]

రెడ్డి/విడో/60y/5'5"/V.Fair/Govt (HM) రిటైర్డ్/ సొంత ఇల్లు/ బిజినెస్/20 ఎకరాల మాగాణి గల సాంప్రదాయమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 9492718486 [H-788902]

తెలగ/కాపు/విడో/58y/తెల్లనిచాయ/డిగ్రీ/ప్రభుత్వ పెన్షనర్/2 ఇళ్ళు గల ఒంటరి వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 9121509718 [H-788902]

రెడ్డి/విడో/55y/Fair/Hydలో Own House (Rents) Own Business, పాప USAలో సెటిల్డ్. ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (పద్ధతిగా ఉండవలెను) Ph: 8519803423 [H-788902]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ A:30, Qly: డిగ్రీ/బిజినెస్ లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను. (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-14681]

మాల/27/5'3"/ B.Tech, Central Govt. Railway J.E (Junior Engineer), 12 Lakhs P/A వధువుకి తగిన వరుడు కావలెను. No Brokers. Ph: 9493285326 [HA-14681]

పద్మశాలి/60yrs/5'4", V.Fair, డైవర్సీ, సొంత ఇల్లు, రెంట్లు, బిజినెస్, 25 ఎ॥ పొలం, పెన్షన్ గల వధువుకు కుల ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 7660088694 [HA-14681]

కాపు/వయస్సు: 28, చదువు: డిగ్రీ/ సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్న అందమైన వధువుకి 1st (or) 2nd సంబంధం మంచి వరుడు కావలెను. Ph: 9121300377 [HA-14681]

SC మాల/ B.Tech/ C.Govt. ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్/ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14681]

క్రిస్టియన్ మాల/ B.Tech/ SWE/60,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14681]

గంగపుత్ర (బెస్త)/ 23/5'4"/ M.Sc/ SWE/ 10LP/A గల అందమైన వధువుకు వరుడు కావలెను (నో బ్రోకర్స్) Ph: 6301621607. [H-781229]

పద్మశాలి(CNB)/ డైవర్సీ/ 46/5'3"/ Govt Job/ AEE/ 12LP/A పిల్లలు లేరు /Own House గల వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8897091964. [H-781229]

క్రిస్టియన్ మాల/ MBBS/ మెడికల్ ఆఫీసర్/ 98000/- pm/ 5'6" ఎత్తు / 30 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8790016395. [H-14686]

యాదవ/ B.Tech(సివిల్)/ C.Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్ / 75,000/- pm / 5'4" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-14686]

Govt ఎంప్లాయ్/38 years, 3,00,000/-(PM), 2వ పెళ్ళి, కుల ప్రసక్తి లేదు, కోట్ల ప్రాపర్టీ, సొంత అపార్ట్‌మెంట్, బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలున్నా OK) సంప్ర : 9502046384 [H-788757]

కమ్మ/విడో/53y/5'3"/ప్రాపర్ ఆంధ్ర, Hydలో సొంత బిజినెస్/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (ఇల్లరికం) వారికి ప్రాధాన్యత (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-788757]

కుల పట్టింపు లేదు/45yrs/BC/డిగ్రీ/Govt ఎంప్లాయ్ 60K (PM) విడో 1 పాప మ్యారేజ్ వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన వధువుకి తగిన వరుడు కావలెను (పిల్లలున్నా ఓకే అడ్జెంట్) సంప్ర : 7286031653 [H-788757]

2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/35yrs/M.Sc, M.Ed/Govt టీచర్/1 లక్ష(PM), 20 కోట్ల ఆస్తి గల పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్న ఇల్లరికం OK) సంప్ర : 7396213324 [H-788757]

SC మాల క్రిస్టియన్/24/5'5"Fair/ B.Tech(NIT)/AEE పంచాయతీరాజ్/60,000/-PM అందమైన Well Settled వధువుకి తగిన Govt/Software వరుడు కావలెను. Ph: 8978880072 [H-780709]

బ్రాహ్మణ/33yrs/5'2"/ఇంటర్/29yrs/ 5'4"/డిగ్రీ/25yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/రిటైర్/Pvt, Govt జాబ్ & పురోహితం అయినా OK. 9391158083 [H-780709]

పద్మశాలి/27yrs/5'4"/కలర్ Fair/B.Tech/Software Job/80K Per Month. Open Plots/2 Own Houses/వెల్ సెటిల్, ఇల్లరికం/Any Caste అయినా OK. వధువుకు వరుడు కావలెను. Ph: 79958 25318 [H-780709]

రెండో పెళ్ళి/58y/ &56y & 54y & 52y & 50y & 48y & 46y & 44y & 42y & 40y & 39y & 38y & 36y & 35y & 33y & 32y & 31y & 30y & 29Y & 28y &26y/"మాసేవ" : PH/WA : 9291503949 [H-780709]

Govt టీచర్/Age 46yr, Sal: 75K, పద్మావతి 54y, Hyd, రాజీ గౌడ్ 49Yr, చౌదరి కమ్మ 51Yr, దీప 43yr టీచర్ ప్రైవేట్ Any OC/BC వరుడు కావలెను. Ph: 9063855739 [H-780709]

No Caste bar, 1,2 వ 15కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే Ph: W: 7794960803 [H-781322]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ "28/5'3"/ B.Sc "30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-14686]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

★★

క్రిస్టియన్ మాదిగ 28 Yrs/5.3"/ M.B.B.S/ MD చదివిన అందమైన వధువుకు MD/MS చదివిన వరుడు కావలెను. ✆ 98851 85466. [O-758388]

వేదికలు



వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-14681]

కులపట్టింపులేని అన్ని కులములవారికి ఒకటవ, రెండవ సంబంధములు చూడబడును 21సం॥-60 సం॥ వరకు. సంబంధములు చూపబడును. 8897091964 [H-781229]

ఆషాఢం అదిరే ఆఫర్. కమ్మ, రెడ్డి, కాపు, వైశ్య, ఇతర OC, BC, SC, ST 1వ, 2వ, లేటు, డాక్టర్, SWE, Govt, NRI, డైవర్సీ, విడో మ్యారేజ్ త్వరగా కుదిర్చే ఏకైక సంస్థ. సంప్ర: Ph: 9247217621 [H-14686]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14688]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil. Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14688]

Kamma-Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14688]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil. Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14688]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14688]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780919]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st 2nd పెళ్ళి/విదేశ సంబంధాలకై సంప్ర S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-781497]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/ బిజినెస్/1వ/2వ/లేట్ AP/TS 15సం॥ Exp. Ph: 8712384555 [HA-29502]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-788902]

పెళ్లి-పెళ్లి-పెళ్లి. ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా!!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,రిచ్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్.20years, పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

15 రో॥ అన్ని కులముల వారి తగిన సంబంధములు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com ✆ 94418 29644, 98490 59673, 94920 33897, 94407 85988 W [B-605]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-147]

పద్మశాలి వధూవరుల స్వయంవరం (Online) 9th July Free Registration. bhavanimatrimony.com. Hyderabad. Ph: 9704656103, 9533608887 [HA-195]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

రెస్టెల్ స్టూడియోకు మేక్ మై ట్రిప్ సంస్థ అవార్డు



సాక్షి, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో అత్యాధునిక సౌకర్యాలతో కిచెన్‌తో సహా నివాస వసతి కల్పిస్తూ ఉత్తమ సేవలనందిస్తున్న అపార్ట్‌మెంట్ సంస్థగా 2023 ఏడాదికి రెస్టెల్ స్టూడియో ప్రతిష్ఠాత్మకమైన 'మేక్ మై ట్రిప్'సంస్థ పురస్కారాన్ని దక్కించుకుంది. శుక్రవారం నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో మేక్ మై ట్రిప్ సంస్థ పురస్కారాన్ని రెస్టెల్ స్టూడియోకు అందజేసింది. 2021, 2022 సంవత్సరాల్లోనూ రెస్టెల్ స్టూడియో బుకింగ్ డాట్ కామ్ అవార్డులనూ దక్కించుకుంది. పర్యాటకులకు కిచెన్లతో కూడిన ఫ్లాట్స్‌ను అందించటం రెస్టెల్ స్టూడియో ప్రత్యేకతని యాజమాన్యం చెప్పింది.

నీట్‌లో ఆకాశ్‌కు ఉత్తమ ర్యాంకులు

సాక్షి, హైదరాబాద్: ఇటీవల వచ్చిన నీట్ 2023 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆకాశ్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఆకాశ్ విద్యా సంస్థకు చెందిన 145 మంది విద్యార్థులకు నీట్‌లో 700ప్లస్ స్కోరు సాధించారు. అఖిల భారత స్థాయిలో అన్ని కేటగిరీల్లోనూ 100 లోపు ర్యాంకుల్ని 57 మంది విద్యార్థులు సాధించగా...టాప్ 50 ర్యాంకులు సాధించినవారు 30 మంది ఉన్నారు. ఇంకా అఖిల భారత స్థాయిలో కౌస్తవ్ బౌరి 3, ధ్రువ్ అద్వానీ 5, సూర్య సిద్ధార్థ్ 6, స్వయం శక్తి 8వ ర్యాంకు సాధించినట్లు ఆకాశ్ విద్యాసంస్థల యాజ మాన్యం తెలిపింది.

నేడు మిషన్ భగీరథ విజయోత్సవాలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ విజయోత్సవాలు జరగనున్నాయి. రాష్ట్రస్థాయిలో రవీంద్ర భారతిలో విజయోత్సవ సభను నిర్వహిస్తారు. ఇందులో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారు. మిషన్ భగీరథ విజయాలను గురించి వివరిస్తారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలతో మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల సందర్శన కార్యక్రమం నిర్వహిస్తారని సమాచారశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

ఏసీబీకి చిక్కిన తెయూ వీసీ

- డిగ్రీ పరీక్ష కేంద్రం కేటాయింపు కోసం రూ.50 వేలు డిమాండ్
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఏసీబీకి పట్టుబడిన మొదటి వీసీ
- హైదరాబాద్‌లోని తన నివాసంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన రవీందర్ గుప్తా



లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన తెలంగాణ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి. రవీందర్ గుప్తా

తెయూ(డిచ్‌పల్లి), లాలాపేట: తెలంగాణ యూనివర్సిటీని వివాదాలకు కేంద్ర బిందువుగా మార్చిన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ డి రవీందర్ గుప్తా శనివారం ఏసీబీ వలలో చిక్కుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పదవిలో ఉన్న వీసీ ఏసీబీకి పట్టుబడటం ఇదే తొలిసారి. తెలంగాణ వర్సిటీ పరిధిలోని అనుబంధ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటుకు అనుమతి పేరిట హైదరాబాద్, తార్నాకలోని తన నివాసంలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ వీసీ రవీందర్ ఏసీబీ అధికారులకు చిక్కారు.

దాదాపు 8గంటల పాటు సోదాలు

ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన దాసరి శంకర్‌కు శ్రీ షిర్డీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఉంది. సొసైటీ ఆధ్వర్యంలో భీంగల్‌లో సాయిసిద్ధార్థ డిగ్రీ కాలేజీ నడుపుతున్నారు. కాగా, భీంగల్‌లో సాయిసిద్ధార్థ కాలేజీతో పాటు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నలంద డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఇవన్నీ తెయూకు అనుబంధ కళాశాలలు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, సాయిసిద్దార్థ డిగ్రీ కాలేజీలలో పరీక్ష కేంద్రాలు కొనసాగేవి. ఒక కాలేజీకి చెందిన విద్యార్థులు మరో కాలేజీ పరీక్ష కేంద్రంలో (జంబ్లింగ్) పరీక్షలు రాసేవారు. అయితే ఈసారి జూన్ మొదటి వారం వచ్చినా సాయిసిద్ధార్థ కాలేజీకి పరీక్ష కేంద్రం అనుమతి రాలేదు. దీంతో దాసరి శంకర్ తెయూ క్యాంపస్‌కి వెళ్లి వీసీ రవీందర్‌ను కలిశారు. ఎప్పటిలాగే తమ కాలేజీకి పరీక్ష కేంద్రం కేటాయించాలని కోరగా, అందుకు రూ. 50 వేలు ఇవ్వాలని వీసీ డిమాండ్ చేశారు. దీంతో శంకర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. వారి సూచన మేరకు శంకర్ శనివారం ఉదయం హైదరాబాద్ తార్నాకలోని వీసీ నివాసానికి వెళ్లి రూ.50 వేలు అందజేశారు. వెంటనే ఏసీబీ అధికారులు దాడి చేసి వీసీ రవీందర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని ఆ డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. వీసీ చేతులను నీళ్లలో కడుగగా అవి గులాబీ రంగులోకి మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 8 గంటల పాటు ఆరుగురు ఏసీబీ అధికారుల బృందం సోదాలు చేపట్టింది ఇంట్లోని బీరువా లాకర్లు, విలువైన పత్రాలతో పాటు వీసీ అధికారిక వాహనంలో కూడా క్షుణ్ణంగా సోదాలు చేశారు.

వీసీ అరెస్టు.. చంచల్‌గూడ జైలుకు

లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వీసీ రవీందర్‌ను అరెస్టు చేసి సాయంత్రం ఏసీబీ కోర్టు ప్రిన్సిపల్ స్పెషల్‌జడ్జి ఎదుట హాజరు పరిచారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా వైద్య పరీక్షల నిమిత్తం ఏసీబీ అధికారులు తమ వాహనంలో గాంధీ హాస్పిటల్‌కు తరలిస్తున్న క్రమంలో మీడియా వీసీ రవీందర్‌ను ప్రశ్నించగా చిరునవ్వుతో నో కామెంట్ అంటూ పోలీసుల వాహనంలోకి వెళ్లారు.

వర్సిటీలోనూ సోదాలు

హైదరాబాద్‌లోని తెలంగాణ వర్సిటీ వీసీ నివాసంలో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు మరో బృందాన్ని యూనివర్సిటీలో సోదాల కోసం నిజామాబాద్ పంపించారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఐదుగురు సభ్యుల బృందం తెయూ పరిపాలనా భవనం చేరుకుంది. పరీక్షల నియంత్రణాధికారి (కంట్రోలర్) ప్రొఫెసర్ ఎం అరుణ సెలవులో ఉండటంతో ఆమెకు ఫోన్ చేసి క్యాంపస్‌కు పిలిపించారు. ఆమె రాత్రి 7.15 గంటలకు పరీక్షల విభాగానికి చేరుకున్నారు. కంట్రోలర్ వచ్చే లోగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయాగౌడ్ ను ఏసీబీ అధికారులు విచారించారు. యూజీ సెక్షన్‌లో రికార్డులు పరిశీలించారు. కంట్రోలర్ అరుణ వచ్చిన తర్వాత ఆమెను పరీక్ష కేంద్రాల కేటాయింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె సమక్షంలో పలు రికార్డులను పరిశీలించారు. అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. హైదరాబాద్, తార్నాకలోని వీసీ స్వగృహంలో సైతం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. వీసీ ఇంట్లో పలు డాక్యుమెంట్లు లభించడంతో మరోబృందం నల్గొండ జిల్లాలో సైతం సోదాలు నిర్వహించినట్లు సమాచారం. కాగా, వీసీ అవినీతి, అక్రమాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వర్సిటీపై దాడులు చేసి కీలకమైన ఫైళ్లు, రికార్డులు స్వాధీనం చేసుకుని విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. గత రెండు నెలలుగా రిజిస్ట్రార్ కుర్చీ వివాదం, వీసీ అవినీతి, అక్రమాలతో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వర్సిటీ పరువు, ప్రతిష్టలు దిగజారాయి. ఇప్పుడు ఏకంగా వీసీ.. ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకుని అరెస్ట్ కావడంతో వర్సిటీ పేరు మరోసారి వార్తల్లో నిలిచింది.

వీసీని తొలగించే అధికారం ఎవరికి?

- రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా?
- గవర్నర్ మాత్రమే నిర్ణయించాలా?
- అవినీతి కేసులో సస్పెండ్ చేయకూడదా?
- నియామకంలో ముగ్గురు సభ్యులు
- మరి తీసెయ్యాల్సి వస్తే.. పరిస్థితి ఏమిటి?
- తెలంగాణ వీసీ ఘటన నేపథ్యంలో చర్చ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఏసీబీ వలలో చిక్కిన తర్వాత రాజ్యాంగ పరమైన అనేక అంశాలపై విద్యాశాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిజానికి వీసీ నియామకం, తొలగింపుపై పూర్తి అధికారాలు గవర్నర్‌కు మాత్రమే ఉంటాయి. నియామకానికి సిఫార్సు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నా, తొలగింపు విషయంలో మాత్రం ఏ అధికారం ఉండదని నిబంధనలు పేర్కొంటున్నాయి. తెలంగాణ యూనివర్సిటీ పాలక మండలి సమావేశంలోనూ వీసీ ఈ అంశాలను అనేక సందర్భాల్లో ప్రస్తావించారు. కాలేజీ విద్య కమిషనర్‌కు తనను ప్రశ్నించే అధికారమే లేదని ఆయన అన్నట్టు మీడియాలో వచ్చింది. ఆ త ర్వాత కూడా తనను తీసివేసే అధికారం ప్రభుత్వాని కి ఎక్కడుందనే వాదన పరోక్షంగా వీసీ లేవ నెత్తారు. ఇదే క్రమంలో యూనివర్సిటీ పాలన వ్యవహారాల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడం, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేయడం, తాజాగా ఓ వ్యవహారంలో ఏసీబీ ప్రత్యక్షంగా వీసీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం ఈ ఎపిసోడ్‌లో కొత్త మలుపు. ఇప్పు డు జరగబోయేదేంటనేది హాట్ టాపిక్‌గా మారింది.

వీసీ నియామకం ఎలా...?

ఏదైనా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌ను నియమించేటప్పుడు ముందుగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తుంది. ఈ ప్రక్రియ కోసం ముగ్గురు సభ్యులతో ఓ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇందులో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నుంచి ఒకరు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒకరు, వీసీ నియామకం జరిగే విశ్వవిద్యాలయం నుంచి ఒకరిని ఈ కమిటీలో చేరుస్తారు. యూజీసీ ఎవరినైనా నిపుణుడిని సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యాశాఖ కార్యదర్శి సభ్యుడిగా ఉంటారు. యూనివర్సిటీ తరపున పదవీ విరమణ చేసిన నిపుణుడైన మాజీ వీసీని సాధారణంగా చేరుస్తారు. నోటిఫికేషన్ తర్వాత వచ్చే దరఖాస్తులను కమిటీ పరిశీలించి, ముగ్గురి పేర్లను గవర్నర్‌కు పంపుతుంది. ఇందులోంచి గవర్నర్ ఒకరిని ఎంపిక చేస్తారు. ఆ తర్వాత గవర్నర్ నియామకానికి సంబంధించిన నియామకపు ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి ఇస్తారు.

తొలగింపు ఎలా?

గవర్నర్ నియమించిన వైస్ చాన్స్‌లర్ ప్రభుత్వానికి ఇష్టం లేదనుకుంటే రెండింట మూడొంతుల అసెంబ్లీ మెజారిటీ తీసుకుని వీసీ తొలగింపు ఉత్తర్వులు ఇవ్వొచ్చు. ఇక్కడ కూడా అసెంబ్లీ నిర్ణయాన్ని గవర్నర్‌కు పంపాల్సి ఉంటుంది. నేరుగా గవర్నర్‌కు కూడా వీసీని కారణాలు లేకుండా తొలగించే అధికారం ఉండదు. అయితే, తెలంగాణ యూనివర్సిటీ వీసీ వివాదం భిన్నమైంది. ఇలాంటి సంక్లిష్ట సమస్య గతంలో ఎప్పుడూ ఎదురవ్వలేదు. ఏసీబీ దాడి చేయడంపైనా పలు ప్రశ్నలు తెరమీదకొస్తున్నాయి. ఇలా దాడి చేయాలన్నా, ముందుగా గవర్నర్ అనుమతి తీసుకోవాలా? అనే విషయమై ఉన్నతాధికారులు ముందుగా న్యాయ నిపుణుల సలహా తీసుకున్నారు. వీసీ వేతనం తీసుకుంటున్నాడు కాబట్టి, ప్రజా సేవకుడిగానే చూడాలని నిపుణులు తెలిపారు. కాబట్టి ఏసీబీ చట్టం పరిధిలోకి వస్తారని స్పష్టం చేశారు. ఏసీబీ దాడి, అరెస్టు జరిగిన తర్వాత వీసీని కూడా సస్పెండ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. విచారణ పూర్తయి నేరం రుజువైతే శాశ్వతంగా తొలగించే అధికారం కూడా రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని చెబుతున్నారు. కాకపోతే ప్రతీ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంటుందని నిపుణులు అంటున్నారు.

ముగిసిన ఐటీ సోదాలు

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీ ఇళ్లల్లో మూడు రోజులపాటు తనిఖీలు
- పలు పత్రాల స్వాధీనం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మూడు రోజులుగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీ ఇళ్లు, కార్యాలయాల్లో అలజడి సృష్టించిన ఐటీ అధికారుల సోదాలు ముగిశాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన ఈ సోదాలు శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగినట్లు సమాచారం. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, మర్రిజనార్దన్ రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాలతో పాటు వారితో స్థిరాస్తి వ్యాపార సంబంధాలున్నాయన్న ఆరోపణలపై మరికొన్ని కంపెనీల్లోనూ ఈ సోదాలు జరిగా యి. పదుల సంఖ్యలో ఐటీ అధికారులు.. 60కిపైగా ప్రాంతాల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. పన్ను ఎగవేతలు, ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలపై ఆరా తీసిన అధికారులు, సదరు నాయకులకు నోటీసులు జారీ చేశారు. సంబంధిత వివరాలు, ఆధారాలతో ఫతేమైదాన్‌లోని ఐటీ ఆఫీస్‌లో మంగళవారం హాజరుకావాలని సూచించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో కొత్తపేట గ్రీన్‌హిల్స్ కాలనీలోని శేఖర్‌రెడ్డి ఇళ్లు, ఆఫీసులు, జూబ్లీహిల్స్‌లోని మర్రి జనార్ధన్‌రెడ్డి ఇళ్లు, ఆఫీసులో సోదాల సందర్భంగా వారి అనుచరుల ఆందోళనలు కొంత ఉద్రిక్తతకు దారితీశాయి. ఇద్దరు ఎమ్మెల్యేలు బ్యాంకు ఖాతాలతోపాటు బ్యాంకు లాకర్లను సైతం తెరిపించి సోదాలు చేపట్టారు. శుక్రవారం లైఫ్‌స్టైల్ సంస్థ డైరెక్టర్ ఇల్లు, కార్యాలయాల్లోనూ ఈ సోదాలు కొనసాగాయి. కాగా, ఐటీ సోదాలపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోదాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ఎప్పుడు పిలిస్తే అప్పు డు విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమని తెలిపారు.

గురుకుల కొలువుల పరీక్షల షెడ్యూల్ ఇదే!

సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి సంబంధించిన అర్హత పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. ఆగస్టు 1వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కేటగిరీలు, సబ్జెక్టుల వారీగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు(టీఆర్ఈఐఆర్‌బీ) స్పష్టం చేసింది. ఈ మేరకు రోజూవారీగా నిర్వహించే పరీక్షల పూర్తిస్థాయి షెడ్యూల్‌ను గురుకుల బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అర్హత పరీక్షలన్నీ సీబీఆర్‌టీ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా పరీక్షల నిర్వహణ సంస్థలతోగురుకుల విద్యా సంస్థల నియా మకాల బోర్డు అవగాహన కుదుర్చుకుంది.

ఏక కాలంలో 9 నోటిఫికేషన్లు

గురుకుల విద్యా సంస్థల్లో 9,210 ఉద్యోగాల భర్తీకి టీఆర్ఈఐఆర్‌బీ ఏక కాలంలో 9 నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఈ 9 నోటిఫికేషన్లలో దాదాపు 17 రకాల పోస్టులున్నాయి. ఇందులో సబ్జెక్టుల వారీగా పరిశీలిస్తే కేటగిరీల సంఖ్య అత్యధికంగానే ఉంది. దీంతో పరీక్షల నిర్వహణ సైతం సులభతరం కాదు. ఈ క్రమంలో సీబీఆర్‌టీ పద్ధతిలో పరీక్షల నిర్వహణకు నిర్ణయం తీసుకున్న టీఆర్ఈఐఆర్‌బీ... వీలైనంత వేగంగా పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రోజుకు మూడు సెషన్లలో పరీక్షలను నిర్వహిస్తోంది.

రోజుకు మూడు సెషన్లు...

ఉదయం 8.30గంటల నుంచి ఉదయం 10.30గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం 12.30గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4.30గంటలనుంచి 6.30గంటల వరకు మూడో సెషన్ పరీక్షలు జరుగు తాయి. తేదీల వారీగా, సెషన్ల వారీగా పరీక్షల టైమ్‌టేబుల్‌ను టీఆర్ఈఐఆర్‌బీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు గురుకుల బోర్డు కన్వీనర్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీఆర్ఈఐఆర్‌బీ.తెలంగాణ.జీఓవీ. ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.